14-8Pg1exHMNWJQE.qxd:14-8Pg1exHMNWJQE.qxd 1/1/02 6:47 AM Page 1

సాహిత్ గత వారం శీర్షిక పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
14-8-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 196 పేజీలు: 12 వెల: 6.50

**కోలకతా డాక్టర్ హత్య కేసుపై సిబిఐ దర్యాప్తు**

**బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాపై హత్య కేసు**

5లో



న్యూఢిల్లీలో పంద్రాగస్టుకు ముస్తాబైన ఎర్రకోట

# పంద్రాగస్టుకు ప్రధాని కానుక?

**వరుసగా 11వ సారి జాతీయపతాకం ఎగురవేయనున్న ప్రధాని**

**వేడుకలకు ముస్తాబైన ఎర్రకోట**

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** పంద్రాగస్టు వేడుకలకోసం ఎర్రకోట ప్రాంతం ముస్తాబు అవుతోంది. 78వ స్వాతంత్ర్య వేడుకల్లో ఈసారి ప్రత్యేక స్నిఫర్ రైఫిల్స్ వినియోగిస్తున్నారు. ఎర్రకోట బురుజుమీదినుంచే ప్రధాని నరేంద్రమోడీ ఈసారి జాతినుద్దేశించి ప్రసంగిస్తారు. ప్రతిసారి ఏదో ఒక >>2

# 8నెలలు నైపుణ్య గణన

**రాష్ట్రంలో 3.54 కోట్ల మంది పనిచేసే వయసున్న ప్రజలు**

**అవసరమైన శిక్షణతో వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**

**విద్యార్థులకు శాశ్వత అకడమిక్ నంబర్ ఇచ్చేందుకు యత్నం**

**సమీక్షలో సీఎం చంద్రబాబు**



**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్త ప్రతినిధి:** నైపుణ్యాభివృద్ధి రంగంపై యువత దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు ఉద్బోదించారు. స్కిల్స్, క్రియేటివ్‌ను పెంపొందించే దిశలో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలులోకి తీసుకుని వస్తోందన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు మెరుగుపర్చే దిశలో ప్రభుత్వ కార్యచరణ ఉంటుందన్నారు. రాష్ట్రంలో వివిధంశాలపై మంగళవారం చంద్రబాబు వరుస సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంలో స్కిల్ డెవల్మెంట్ పై సమీక్ష చేస్తూ వివిధ వర్గాల నైపుణ్యాలను లెక్కించాలన్నారు. అవసరమైన శిక్షణ ద్వారా వారికి మంచి ఉపాధి, ఉద్యోగాలు మెరుగైపర్చాలన్నది నైపుణ్య గణన లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నైపుణ్య గణన చేపట్టబోతోంది. ఇందుకు రూపొందించిన విదివిధానాలపై అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న నైపుణ్య గణనపై అధికారులు ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో 1.60 కోట్ల కుటుంబాల్లో 3.54 కోట్ల మంది పనిచేసే వయసు ఉన్న ప్రజలు ఉన్నారు. వారి నైపుణ్యాన్ని గణన చేయాల్సి ఉందని తెలిపారు. దీనికోసం 40 వేల మంది ఎన్యుమరేటర్లు అవసరం ఉంటుందని అన్నారు. స్కిల్ గణన కోసం మొత్తం 8 నెలల సమయం పడుతుందని దీనిలో కేవలం సర్వేకి 55 నుంచి 70 రోజులు పడుతుందని అంచనా వేసినట్టు అధికారులు వివరించారు. బేసిక్ స్కిల్ ప్రొఫైల్,డొమైన్ స్కిల్స్ క్రాస్ ఫంక్షనల్ స్కిల్స్ పై గణన చేయాలని అన్నారు. డోర్ టుడోర్, మీ సేవ కేంద్రాలు, విద్యా సంస్థలు, మొబైల్ యాప్ వంటి 4విధానాల ద్వారా స్కిల్ సెన్సస్ చేయవచ్చని ప్రతిపాదించారు. ఇప్పటికే ఉన్న నిపుణ అనే పోర్టల్ ద్వారా నైపుణ్య గణన కార్యక్రమాన్ని చేపట్టవచ్చని అధికారులు వివరించారు. పారిశ్రామిక రంగ ప్రతినిధులతో కూడా సంప్రదించి నైపుణ్య గణన కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం సూచించారు. మరికొంత కసరత్తు తరువాత నైపుణ్య గణన కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం చేపట్టనుంది. విద్యార్థులకు శాశ్వత అకడమిక్ నంబరు ఇచ్చేలా చూడాలి అని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు ఉస్తామని చెప్పాం. ప్రస్తుతం వర్చువల్ ఉద్యోగాలకు డిమాండ్‌ఉంది. ప్రైవేటు వ్యక్తుల నిర్వహణలో వర్క్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలి. కనీసం, సరాసరి జీతం నిర్ణయించి, అంత ఇస్తే వారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. నైపుణ్యాలు అందించి మరో స్థాయికి ఉద్యోగులను తీసుకెళ్తే అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఈ తరహా ఇన్నోవేటివ్ పథకాన్ని తీసుకురావాలి. తద్వారా 5-10 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. దేశంలో ఎవ్వరూ దీన్ని రూపొందించలేదు. దేశంలో ముఖ్యమైన 100మందిని పిలిచి ముందు వర్క్ షాపు పెడదాం. అందరూ ఆమోదం తెలిపిన తర్వాత పాలసీ తయారు చేద్దాం. గతప్రభుత్వం ఈ టెక్నాలజీని వినియోగించుకోలేదని రాష్ట్రంలో కాగితరహిత క్యాబినెట్ సమావేశం నిర్వహించాలని ప్రభుత్వంనిర్ణయించిందని సీఎంచంద్రబాబు నాయుడు >>2

# మాజీ మంత్రి జోగి రమేష్ ఇంట్లో సోదాలు

**కుమారుడు రాజీవ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు**



జోగి రాజీవ్(ఫైల్)

**విజయవాడ.ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి జోగి రమేష్ ఇంట్లో అవినీతి నిరోధకశాఖ(ఏసీబీ) అధికారులు మంగళవారం తెల్లవారు జాము నుంచి సోదాలు చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహింపట్టణం లోని ఆయన నివాసంలో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పలు అభియోగాలపై జోగి రమేష్ కుమారుడు రాజీవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నేటి ఉదయం 5గంటల ప్రాంతంలో ఆకస్మికంగా జోగి రమేష్ ఇంటిని ఏసీబీ అధికారులు చుట్టుముట్టారు. తరువాత తలుపులు తట్టి ఇంట్లోకి ప్రవేశించి తాము ఏసీబీ అధికారులమని తెలిపి తనిఖీలు ప్రారంభించారు. అంబాపురంలోని అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంపై ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. సీఐడీ జప్తులో ఉన్న భూములను కొనుగోలు చేసి విక్రయించారనే ఆరోపణల నేపథ్యంలో ఈ సోదాలను ఏసీబీ కొనసాగిస్తుంది. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు జోగి రమేష్ కుమారుడు రాజీవ్‌ను అదుపులోకి తీసుకుని, గొల్లపూడి లోని ఏసీబీ కార్యాలయానికి తీసుకుని వెళ్ళారు. అక్కడ రాజీవ్‌ను విచారిస్తున్నారు. ఏసీబీ కార్యాలయానికి తరలిస్తున్న సందర్భంలో రాజీవ్ మీడియాతో మాట్లాడుతూ ఈ కేసు ఓ కట్టుకథ అన్నారు. తన తండ్రిపై కక్షతో ఈ కేసు పెట్టారన్నారు. జప్తులో ఉన్న భూమిని ఎవ్వరైనా కొంటారా? అని ప్రశ్నించారు. ఇప్పటికే అంబాపురం అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంలో సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ పరిధిలో ఏసీబీ సెక్షన్లను చేర్చింది. దాంతో ఏసీబీ తన పని ప్రారంభించింది. ఈ కేసులో ఏ1గా రాజీవ్, ఏ2గా జోగి రమేష్ చిన్నాన్న వెంకటేశ్వర రావు ఉన్నారు. వీరిపై ఐపిసి 420,409, 467,471,120(బి) సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి, ఈ కేసులో విజయవాడ రిజిస్ట్రార్ నాగేశ్వరరావు, విజయవాడ తహసీల్దార్ జ్ఞానవి, డిప్యూటీ తహసీల్దార్ విజయకుమార్, మండల సర్వేయర్ దేదీప్య, వెంకట సీతామహాలక్ష్మి, అడుసుమిల్లి మోహనరంగదాసును నిందితులగా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. జోగి రమేష్‌తో సహా మరికొంతమందిని ఈ కేసుపరిధిలో చేర్చే అవకాశం ఉన్నట్లు ఏసీబీ వర్గాలు >>2



మంగళవారం శ్రీహరికోటలోని అంతరిక్షకేంద్రంలో నేషనల్ స్పేస్‌డేలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి పవన్

# శాస్త్రవేత్తలే అసలైన హీరోలు

**ఇస్రో నిధులతో గ్రామాల అభివృద్ధి కూడా అవసరం**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

**షార్‌లో జరిగిన నేషనల్ స్పేస్ డే విజయవంతం**

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 13 ప్రభాతవార్త:** అంతరిక్షంలోకి అలవోకగా ఉపగ్రహాలు పంపిస్తున్న శాస్త్రవేత్తలు అసలైన హీరోలని ఏపీ ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో జరిగిన నేషనల్ స్పేస్ డే-2024 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతీయ సంప్రదాయాన్ని గౌరవిస్తూ సంస్కృతి శ్లోకంతో మొదలుపెట్టిన ఈ కార్యక్రమం మన దేశ శాస్త్ర సాంకేతిక రంగానికి మరింత గౌరవం తీసుకొచ్చిందన్నారు. శాస్త్రవేత్తలంటే తనకు చిన్ననాటి నుంచి అపారమైన గౌరవం ఉందని, ఇక్కడి శాస్త్రవేత్తలు విదేశీ మోజులో పడకుండా మన దేశ అభివృద్ధి, గౌరవం కోసమే పాటుపడుతున్నారని చెప్పారు. తమ జ్ఞానాన్ని భారతదేశానికి అందిస్తున్న శాస్త్రవేత్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను చిన్నప్పుడు షార్‌కు సమీపంలోని నెల్లూరులో చదువుకున్నానని, అయితే శ్రీహరికోటకు ఇప్పటిదాకా రాలేకపోయానని, ఒకసారి గేటు వరకు మాత్రమే వచ్చి వెళ్లిపోయానని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఆ రోజు కన్నకలలు నిజమయ్యాయని, శాస్త్ర సాంకేతిక శాఖ మాత్రమే కాకుండా పర్యావరణ శాఖ మంత్రిగా సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్‌లో పర్యటించినట్లు చెప్పారు. ఇక్కడ కనిపించిన అడవులు, వాటి అభివృద్ధి పట్ల కూడా ఇస్రో యాజమాన్యం ఎంతో కృషి చేస్తుందని తెలుసుకున్నానన్నారు. ఈ సందర్భంగా భారతదేశంలో ఇస్రో సాధించిన విజయాలను, ముఖ్యమైన ప్రయోగాలను ఆయన వివరించారు.

**కనిపించే దేవతలు శాస్త్రవేత్తలని అమ్మ చెప్పింది:** తన తల్లి శాస్త్రవేత్తలను ఎప్పుడూ గౌరవించేదని, కనిపించే దేవతలుగా కీర్తించేదని పవన్ కల్యాణ్ అన్నారు. సాయంత్రంపూట ఇంట్లో లైటువేసి దండం పెట్టుకుంటే ఏ దేవుడికి పెడుతున్నావమ్మా.. అని అడిగానని విద్యుత్ లైటును కనుగొన్న థామస్ ఆల్వాఎడిసన్ పేరును ఆమె ప్రస్తావించడంతో ఆశ్చర్యపోయినట్లు తెలిపారు. శ్రీహరికోటలోని ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో జరిగిన అంతరిక్ష దినోత్సవం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రసంగం జరుగుతున్నప్పుడు చిన్న పిల్లలతో పాటు శాస్త్రవేత్తలు కూడా పలుమార్లు చప్పట్లు చరిచారు. ఆ చప్పట్ల మధ్యలోనే ఆయన తాను తెరమీద కనపడే వాడినే అని, అయితే శాస్త్రవేత్తలు కనిపిస్తున్న హీరోలని చెప్పారు. శ్రీహరికోటను స్ఫూర్తిగా తీసుకొని తక్కువ నిధులతో ఏ విధంగా అభివృద్ధి సాధించవచ్చో తెలుసుకోవచ్చని కూడా ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగం సుదీర్ఘంగా సాగిన ప్పటికీ ఆకట్టుకుంది. **రాష్ట్రప్రభుత్వంతో ఎంఓయు** >>2

# కౌన్సిల్ ఎన్నికకు టిడిపి దూరం

**సిఎం చంద్రబాబు కీలక నిర్ణయం**

**విజయవాడ.ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ స్దానిక సంస్దల కోటా శాసనమండలి ఎన్నికలకు టీడీపీ దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. పలు పర్యాయాలు ఈ నియోజకవర్గ పరిధిలోని టీడీపీ. జనసేన పార్టీ, బిజెపి నేతలతో పలు పర్యాయాలు చర్చలు జరిపిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు అనుహ్యంగా ఇక్కడ కూటమి అభ్యర్దిని పోటీకి నిలపరాదని నిర్ణయం తీసుకున్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయడంలేదని ప్రకటించారు. ఆ మేరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఓ ప్రకటన చేసింది. విశాఖ జిల్లాల నేతలతో రాత్రి ఒక పర్యాయం వర్చువల్‌గా మాట్లాడిన తరువాత సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నియోజకవర్గంలో వాస్తవానికి వైకాంగ్రెస్ పార్టీకి స్దానిక సంస్దల బలం అధికంగా ఉంది. ఆ పార్టీ అభ్యర్దిగా ఇప్పటికే బొత్స సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేసారు. స్వతంత్ర అభ్యర్ది షేక్ షఫీ కుడా ఇక్కడ నామినేషన్ దాఖలు చేసారు. మంగళవారం సాయంత్రం >>2

# కాకినాడ పోర్టు అవినీతిపై కొరడా

**నిఘా కోసం మరిన్ని చెక్ పోస్టులు ఏర్పాటు, పోర్టును పరిశీలించిన మంత్రి నాదెండ్ల**



మంగళవారం కాకినాడపోర్టులో పర్యటించిన మంత్రి నాదెండ్ల మనోహర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ఆగస్టు 13,ప్రభాతవార్త :** కాకినాడ పోర్టు అడ్డాగా రేషన్ బియ్యం రవాణా జరిగిందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. కాకినాడ పోర్టులో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు, ప్రత్యేక నిఘా కోసం కార్మికులకు ఇబ్బంది కలగకుండా అదనంగా రెండు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. రోజువారి జరిగే పోర్టు కార్యకలాపాలకు, కార్మికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఎటువంటి అవినీతి కార్యకలాపాలు జరగకుండా ప్రక్షాళన చేయడం జరుగుతుందన్నారు. కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం కలెక్టరేట్‌లో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ వీసీ, ఎండీ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ,కాకినాడ పట్టణ శాసనసభ్యులు వన మాడి కొండబాబులతో కలిసి కాకినాడ యాంకరేజ్ పోర్టు కార్యకలాపాలు, చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు, ఎగుమతి దారులు, కార్మికులు పడుతున్న ఇబ్బందులపై కాకినాడ పోర్టు అధికారులు, ఎక్స్పోర్టర్స్, లేబర్ యూనియన్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఆహార భద్రత కల్పించే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 1.45 కోట్ల రేషన్ల కార్డుల లబ్ధిదారులకు ఉచితంగా బియ్యం ఇతర సరుకులు పౌరసరఫరాల సంస్థ ద్వారా ప్రతీనెలా పంపిణీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 5 సంవత్సరాల పరిపాలనలో యాంకరేజ్ పోర్టును పూర్తి స్థాయిలో దుర్వినియోగం చేశారన్నారు. పేదలకు పంపిణీ చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని (రీసైక్లింగ్ చేసి, అక్రమంగా ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారన్నారు. కాకినాడలో పోర్టు ఏర్పాటు చేసింది ఏ ఒక్కరికోసమో కాదని రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాల కోసం కాకినాడలో పోర్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాకినాడ పోర్టులో జరుగుతున్న అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత జూలై నెల తన పర్యటనలో భాగంగా 50వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేశామన్నారు. ఇందులో 26వేల మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యాన్ని గుర్తించినట్లు ఆయన వివరించారు. పేదవానికి ఆహార భద్రత కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కిలో బియ్యం సుమారుగా రూ.43లకు కొనుగోలు చేసి లబ్ధిదారులకు ఉచితంగా అందజేస్తుంటే ఇందుకు విరుద్ధంగా క్షేత్రస్థాయిలో ఆ బియ్యాన్ని ఆరు నుంచి ఏడు రూపాయలకు అడ్డగోలుగా కొనుగోలు చేస్తున్నారన్నారు. రీసైక్లింగ్ చేసిన బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారని, రీసైక్లింగ్ చేసి అవినీతికి పాల్పడుతున్న వారిపై రాష్ట్ర ప్రభుత్వం 6ఎ ఇతర క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన >>2



మంగళవారం తుంగభద్ర డ్యామ్ వద్ద కొట్టుకుపోయిన గేటు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు తదితరులు

# తుంగ'భద్రత'కోసం పటిష్ట చర్యలు

**నీరుపారుతుండగానే గేటు ఏర్పాటుకు యత్నాలు**

**డ్యామ్‌ను పరిశీలించిన ఎపి మంత్రులు పయ్యావుల, నిమ్మల**

**కర్ణాటక సిఎం సిద్దరామయ్యతో ఎపి మంత్రులు**

**ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త:** ఏదైనా జలాశయానికి గేట్ డిజైన్‌చేసి అమర్చడానికి ఎంతలేదన్నా 3 నుంచి 4నెలల సమయం పడుతుందని అయితే కేవలం 3 రోజుల్లోనే గేటు అమర్చడానికి జరుగుతున్న ప్రక్రియ ఇంజనీరింగ్ చరిత్రలోనే అద్భుతం, సాహసమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. నీరు వృధా అయి సాగు,తాగునీటికి ఇబ్బందులు ఏర్పడకుండా కాపాడుకొంటూనే గేటు ఏర్పాటుకు ముందుకెళుతున్నామన్నారు. మంగళవారం వారు అనంతపురం కర్నాటక రాష్ట్రంలోని హాస్పేట్ వద్దగల తుంగభద్ర జలాయాన్ని సందర్శించి గత 3 రోజుల క్రితం వరద ఉద్ధృతికి కొట్టుకుపోయిన జలాశయం 19 గేటు ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ మరమ్మతు పనుల్లో నిమగ్నమైన ఏపీ, కర్నాటక రాష్ట్రాల ఇంజనీరింగ్ అధికారులు, అనుభవజ్ఞులైన విశ్రాంత ఇంజనీర్ కన్నయ్యనాయుడు తదితరులతో మాట్లాడి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈక్రమంలోనే జలాశయం పరిశీలనకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆ రాష్ట్ర మంత్రులు అక్కడికి రాగా వారితో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక చిన్న నీటిపారుదలశాఖమంత్రి భోసరాజు, మంత్రి శివరాజ్ తంగడిగే, అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్‌కుమార్, కళ్యాణదుర్గం, గుంతకల్లు,రాయదుర్గం, డోన్ ఎమ్మెల్యేలు అమిలినేని >>2



కీర్తి (ఫైల్)

# నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య

**చున్నీతో ఫ్యాన్‌కు ఉరి చేసుకుని మృతి**

**గుంతకల్లు, ఆగస్టు 13 ప్రభాతవార్త:** ఓ ప్రైవేటు నర్సింగ్ కళాశాలలో బిఎస్‌సి నర్సింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలో చోటు చేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల మేరకు కేరళ రాష్ట్రంలోని ఎర్నాకులం ప్రాంతానికి చెందిన కీర్తి (21) అనే విద్యార్థిని స్థానిక రమ్య ఎడ్యుకేషనల్ నర్సింగ్‌కళాశాలలో బిఎస్‌సి నర్సింగ్ చదువుతోంది. పట్టణశివారులోని పద్మావతి శ్రీనివాస ఆయుర్వేదిక్ కళాశాలలోని వసతి గృహంలోని 3వ అంతస్తులో విద్యార్థిని కీర్తి ముగ్గురు విద్యార్థినిలతో కలిసివుండేది. ఉదయం తనకు మనసు బాగలేదని >>2

14-8pg2exHMNWJQE.qxd:14-8pg2exHMNWJQE.qxd 1/1/02 6:42 AM Page 1





మంగళవారం షార్ అంతరిక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న డి.సిఎం పవన్ కళ్యాణ్

# శాస్త్రవేత్తలే అసలైన హీరోలు

>> **చేసుకుందాం:** రాష్ట్రంలోని యువత అభివృద్ధి కోసం ఇస్రో కూడా ఒప్పందం చేసుకుంటే భవిష్యత్ ప్రయోజనాలు ఉంటాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఎవరైనా భవిష్యత్ అభివృద్ధి కోసమే పని చేస్తున్నాం కాబట్టి యువతలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించి తద్వారా రూరల్, అర్బన్ ఏరియాలకు కూడా ఉపయోగపడేలా చేద్దామన్నారు. సూళ్లూరుపేట నుంచి మన్నారుపోలూరు మీదుగా బుచ్చినాయుడుకండ్రిగ అనే గ్రామానికి రోడ్డు సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా తన దృష్టికి వచ్చిన సమస్యను జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పరిష్కరించడానికి కృషి చేసినట్లు పవన్ కల్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు సమీక్ష కూడా జరిపామన్నారు. ఇటువంటి రోడ్లు శ్రీహరికోటకు సమీపంలోనే ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని కూడా ఆయన చెప్పారు. మరో సందర్భంలో ఇంత చేస్తున్న శాస్త్రవేత్తల కోసం మనం రోడ్లు వేయలేమా అని పవన్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పలు పోటీలలో విజేతలకు పవన్ కల్యాణ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఇప్పటిదాకా జరిగిన స్పేస్ డే కార్యక్రమాల మీద వీడియో విడుదల చేశారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, అసోసియేట్ డైరెక్టర్ సయ్యద్ హామీద్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ రఘురామ్, జనరల్ మేనేజర్ ఎస్.శంభుప్రసాద్‌లు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పాల్గొన్నారు.

# కాకినాడ పోర్టు అవినీతిపై కొరడా

>> తెలిపారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ కాకినాడ పోర్టు కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్ట ్ట డం జరుగుతుందన్నారు. కాకినాడ పట్ట ్ట ణ శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లా ్ల డుతూ కాకినాడ పోర్టు కార్యకలాపాల ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటుందన్నారు. రోజుకు వెయ్యి నుంచి పదకొండు వందల లారీలు ఎగుమతులు జరిగేలా కాకినాడ పోర్టులో అదనంగా మరో రెండు చెక్ పోస్ ్టు ఏర్పాటు చేయడం జరు గుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కార్మికులకు నష్టం వాటిల్లకుండా ప్రక్షాళనలో భాగం గా కొంతమేర జాప్యం జరుగుతుందని దీనిని అధిగమించేందుకు మరో రెండు కొత్త ్త చెక్ పోస్టులను ఏర్పాటు చేయడంతో పాటు టెక్నికల్ సిబ్బందిని అదనంగా నియమించడం జరుగుతుందన్నారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ స్థానిక ఎమ్మెల్యే కొండబాబు, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ, కస్టమ్స్, లీగల్ మెట్రాలజీ. పోలీస్ అధికారులతో కలిసి కాకినాడ యాంకరేజ్ పోర్టు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మరో రెండు చెక్‌పోస్టులకు అనువైన ప్రదేశం నిమిత్తం కాకినాడ పోర్టుకు వెళ్లే ఇతర మార్గాలను మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. ఈ పర్యటనలో మంత్రి వెంట లీగల్ మెట్రాలజీ జాయింట్ కంట్రోలర్ డి.రాంకుమార్, డీసీ లీగల్ మెట్రాలజీ ఎన్ జనార్ధన్‌రావు, కాకినాడ ఆర్డీఓ ఇట్ల కిషోర్, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ బి.బాల సరస్వతి, జిల్లా పౌరసరఫరాల అధికారి డివిఎస్ ప్రసాద్, కాకినాడ పోర్టు అధికారి కె ధర్మ శాస్త్ర , డీఎస్పీ డాక్టర్ కే హనుమంతరావు, జిల్లా పౌర సంబంధాల శాఖ డీడీ డీ నాగార్జున, అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సీ బాబురావు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**THE GOVERNMENT OF BODOLAND**
Results of 13/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 518922
2nd Prize Rs.7000/- 28154
3rd Prize Rs.3500/-
11380 19047 25474 46590 55329
59577 69208 71574 75744 94688
4th Prize Rs.200/-
0818 2018 4031 5227 6275
7156 7528 7603 7712 9046
5th Prize Rs.100/-
1170 2404 2550 3520 5808
6081 7629 7876 9215 9687
6th Prize Rs.50/-
0050 1920 3417 5105 6296 8938
0072 2001 3488 5201 6450 8964
0229 2075 3807 5330 6753 9060
0235 2168 4367 5378 6982 9114
0324 2175 4499 5418 7144 9148
0533 2216 4504 5534 7154 9223
0773 2260 4525 5560 7155 9245
0833 2540 4630 5612 7506 9297
0924 2584 4653 5722 8115 9337
1147 2762 4689 5729 8117 9342
1335 3073 4776 5746 8142 9477
1339 3134 4873 5793 8356 9518
1470 3238 4879 5893 8366 9876
1535 3251 4889 6003 8430 9920
1716 3352 4931 6057 8458 9980
1744 3372 4951 6230 8621
1804 3405 5041 6254 8667

SINGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 291338
2nd Prize Rs.7000/- 19978
3rd Prize Rs.3500/-
17273 20165 23708 24016 39801
50049 54539 64873 70782 77944
4th Prize Rs.200/-
0646 1125 1905 3519 4407
5092 5342 7445 8149 9199
5th Prize Rs.100/-
1061 1311 3085 4669 4710
7988 8012 8092 8864 9334
6th Prize Rs.50/-
0002 1636 3394 4890 7047 8175
0109 1857 3717 5050 7095 8537
0152 2029 3730 5065 7108 8550
0264 2037 3814 5298 7146 8699
0311 2063 3940 5547 7155 8836
0328 2205 4161 5553 7177 9181
0375 2238 4162 5693 7274 9330
0467 2400 4203 5732 7327 9351
0500 2571 4319 5846 7626 9437
0653 2760 4356 5850 7727 9541
0789 2770 4380 5981 7757 9614
0988 2854 4561 6016 7789 9734
0993 2858 4667 6084 7830 9784
1013 2937 4673 6184 8001 9797
1090 3024 4684 6675 8037 9979
1144 3034 4725 6678 8071
1558 3282 4832 6685 8164

KUIL SERIES Dr No:7
1st Prize Rs.100000/- 408861
2nd Prize Rs.7000/- 73872
3rd Prize Rs.3500/-
08017 21747 31500 36559 50900
51702 52399 55319 59875 87535
4th Prize Rs.200/-
1469 1824 2013 3339 6572
7996 8773 8793 8943 9334
5th Prize Rs.100/-
0375 1367 2419 3706 4384
4419 4832 6404 7400 7415
6th Prize Rs.50/-
0012 1739 3435 4960 6709 8435
0023 1798 3653 5107 6843 8437
0131 1857 3785 5150 7124 8686
0192 1868 3843 5178 7159 8749
0209 1959 3903 5206 7261 8805
0244 2065 4075 5523 7376 9035
0391 2070 4326 5743 7424 9041
0446 2298 4386 5756 7472 9348
0558 2323 4480 5804 7627 9360
0562 2589 4561 5807 7677 9490
0580 2750 4590 5896 7693 9521
0730 2825 4719 5940 7733 9763
1136 2867 4731 6064 7745 9771
1337 2883 4886 6252 7802 9914
1371 2976 4896 6265 7917 9926
1404 3378 4902 6369 7939
1534 3407 4954 6590 8415

ROSA SERIES Dr No:7
1st Prize Rs.100000/- 988523
2nd Prize Rs.7000/- 52175
3rd Prize Rs.3500/-
13446 20120 29338 29962 41241
50489 57125 69561 80967 93178
4th Prize Rs.200/-
2093 2515 3913 4915 5319
5376 5500 5962 7851 9071
5th Prize Rs.100/-
0307 1795 3320 4803 5031
5339 6721 7140 9042 9795
6th Prize Rs.50/-
0275 1708 3792 4908 7321 9005
0395 1876 3797 4918 7340 9044
0414 1889 3812 4990 7404 9090
0457 2002 3818 5021 7550 9205
0558 2075 3852 5271 7640 9314
0754 2167 3853 5683 7732 9431
0768 2315 3912 5950 8076 9506
0992 2347 3921 5963 8126 9518
1005 2517 3962 6040 8233 9543
1211 2580 3974 6194 8320 9630
1212 2589 4008 6221 8536 9651
1323 2824 4189 6413 8700 9686
1448 3030 4234 6513 8790 9704
1451 3203 4366 6533 8806 9746
1531 3551 4418 6773 8902 9856
1561 3555 4438 7049 8918
1696 3611 4489 7233 8990

DEAR SERIES Dr No:7
1st Prize Rs.100000/- 711648
2nd Prize Rs.7000/- 25730
3rd Prize Rs.3500/-
03940 05431 35487 51292 51705
56737 57950 74187 77861 85114
4th Prize Rs.200/-
0364 1255 1543 2404 3259
3306 3349 3797 7758 9571
5th Prize Rs.100/-
0401 0525 1154 1367 2386
4776 5333 5491 7969 8326
6th Prize Rs.50/-
0021 1702 3229 5023 6567 8633
0104 1771 3600 5085 6594 8692
0112 1798 3620 5093 6711 8754
0187 1807 3633 5145 6764 8790
0451 2022 3779 5293 6989 8843
0632 2242 3878 5331 7237 9101
0682 2244 3942 5344 7243 9145
0721 2440 3994 5459 7734 9150
0791 2500 4087 5537 8001 9499
0837 2700 4186 5590 8018 9567
0884 2805 4396 5821 8185 9665
1032 2883 4609 6014 8207 9781
1099 3045 4651 6018 8222 9927
1153 3088 4707 6318 8274 9951
1232 3169 4850 6375 8297 9974
1388 3172 4854 6494 8420
1608 3198 5018 6527 8437

THANGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 676711
2nd Prize Rs.7000/- 77003
3rd Prize Rs.3500/-
02072 04666 19757 22305 45360
52463 62545 72150 86561 94893
4th Prize Rs.200/-
0897 1085 1092 1450 1620
1881 4289 8205 9639 9929
5th Prize Rs.100/-
0020 1094 2636 4254 4473
5504 6188 6299 8469 9370
6th Prize Rs.50/-
0074 1974 3993 5199 7124 8315
0561 2159 3997 5226 7316 8372
0617 2395 4130 5305 7385 8684
0627 2436 4147 5324 7502 8739
0792 2568 4284 5486 7541 8860
0824 2611 4299 5533 7682 9012
1021 2735 4305 5546 7768 9116
1043 2835 4343 5644 7816 9206
1052 2895 4383 5654 7866 9347
1254 3308 4392 6381 7876 9357
1298 3396 4394 6392 7893 9632
1372 3504 4453 6463 7979 9732
1549 3605 4493 6560 8060 9845
1578 3648 4806 6721 8206 9864
1607 3652 4897 6897 8250 9903
1704 3886 5077 7010 8253
1939 3904 5087 7023 8309

**THE GOVERNMENT OF BODOLAND**
Results of 13/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 843928
2nd Prize Rs.7000/- 30051
3rd Prize Rs.3500/-
15221 17482 31430 54758 58583
71684 77172 79512 82348 98081
4th Prize Rs.200/-
0194 2759 5536 5910 5979
6059 6406 6669 7208 9819
5th Prize Rs.100/-
0298 2577 4143 4938 6136
6493 7340 8025 8306 8817
6th Prize Rs.50/-
0198 1881 3420 5385 7349 8606
0271 1890 3429 5543 7372 8665
0334 1953 3466 5603 7403 8709
0350 1967 3566 5701 7426 8838
0666 2223 3634 5817 7493 9006
0786 2299 3653 5880 7556 9154
0819 2327 3964 6077 7586 9158
0886 2712 3967 6120 7671 9488
0937 2832 4361 6189 7683 9583
1084 2970 4392 6218 7686 9639
1210 3134 4507 6258 7695 9743
1291 3204 4517 6370 7736 9782
1296 3219 4845 6634 7952 9816
1444 3283 5078 6822 7982 9911
1597 3302 5141 6931 7994 9947
1776 3326 5198 7005 8123
1854 3343 5380 7092 8280

NALLANERAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 592140
2nd Prize Rs.7000/- 97886
3rd Prize Rs.3500/-
08285 13237 22514 35054 61929
73152 88589 91057 92937 98609
4th Prize Rs.200/-
0478 0584 1581 3295 5213
5554 6850 8770 9336 9963
5th Prize Rs.100/-
0185 0341 3680 4170 4422
4735 5036 6202 8036 9600
6th Prize Rs.50/-
0037 2191 3745 5541 6805 8749
0088 2245 3775 5587 6852 8798
0170 2339 3859 5838 7164 9077
0381 2433 3875 5876 7265 9141
0390 2451 3893 5880 7280 9178
0401 2653 3926 5969 7309 9377
0805 2663 4017 5977 7348 9467
0916 2850 4090 6004 7454 9534
1114 2897 4384 6013 7523 9569
1701 2963 4607 6015 7526 9595
1748 2995 4766 6023 7645 9603
1780 3065 4769 6071 7705 9693
1951 3323 4826 6205 7811 9826
1964 3428 4929 6545 8003 9895
1992 3444 5132 6571 8408 9916
2084 3700 5148 6598 8419
2153 3726 5300 6646 8458

KUMARAN SERIES Dr No:7
1st Prize Rs.100000/- 766876
2nd Prize Rs.7000/- 15055
3rd Prize Rs.3500/-
01405 15251 17378 19281 22908
39304 46961 47881 67194 72864
4th Prize Rs.200/-
0569 1457 4192 4986 5879
7794 8299 8651 9679 9924
5th Prize Rs.100/-
0842 3293 3408 4631 4703
4881 6717 7391 9663 9946
6th Prize Rs.50/-
0025 2272 3535 5122 6292 7906
0165 2353 3558 5216 6329 7998
0319 2436 3657 5240 6345 8452
0354 2544 3840 5277 6377 8554
0428 2563 3863 5309 6492 8566
0598 2586 3864 5439 6497 8635
0702 2653 3895 5490 6536 8689
0744 2684 3905 5553 6548 8740
0963 2771 3917 5740 6625 8929
1382 2800 4085 5933 6666 9350
1548 2898 4482 5951 6743 9451
1760 3178 4520 6015 6807 9573
1762 3238 4646 6027 6821 9743
1851 3341 4828 6151 6861 9913
2000 3446 4887 6162 7053 9931
2040 3486 4974 6194 7199
2143 3510 5070 6230 7771

VISHNU SERIES Dr No:7
1st Prize Rs.100000/- 457429
2nd Prize Rs.7000/- 35174
3rd Prize Rs.3500/-
26606 33584 48006 54528 61653
66977 69479 72788 82916 98768
4th Prize Rs.200/-
0261 2852 3716 4663 5039
5362 5415 5804 6083 8475
5th Prize Rs.100/-
0533 2182 2756 4744 5132
5152 5501 5988 7108 9949
6th Prize Rs.50/-
0030 1673 3589 5395 7618 8586
0061 1769 3625 5444 7647 8630
0088 1865 3630 5816 7683 8807
0237 2135 3655 5923 7708 8820
0240 2630 4023 6085 7751 8876
0285 2764 4057 6165 7794 9086
0313 2842 4070 6264 7859 9190
0314 2870 4188 6540 7860 9411
0487 3072 4459 6758 7951 9413
0544 3157 4501 6798 8122 9425
0741 3180 4702 6905 8268 9708
0838 3321 4753 6984 8298 9805
0869 3325 4908 7081 8317 9850
1049 3352 5061 7178 8386 9865
1478 3431 5140 7243 8447 9890
1581 3546 5279 7275 8483
1592 3552 5344 7442 8550

SWARNALAXMI SERIES Dr No:7
1st Prize Rs.100000/- 241407
2nd Prize Rs.7000/- 63665
3rd Prize Rs.3500/-
17595 17815 28891 39366 41567
52219 52902 74333 96715 96919
4th Prize Rs.200/-
0197 1492 3093 3202 3222
3452 4856 8744 8880 9273
5th Prize Rs.100/-
0606 2242 2389 3511 4091
4094 5950 6075 6412 7974
6th Prize Rs.50/-
0318 2009 3241 5454 6920 8810
0390 2156 3344 5633 7065 8843
0575 2406 3401 5860 7196 8922
0861 2408 3534 5917 7292 9002
0928 2518 3559 6007 7361 9097
0946 2583 3637 6024 7499 9110
1088 2617 3700 6101 7609 9200
1617 2660 4247 6109 7646 9555
1679 2688 4408 6119 7675 9583
1686 2871 4445 6138 7797 9606
1757 2937 4532 6280 7798 9646
1786 3008 4609 6377 7876 9663
1790 3078 4781 6478 7952 9726
1804 3114 4823 6501 8044 9753
1891 3130 4866 6515 8124 9833
1897 3143 5003 6828 8369
1950 3213 5168 6845 8530

LION SERIES Dr No:7
1st Prize Rs.100000/- 638474
2nd Prize Rs.7000/- 73822
3rd Prize Rs.3500/-
16199 16837 27295 38898 49401
51720 62194 73978 84677 95509
4th Prize Rs.200/-
0710 3059 5794 5837 5952
6058 8019 8144 9190 9895
5th Prize Rs.100/-
0732 0814 1228 1233 1873
2162 6504 7061 7801 8823
6th Prize Rs.50/-
0022 2175 4018 5402 7351 8549
0240 2211 4066 5500 7435 8659
0439 2267 4132 5535 7449 8825
0691 2305 4138 5689 7512 8985
0706 2497 4279 5780 7514 9040
0770 2588 4357 5890 7564 9048
0791 2811 4506 5997 7687 9083
0829 2910 4596 6229 7728 9101
1021 2987 4844 6296 7769 9319
1347 3074 4927 6312 8005 9343
1516 3213 4965 6379 8158 9423
1577 3268 5109 6425 8185 9458
1627 3293 5174 6531 8196 9517
1827 3389 5235 6602 8233 9596
1915 3433 5246 6883 8386 9642
1948 3559 5285 7244 8463
2095 3781 5305 7249 8538

# పంద్రాగస్టుకు ప్రధాని కానుక?

>> కొత్త పథకం ప్రకటించే మోడీ ఈపర్యాయం కొత్తసంక్షేమ పథకం, లేదా ఉత్పత్తి రంగానికి ఊతం ఇచ్చే పథకం ఏం ప్రకటిస్తారన్నదే ఉత్కంఠగా మారింది. దేశ మొట్టమొదటిప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ తర్వాత 11 సార్లు జాతీయ పతాకావిష్కరణలో పాల్గొంటున్న మొట్టమొదటి ప్రధాని నరేంద్రమోడీయే కావడం విశేషం. ముందురాజ్‌ఘాట్ వద్ద బాపూజీ సమాధివద్ద నివాళులర్పించిన అనంతరం ప్రధాని సాంప్రదాయంగా ఎర్రకోటకు చేరుకుని అక్కడ జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. అనంతరం జాతినుద్దేశించి ప్రసంగిస్తారు. కేంద్ర పురావస్తుశాఖ ఆధ్వర్యంలో 250 మంది కార్మికులు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పెయింటింగ్ పనులు పూర్తిచేసారు. పెద్ద ఎత్తున విద్యుదీకరణ ఏర్పాట్లు కూడా పూర్తి అయ్యాయి. ఈసారి వేడుకల్లో జాగిలాల పర్యవేక్షణను కూడా ఏర్పాటు చేసారు. విదేశీ ప్రముఖుల కోసం జి20 సదస్సు సందర్భంగా కొనుగోలుచేసిన డ్రాగునోవ్ ఎస్‌విడి తుపాకులను వినియోగిస్తున్నారు. 800 మీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాన్ని కూడా ఈ తుపాకులు ఛేదిస్తాయి. రష్యాయ తయారీ ఈ తుపాకుల వినియోగంపై ప్రత్యేక శిక్షణ పొందిన కమాండోలకు ఎర్రకోట వద్ద విధులకు నియమించారు. కీలక కూడళ్లలో వీరు గస్తీ నిర్వహిస్తారు. ముఖ కవళికల గుర్తింపు వ్యవస్థ, సిసిటివి కెమేరాలు, డ్రోన్లు వంటి వాటిని ఇప్పటికే సిద్ధంచేసారు. ఈసారి వేడుకల్లో సుమారు వెయ్యికిపైగా ముఖగుర్తింపు స్కానర్లతో ఉన్న కెమేరాలను ఏర్పాటుచేస్తున్నారు. అలాగే వచ్చే అతిథుల గుర్తింపుకోసం ప్రత్యేక యాప్ ద్వారా వెరిఫికేషన్ వ్యవస్థను ఏర్పాటుచేసారు. ఈపరీక్షన్ పేరుతో యాప్‌ను డెవలప్‌చేసామని వర్కర్లు, షాప్ కీపర్లు మొత్తం అందరినీ పరిశీలిస్తామని డిప్యూటి కమిషనర్ ఎంకె మీనా వెల్లడించారు. ఈ వ్యవస్థ కేవలం పోలీసుల అంతర్గత విధులకోసం మాత్రమేనని, ఈ టెక్నాలజీతో సులువుగా గుర్తించే అవకాశం ఉంటుందని, సమీపంనుంచే వ్యక్తులను గుర్తించే వ్యవస్థ ఈ యాప్‌లోను కెమేరాల్లోను ఉందని ఆయన తెలిపారు. పదివేలమందితో బందోబస్తు ఏర్పాట్లుచేస్తున్నారు. ఎర్రకోట చుట్టూ కూడా పారామిలిటరీ జవాన్లు, ఇతర సాయుధ పోలీసులు గస్తీ ఉంటారని ఆయన అన్నారు. భారీ సంఖ్యలో ఇసుక బస్తాలను కూడా తర లించారు. సుదూర శ్రేణిని ఛేదించే ఆయుధాల కోసం వీటిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. నిఘా ఏజెన్సీలు, పారామిలిటరీ విభాగాలు ఎలాంటి ముప్పు ఉన్నా సరే వెనువెంటనే ఛేదించే వీలుగా అన్ని ఏర్పాట్లుచేసారు. ఈసందర్భంగా పలు ఉత్పత్తులపై నిషేధం వేటువేసారు. చతినుబండారాలు, బ్యాగులు, బ్రీఫ్‌కేసులు, రేడియో, ట్రాన్సిస్టర్, టేప్‌రికార్డర్, పేజర్, కెమేరా, బైనాక్యులర్లు, హ్యాండీకామ్, థర్మోఫ్లాస్క్, వాటర్ బాటిళ్లు, క్యాన్లు, గొడుగు, టాయ్‌గన్, మండించే మ్యాచ్‌బాక్స్ లాంటి ఉత్పత్తులు, డిజిటల్ డైరీలు, పామ్‌టాప్ కంప్యూటర్లు, పెన్‌డ్రైవ్‌లు, సిగరెట్,బీడీ లైటర్లు వంటివి నిషేధించారు. అలాగే ఇతర ఎలాంటి మారణాయుధాలను కూడా అనుమతించబోమని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు.

# 8 నెలలు నైపుణ్య గణన

>> తెలిపారు. ఈ రోజు సమావేశంలో ప్రాథమి కంగా చర్చించారు. ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా మంత్రులకు ఐప్యాడ్‌లు ఇవ్వాలని నిర్ణయించారు. ఇకపై క్యాబినెట్ సమావేశాలు ఎలక్ట్రానిక్ ఫార్మాట్‌లోనే జరుగుతాయని సీఎం గత కేబినెట్‌లో మంత్రులకు తెలిపారు. 2017 లోనూ సీఎం గా చంద్రబాబు కాగిత రహిత క్యాబినెట్ సమావేశాలకు శ్రీకారం చుట్టారు. అజెండా అంశాల ఆధారంగా ప్రతి క్యాబినెట్ సమావేశానికి ప్రభుత్వం 40 సెట్ల నోట్స్ ముద్రిస్తున్నారు. ఇకపై ఆ నోట్స్ అన్నీ సాఫ్ట కాపీల రూపంలో మంత్రులకు, సంబంధిత అధికారులకూ ప్రభుత్వం అందజేయనుంది. ఈకేబినెట్ వల్ల ప్రింటింగ్ ఖర్చులు ఆదా కావడంతో పాటు లీకేజీల నియంత్రణ సాధ్య మవుతుందని ప్రభుత్వం వర్గాలు చెబుతున్నాయి.

**ఓడరేవులు, విమానాశ్రయాలు, ఇండస్ట్రియల్ పార్కులు రహదార్లు అభివృద్ధికి 100రోజుల కార్యాచరణ ప్రణాళికపై సీయం సమీక్ష:** రాష్ట్రంలో ఓడరేవులు విమానాశ్రయాలు, రహదారులు, ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధికి సంబంధించి 100 రోజుల కార్యాచరణపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు, ఈ సమావేశంలో రాష్ట్రంలో మనం రహదారుల విస్తృతం చేసుకోవాలన్నారు, జాతీయ రహదారుల అనుసంధానంతో వివిధ పట్టణాలు, నగరాలకు రవాణా వ్యవస్థను మెరుగుపర్చుకోవాలన్నారు. పెండింగులో ఉన్న రైల్వే క్రాసింగ్‌లు, ఫ్లై ఓవర్ల నిర్మాణంపై దృష్టి పెట్టాలని 2014-19 మధ్య ఈజ్ ఆఫ్ డూయింగ్ లో మొదటి యేడాది తప్ప మిగతా 4 ఏళ్ల మొదటి స్థానంలో ఉన్నాం. రోడ్ల నిర్మాణానికి సంబంధించి అటవీశాఖ నుండి ఎక్కువగా కాలయాపన జరుగుతోంది. అడవులు తవ్వుకుపోయినప్పుడు స్తబ్దుగా ఉన్నారు. రోడ్ల నిర్మాణం కోసం ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు. పరిశ్రమలకు కేటాయించాల్సి న భూములను ప్రచారం కోసం ఇళ్ల స్థలాల కేటాయించారు. ఏపీఐఐసీలోనూ అక్రమాలు జరిగాయి. పోర్టుల నిర్మాణంలో టీడీపీ హయాంలో పీపీపీ తీసుకొస్తే గత ప్రభుత్వం ఈపీసీ విధానం తీసుకొచ్చింది. పోర్టులు త్వరితగతిన పూర్తవ్వాలి. 9 ఫిషింగ్ హార్బర్లు పూర్తి చేయాలి. 4 కొత్త పోర్టులు వస్తున్నాయి. మరో 3 విమానాశ్రయాలు వస్తాయి. మొత్తం 10 ఎయిర్ పోర్టుల నిర్మాణం పూర్తవ్వాలి. ఈజ్ ఆఫ్ డూయింగ్ లో నెంబర్ వన్‌గా ఉండాలి. గత ప్రభుత్వ దుర్మార్గ చర్యలతో రాష్ట్రానికి చెందిన వారు కూడా పెట్టుబడులు పెట్టకుండా పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయారు. ఏ ప్రాజెక్టైనా ఆలస్యం అయితే ఖర్చు అదనం అవుతుంది. గతంలో పీపీఏలు రద్దు చేశారు. పీపీఏలు రద్దు చేసినందుకు ఆయా సంస్థలకు డబ్బులు చెల్లించాల్సి వచ్చింది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ రాష్ట్ర ఎంఎస్‌ఇ, సెర్ప్ శాఖామాత్యులు కొండపల్లి శ్రీనివాస్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎన్. యువరాజ్, సీయం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా పరిశ్రమల శాఖ కమిషనర్ సిహెచ్. శ్రీధర్, ఎపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం తుంగభద్ర డ్యామ్ వద్ద కర్ణాటక సిఎం సిద్ధరామయ్యతో మాట్లాడుతున్న మంత్రులు పయ్యావుల, నిమ్మల తదితరులు

# తుంగ'భద్రత'కోసం పటిష్ట చర్యలు

>> సురేంద్రబాబు, గుమ్మనూరు జమరాం, కాలవ శ్రీనివాసులు, కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

**ఏ ఒక్క పరిష్కార మార్గాన్ని కూడా వదలడంలేదు:** తుంగభద్ర జలాశయంలో కొట్టుకుపోయిన గేటు స్థానంలో మరొక గేటు ఏర్పాటు చేయడానికిగల ఏ ఒక్క పరిష్కార మార్గాన్ని కూడా వలదంలేదని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం గేట్లు ఏర్పాటుకు ఎంత సుదీర్ఘకాలం పట్టిందో మనం చూశామని ఇక్కడ అతితక్కువ సమయంలో డిజైన్ చేసి ప్రక్రియను పూర్తి చేయాలని ముందుకెళుతున్నామన్నారు. చిన్న చిన్న ప్యానల్స్‌గా ఒక గేటు మీద మరొక గేటు దించే పరిస్థితులు కూడా లేవని ఒక గేటును రెండు ముక్కలు చేసుకొని కిందకు దించి నీరు పారుతుండగానే నీటి మడుగు ఎత్తులో ప్లాట్‌ఫామ్ కట్టుకొని పనులు చేయడాన్ని నేడు దేశం మొత్తం చూడాల్సి న పరిస్థితి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియ విజయవంతం కావాలని ప్రార్థించాలన్నారు. నీళ్లన్నీ వదిలేసిన తరువాత మరమ్మతులు చేసుకోవడం ఒక మార్గమైతే నీళ్లు ఉండగానే పనులు పూర్తి చేయాలనే విషయమై నిపుణులు ఇప్పుడిప్పుడే అంచనాలకు వస్తున్నారన్నారు. సీడబ్ల్యూసీ వారితో మాట్లాడుతున్నారని ప్రభుత్వ పరంగా వారికి పూర్తీ సహకారం అందిస్తున్నామన్నారు. లైవ్ రన్నింగ్ వాటర్‌లో గేటు ఏర్పాటుకై సీడబ్ల్యూసీ, ఏపీ, కర్నాటకకు చెందిన ఇంజనీర్లు, అనుభజ్ఞులైన విశ్రాంత ఇంజనీర్లు శ్రమిస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు.

**ఛాలెంజ్‌గా తీసుకొని గేటు ఏర్పాటు పనులు:** తుంగభద్ర జలాశయంలో కొట్టుకుపోయిన గేటు స్థానంలో కొత్త గేటు ఏర్పాటు పనులను ఛాలెంజ్‌గా తీసుకొని చేపట్టామని బుధవారం నుండి పనులు మొదలవుతాయని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రన్నింగ్ వాటర్‌లో స్టాప్ లాగ్ ఏర్పాటు చేయడం కష్టతరమైన పని అన్నారు. జలాశయం పూర్తి నీటి సామర్థ్యం 1,633 అడుగులు కాగా 1,613 అడుగులకు నీటిని తగ్గింపు చేసిన తరువాత గేట్ అమర్చడం సులువుగా ఉంటుందని అలా చేస్తే జలాశయంలో నీటి మట్టం 105 టీఎంసీల నుండి 45 టీఎంసీలకు పడిపోతుందన్నారు. భవిష్యత్తులో వరదలు రాకపోతే ఖరీఫ్ పంట కాలంలో రైతాంగానికి సాగు నీరు, ప్రజలకు తాగునీరు ఇచ్చే పరిస్థితులు ఉండ వన్నారు. జలాశయంలో 1,625 అడుగుల నీరు ఉండగానే గేట్ అమర్చుకోవాలని ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ ప్రక్రియ సక్సెస్ చేస్తే 30 నుండి 40 టీఎంసీల నీటి వృధాను అరికట్టిగలుగుతామన్నారు. ఆంధ్రప్రదేశ్ సీయం నారా చంద్రబాబునాయుడు, కర్నాటక సీయం సిద్ధరామయ్య ఆదేశాలకు అనుగుణంగా యుద్ధ ప్రాతిపదిక పనులు చేపట్టామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జలాశయంలోని ఒక చుక్క నీటిని వృధా కానీయమని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

**కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో చర్చించిన మంత్రులు:** రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు తుంగభద్ర జలాశయాన్ని పరిశీలిస్తున్న క్రమంలోనే జలాశయం సందర్శనకు కర్నాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అక్కడికి చేరుకోగా వారు ఆయనతో కాసేపు చర్చించారు. జలాశయంలో నీరు వృధా కాకుండా గేటు ఏర్పాటు పనులు పూర్తికై జరుగుతున్న ఏర్పాట్లను వారు సమీక్షించారు.

# కౌన్సిల్ ఎన్నికకు టిడిపి దూరం

>> 3గంటలకు నామినేషన్ల గడువు ముగియనున్నది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు విశాఖ కూటమి నేతలతో టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ ఎన్నిక విషయంలో మనం గెలవాలంటే పెద్ద కష్టం కాదని, హుందా రాజకీయాలు చేద్దామని సీఎం చంద్రబాబునాయుడు వారితో వ్యాఖ్యానించారు. చంద్రబాబు నిర్ణయానికి తెలుగుదేశం, కూటమి నేతలు ఆమోదం తెలిపారు. ఉప ఎన్నిక నామినేషన్ల దాఖలకు నేటితో గడువు ముగిసింది. ఈ క్రమంలో చంద్రబాబు తన నిర్ణయాన్ని పార్టీ నేతలకు తెలిపారు. ఇక స్వతంత్ర అభ్యర్ధి నామినేషన్‌ను ఉప సంహరించుకుంటే బొత్సా ఎన్నిక ఏకగ్రీవమవుతుంది. విశాఖ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు. జడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు కలిపి మొత్తం 838 ఓట్లు ఉన్నాయి. వాటిలో 636 మంది ఎంపీటీసీలు, 36 మంది జెడ్పీటీసీలు, 97 మంది కార్పొరేటర్లు, 53 మంది కౌన్సిలర్లు, మరో 16 బంది ఎక్‌ఆఫిషియో సభ్యులుగా ఉన్నారు. మరో ముగ్గురు వైకాంగ్రెస్‌పార్టీ ఎక్స్‌అఫీషియో కింద దరఖాస్తుచేసుకున్నారు. ఇందులో టీడీపీకిఇ 200 కుపైగా ఓట్లుఉన్నాయి. వైకాంగ్రెస్ పార్టీకి 543కు పైగా ఓట్లు ఉన్నట్లు ఆయా పార్టీలు లెక్క వేసుకున్నాయి. కచ్చితంగా చెప్పాలంటే వైకాంగ్రెస్ పార్టీకి 615మంది ప్రజాప్రతినిధులు ఉండగా, టీడీపీకి 214మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. ఇరుపార్టీల నడుమ 400మంది తేడా ఉంది. ఈ నియోజకవర్గంలో టీడీపీ పోటీ చేసి గెలవాలంటే భారీగాఓట్లు మార్పిడి జరగాలి. ఇది రిస్క్ వ్యవహారంగా టీడీపీ పోటీనుంచి తప్పుకుంది.

# మాజీ మంత్రి జోగి రమేష్ ఇంట్లో సోదాలు

>> చెబుతున్నాయి. ఏసీబీ దాడుల్లో పలు విలువైన పత్రాలు అధికారులకు లభించినట్లు చెబుతున్నారు. ఇక ఏసీబీ తన ఇంటిపై దాడి చేయడం వెనుక సీఎం చంద్రబాబు కుట్ర ఉందని మాజీ మంత్రి జోగి రమేష్ ఆరోపించారు. అటాచ్‌మెంట్‌లో ఉన్న భూమిని ఎవ్వరైనా అమ్ముతారా ? ఇదంతా ఏమిటీ అని ప్రశ్నించారు. తనపై కక్షసాధింపు చర్యల్లో భాగంగా ఈ కేసు పెట్టారన్నారు. ఎద్దైనా కక్ష, కోపం ఉంటే తనపై వాటిని చూపాలని, తన కుటుంబ సభ్యులపై కాదన్నారు. అభం శుభం తెలియని తన కుమారుడిపై కేసు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. తాను తప్పు చేసినట్లు నిరూపించండి విజయవాడ నడిబొడ్డున ఉరి వేసుకుంటానని సవాల్ చేసారు. ఈ వ్యవహారంపై న్యాయపోరాటం చేస్తామన్నారు.

**జోగి రమేష్‌కు చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో నోటీసులు జారీ చేసిన పోలీసులు**

మాజీ మంత్రి, వైకాంగ్రెస్ పార్టీ నేత జోగి రమేష్‌కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. మంగళగిరి పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేసారు. గత ప్రభుత్వహయంలో పెడన ఎంఎల్‌ఏగా(అప్పటికి మంత్రికాదు) జోగి రమేష్ నాటి విపక్షనేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు నివాసంపై దాడి చేసినట్లు అప్పట్లోనే పోలీసులకు ఫిర్యాదు అందించింది. ఈ కేసులో ఇప్పుడు పోలీసులు ఈయన నోటీసులు ఇచ్చారు. మంగళగిరి డీఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని జోగి రమేష్‌కు సూచించారు.

# నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య

>> కళాశాలకు రాలేనని తన తోటి విద్యార్థినిలతో చెప్పింది. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో తన తోటి విద్యార్థిని పలుమార్లు ఫోన్ చేసినా తీయకపోవడంతో కీర్తి వుంటున్న గదికి వెళ్లి కిటికీలో నుండి లోనికి చూడగా కీర్తి ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకుని కనిపించింది. దీంతో తోటి స్నేహితురాలు బిగ్గరగా అరవడంతో కళాశాల యాజమాన్యం వచ్చి తలుపు పగులగొట్టి లోనికి వెళ్లారు. సమాచారం తెలుసుకున్న డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి, సిఐ మహేశ్వర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్‌పి తెలిపారు. ఇదిలా వుండగా కీర్తి తల్లిదండ్రులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు వుండగా వీరిలో కీర్తి పెద్దకుమార్తె. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి వుంది.

# ఫొగట్ అప్పీలుపై తీర్పు 16కు వాయిదా!

**ప్యారిస్, ఆగస్టు 13:** ప్యారిస్ ఒలింపిక్స్‌లో తనపై అనర్హత వేటు వేయడాన్ని సవాల్‌చేస్తూ రెజ్లర్ వినేశ్ ఫొగట్ వేసిన పిటిషన్‌పై తీర్పు మరోసారి వాయిదాపడింది. ఈ వ్యవహారంపై తీర్పును కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ (కాస్) ఈనెల 16కు వాయిదావేసింది. ఇప్పటికే వాదనలు విన్న కాస్ శుక్రవారం తీర్పు వెల్లడించాలని నిర్ణయించింది. వినేష్ వ్యవహారంపై కాస్ తీర్పువాయిదా పడటం ఇది మూడో సారి. ఈ తీర్పు భారత్‌కు అనుకూలంగా వస్తే వినేశ్‌కు రజతపతకం ఇవ్వాల్సి ఉంటుంది. ఒలింపిక్స్ 50కిలోల విభాగంలో అదిరే విజయాలతో ఫైనల్‌కు దూసుకెళ్లిన వినేశ్ 100 గ్రాముల బరువు ఎక్కువ ఉన్న కారణంగా స్వర్ణపోరులో తలపడేందుకు అనర్హురాలిగా ప్రకటించడం యావత్‌క్రీడా ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసింది.

## వారం - వర్జ్యం

తేది : 14-08-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
నవమి ఉ.10.24,
అనూరాధ మ.12.12,
వర్జ్యం సా.5.57-7.36,
దు.11.55-12.46,
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులు కొత్త హోదాలు పొందుతారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృషభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. వస్తు, వస్త్రా లభాలు.

**మిథునం:** ముఖ్యమైన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కర్కాటకం :** పనులలో పొరపాట్లు దొర్లినా కొంతవరకు సర్దుబాటు కాగలవు. సోదరుల కలయిక.

**సింహం:** సేవారంగాలలో పాల్గొంటారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కన్య :** కొత్త పెట్టుబడులకు అనుకూలమైన సమయం. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలుచేస్తారు. సన్నిహితులతో కొత్తపనులకు శ్రీకారంచుడతారు.

**వృశ్చికం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది.

**ధనుస్సు:** బాధ్యతలు నెరవేర్చి ప్రశంసలు అందుకుంటారు. ఆరోగ్యసమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**మకరం:** విమర్శించినవారే పొగడ్తలతో ముంచెత్తడం వారి ప్రత్యేకత. ప్రయాణాలు.

**కుంభం:** వృత్తి - వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. సేవాకార్యక్రమాలపై దృష్టిసారిస్తారు.

**మీనం :**ఎప్పుడో దూరమైన బంధువులు మళ్ళీ చేరువకాగలరు. సమస్యలు కొంతవరకు తీరుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఏలూరు నగరంలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

# ఏలూరులో హర్‌ఘర్ తిరంగా భారీ ర్యాలీ

**ఏలూరు, ఆగష్టు 13 ప్రభాతవార్త.** ప్రతి ఒక్కరు తమ ఇళ్ళపై జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ సమైక్యతను,సమగ్రత్తను దేశభక్తిని చాటిచెప్పాలని ప్రతి ఇంటిపైన మువ్వనెల జెండా రెపరెపలాడాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు.స్థానిక ఇండోర్ స్టేడియంలో మంగళవారం క్రీడలు,పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్‌ఘర్ తిరంగా ర్యాలీని ఆమె ప్రారంభించారు.తొలిత ప్రతిజ్ఞ చేయించారు.నగరంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్విహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనేది ఎందరో వీరుల త్యాగఫలం అన్నారు. ఆనాటి పోరాటాలను స్వాతంత్ర్య ఘట్టాలను వీరుల ప్రాణదానాన్ని ప్రతి ఒక్కరు స్ఫురణకు తెచ్చుకోవాలని ఆమె కోరారు. జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి డి.పుష్పమణి,ఆర్‌డీఓ ఖాజావళి, కె.బాబ్జి, ముక్కంటి, పట్టాభిరామయ్య, రామ్‌మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

125 అడుగుల భారీ జాతీయ జెండాను ర్యాలీలో ప్రదర్శించారు.

# సీమాంధ్ర మీదుగా సికింద్రాబాద్ -వేళాంగణిల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగష్టు 13 ప్రభాతవార్త** తమిళ నాడులోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన వేళాంగిణికి తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లే యాత్రికుల కోసం దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 27, 29 సెప్టెంబర్ 04, 07 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి వెళాంగిణి వెళ్లే నెంబర్07125 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఉదయం 8:25 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:30 గంటలకు వేళాంగణి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణం లో వెళాంగణి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07126 ప్రత్యేక ఎక్‌ప్రెస్ ఈ నెల 28, 30, సెప్టెంబర్ 05, 08 తేదీల్లో రాత్రి 10:45 గంటలకు వెళాంగణి నుంచి బయల్దేరి రెండో రోజు తెల్లవారు ఝామున 3:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మ ధ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంటలతో పాటు తమిళనాడులోని స్టేషన్లలో నిలుస్తాయి.

# ఆగిఉన్న లారీని ఢీ కొట్టిన కారు

## ప్రమాదంలో ఇద్దరు మృతి



**ఏలూరు, ఆగష్టు 13 ప్రభాతవార్త.** ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంలో సత్యనారాయణ పురం వద్ద మంగళవారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఇరువురి వ్యక్తులు మరణించగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. విజయవాడ నుండి దేవరపల్లి వెలుతున్న ఎపి31సిజెడ్2226 షిఫ్ట్ తెల్లకారు నారాయణ పురం వద్ద ఆగివున్న భారీ లారీని ఢీకొట్టింది.దొమ్మేటి నాగార్జున,మాగంటి సుబ్రహ్మణ్యం ఈ ప్రమాదంలో ఇరువురు అక్కడికక్కడే చనిపోయారు వారిలో ఒకరు యువకుడు కాగా మరొకరు మధ్యవయస్కుడు సంఘటన స్తలానికి చేరుకుని ఎస్ఐ స్వామి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.కారు ముందుభాగం నుజ్జునుజ్జయ్యింది.ఒకరు సీట్‌లోనే కన్ను మూసారు. నేషనల్ హైవేపై ఆగివున్న లారీలను ఢీకొని తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. మార్జిన్‌లో లారీని ఆపి డ్రైవర్లు ఇష్టానుసారం వెళ్ళిపోవడంతో రాత్రివేళ,తెల్లవారిజామున ఈ ప్రమాదాలు ఎక్కువుగా చోటుచేసు కుంటు న్నాయి. ఏలూరు,పశ్చిమ జిల్లాలో నాలుగైదు ప్రమాద సంఘటనలు జరగడం ప్రాణాలు కోల్పోవడం నమోదవుతున్నాయి.

# అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు కులాలను రెచ్చగొడతారా?

## - జోగి రమేష్‌పై మంత్రి అనగాని ఫైర్



సచివాలయంలో మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

**సచివాలయం,ఆగస్టు 13,ప్రభాతవార్త :** తన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు మాజీమంత్రి జోగి రమేష్ కులాలను రెచ్చగొట్టేలా మాట్లాడటం సరైంది కాదని రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్ అండ్‌స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.మంగళవారం అమరావతిలోని సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అగ్రిగోల్డ్ భూముల కుంభకోణంలో జోగి కుటుంబం పాత్రపై పూర్తి ఆధారాలు ఉన్నాయని చెప్పారు.దాదాపు 5కోట్ల రూపాయల ఆస్థిని జోగి కుటుంబం కాజేసిందని,దీనిపై బాధితుడు ఫిర్యాదు చేయడంతో ప్రారంభమైన విచారణలో జోగి కుటుంబం కుంభకోణానికి పాల్పడినట్లు తేలిందన్నారు.తన అవినీతి బయటపడడంతో ఏం చేయాలో అర్థంకాక జోగి రమేష్ కులాలను రెచ్చగొడుతున్నారన్నారు.తాను అధికారంలో ఉన్నప్పుడు 14ఏళ్ళ బాలుడు అమర్‌నాథ్ గౌడ్ చనిపోతే కులం కూడుపెడుతుందా అని అన్న వ్యక్తి జోగి రమేష్ అని,అదే రమేష్ కుటుంబం బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతికి చేసింది శూన్యమని చెప్పారు.బీసి సంఘాలేవి జోగి రమేష్‌కు మద్దతివ్వడం లేదన్నారు.అధికారంలో ఉన్నప్పుడు జోగి రమేష్ అహంకారంతో వీర్రవీగారని, చంద్రబాబు ఇంటిపై కత్తులు, కర్రలతో దాడి చేయడానికి ప్రయత్నించారని గుర్తుచేశారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించడం లేదని,జోగి రమేష్ కుటుంబం భూ అక్రమాలకు పాల్పడబట్టే వారిపై కేసు పెట్టామని చెప్పారు.ఈ వ్యవహారంలో అధికారులపై కూడా ఏసిబి కేసు పెట్టిందని చెప్పారు.జోగి రమేష్ భూ దాహానికి ఆయన కొడుకే బలయ్యాడని అన్నారు.ఇప్పటికీ జోగి రమేష్ బుద్ది మారలేదని మంత్రి అనగాని అన్నారు.మీకు పిల్లలున్నారు...మాకు అవకాశం వస్తుందన్నట్లు బెదిరింపులకు పాల్పడుతున్నారని, వైసీపీ నేతల వైఖరే అలాంటిదని,కానీ వారి బెదిరింపులకు ఎవ్వరూ భయపడేది లేదన్నారు.రెడ్ బుక్ రాజ్యాంగం అని జోగి రమేష్ మాట్లాడుతున్నారని,నిజంగా రెడ్‌బుక్ తెరిస్తే వైసీపీ నేతలు రాష్ట్రంలో తిరగగలరా అని ప్రశ్నించారు.తమ ప్రభుత్వం చట్ట ప్రకారమే పరిపాలన సాగిస్తుందని,ప్రతీకార రాజకీయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ ప్రోత్సహించరని అన్నారు. తమ ప్రభుత్వం తప్పుచేసిన వారిని ఖచ్చితంగా శిక్షిస్తుందని ,బాధితులకు అండగా నిలబడి న్యాయం చేస్తుందన్నారు.

# భక్త కన్నప్ప కంటి ఆసుపత్రి నిర్వహణ బాధ్యతలు ఇక జైభారత్ ఆసుపత్రికి

## - ఆశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి లోని శ్రీ శుకబ్రహ్మాశ్రమం సారథ్యంలో సుమారు 30 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న 'భక్త కన్నప్ప కంటి ఆసుపత్రి' నిర్వహణ బాధ్యతను ఇక మీదట సింహపురి వైద్యసేవా సమితి నిర్వహిస్తుందని ఆశ్రమ పీఠాధిపతి, నిర్వాహకులు విద్యాస్వరూపానందగిరి స్వామి వివరించారు. మంగళవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ 1994లో ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానందగిరి స్వామి నిరుపేదలకు కంటి చూపు అందించటానికి ఉచిత సేవలందించ టానికి, ఈ ప్రాంతంలోని నిరుపేదలకు సేవలందించుటకు పది పడకలతో 'భక్త కన్నప్ప కంటి ఆసుపత్రిని ' ప్రారంభించారన్నారు.ఈ ఆసుపత్రి అభివృద్ధికి నాటి నాయకులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి,శాంతారాంజెపవార్, శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ఆర్థిక సహాయం అందించుటకు కృషి చేసారన్నారు. శ్రీశుకబ్రహ్మాశ్రమం సారథ్యంలో నిర్వహిస్తున్న



భక్తకన్నప్ప కంటి ఆసుపత్రి

కన్నప్ప కంటి ఆసుపత్రి నిర్వహణ వ్యయం భారంగా మారిందన్నారు.అందుకే సామాజిక సేవలో పరుగులు తీస్తున్న 'జైభారత్ ఆసుపత్రుల'నిర్వాహకులకు అప్పగిస్తున్నట్లు స్వామి వివరించారు. సింహపురి వైద్యసేవా సమితి రాయల సీమలో అత్యాధునిక సదుపాయాలతో గిరిజన,దళితులకు ఉచిత సేవలందిస్తూ కంటి చూపు అవకాశం కల్పించుటకు కృషి చేస్తున్నారన్నారు. వారికి భక్తకన్నప్ప కంటి ఆసుపత్రి నిర్వహణ బాధ్యతను అప్పగిస్తున్నట్లు వివరించారు. వారు అన్ని రకాల కంటి ఆపరేషన్లతో పాటు లెన్స్ ఏర్పాటు, క్యాటరాక్ అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఒక నాడు ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానందగిరి స్వామి ప్రారంభించిన కంటి ఆసుపత్రి నేడు 150 పడకలకు పెరిగిందన్నారు. ఇప్పటికి సుమారు 25వేల మందికి కంటి చూపు అవకాశం కల్పించామన్నారు.నిరుపేదల మన్ననలను పొందుతున్న కన్నప్ప కంటి ఆసుపత్రి నిర్వహణబాధ్యత రోజు రో జుకు పెరిగిపోతుందని ఆపరేషన్ల ప్రీమియం అయ్యాయని వివరించారు.కాబట్టి అన్ని పరిస్థితులను పరిగణలోకి తీసుకున్న తరువాత మెరుగైన సేవల కోసం నిర్ణయం తీసుకున్నామన్నారు. దాదాపు చర్చలు పూర్తి అయ్యాయని విద్యాస్వరూపానందగిరి స్వామి వివరించారు.

# మీరేమైనా చేసుకోండి, జోగి రాజీవ్ అరెస్టుపై పేర్ని నాని ధ్వజం

**విజయవాడ.ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:**మాజీ మంత్రి వైసీపీనేత జోగి రమేశ్ కుమారుడు జోగి రాజీవ్‌ను మంగళవారం ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. రాజీవ్ అరెస్టును మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతల్ని అక్రమ అరెస్టులు చెయ్యడానికే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందా అంటూ ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులని నొక్కే పనితప్ప ప్రజలకి ఉపయోగపడేది ఒక్కటి చెయ్యలేదు. 60 రోజుల్లో ఒక్క పథకం అమలు చెయ్యకుండా కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని పేర్ని నాని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగ్రిగోల్డ్ ఆస్తులు అన్ని జప్తులో ఉన్నాయి. ప్రభుత్వం జీవోలు ఇచ్చింది. జోగి రమేష్ కుమారుడు కొనుగోలు చేసిన స్థలంకు సరిహద్దుల్లోకూడా అగ్రిగోల్డ్ ఆస్తులు లేవు. అగ్రిగోల్డ్ ఆస్తులకు జోగి రాజీవ్ కొనుగోలు చేసిన స్థలానికి సంబంధం లేదని పేర్ని నాని



అన్నారు. పేపర్ ప్రకటన ఇచ్చి కొనుగోలు చేశారు. పేపర్ ప్రకటన ఇచ్చి అమ్మారు. చట్ట ప్రకారమే భూమి లావాదేవీ జరిగింది. చట్ట వ్యతిరేకంగా ఏమీ జరగలేదు. రాజకీయంగా జోగి రమేష్ ను ఏమీ చెయ్యలేక ఇలాంటి అక్రమ కేసు పెట్టారంటూ పేర్ని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. 175 నియోజకవర్గాల్లో ఉన్న అందరినీ జైలులో పెట్టేయ్యండి. చంద్రబాబు నీకు చేతనైనది చేసుకో మా పోరాటాలు చేస్తూనే ఉంటాం. జోగి రమేష్ కు అమ్మిన వాళ్ళు ముద్దాయిలుగా లేరు. కొనుకున్న వాళ్ళు లేరు. జోగి రమేశ్ ఒక్కడినే ముద్దాయిగా చేర్చారు. అక్రమ అరెస్టుల వల్ల మీకు మానసిక ఆనందం తప్ప మరోకటి ఉండదు. చివరికి న్యాయం గెలుస్తుంది. ఈ వ్యవహారంలో జోగి రమేష్ కుటుంబం బాధితులుని పేర్ని నాని అన్నారు. వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ జోగి రమేష్ గొంతు నొక్కడానికి ఆయన కుమారుడిని అరెస్టు చేశారు. రాజీవ్ అరెస్టును వైసీపీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. 2022 నవంబర్ 22 తేదీన పేపర్ లో ప్రకటన ఇచ్చి భూములు కొనుగోలు చేశారు. స్థలం అమ్మె టప్పుడు ప్రకటన ఇచ్చి అమ్మకం జరిగింది. జోగి రమేష్ పై కేసు పెట్టడానికి లేకపోవడంతో కుమారుడిపై తప్పుడు కేసు పెట్టారు.

# వైద్య కళాశాలల్లో ఇడబ్ల్యూఎస్ కోటా సీట్ల కేటాయింపు జీవోపై హైకోర్టు స్టే

**విజయవాడ,ఆగస్టు13, ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య కళాశాలల్లో ఈడబ్ల్యూఎస్ కోటా సీట్ల కేటాయింపు జీవో నిలిపివేస్తూ ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జీవోను సవాల్ చేస్తూ మెడికల్ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. మెడికల్ సీట్ల పెంచి ఈడబ్ల్యూఎస్ కింద సీట్లు ఇవ్వాలని పిటిషనర్ తరపు న్యాయవాది వై.ఠాకూర్ యాదవ్ వాదించారు. ప్రైవేటు కళాశాలల్లో సీట్లు పెంచకుండానే ఈడబ్ల్యూఎస్ కింద సీట్లు ఇవ్వాలని ప్రభుత్వం జీవో జారీ చేసిందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. సీట్లు పెంచకుండా ఈడబ్ల్యూఎస్ కోటా కింద సీట్లు కేటాయిస్తే ఓపెన్ కేటగిరీ విద్యార్థులు నష్టపోతారని వివరించారు. తక్షణమే ఈ జీవోను నిలుపుదల చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పిటిషనర్ వాదనతో ఏకీభవించిన కోర్టు జీవోను నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.తదుపరి విచారణను న్యాయస్థానం ఆరు వారాలకు వాయిదా వేసింది.

# విద్యార్థుల్లో స్వాతంత్ర్య సామాజిక స్పృహ కల్పించాలి

## - స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్‌పిఎఫ్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 13 ప్రభాతవార్త** భారత స్వాతంత్ర్య సంగ్రామానికి సంబంధించి విధుల్లో యువతలో అవగాహన కార్యక్రమాలను చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ టి.మురళీ కృష్ణ అన్నారు. భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గుంతకల్లు రైల్వే రక్షక దళం డిఎస్‌సి మురళీకృష్ణ ఆధ్వర్యంలో వంద మంది ఆర్‌పిఎఫ్ సిబ్బంది చిప్పగిరి నుంచి



బంటనహాళ్ రైల్వే స్టేషన్ వరకు దాదాపు పది కిలోమీటర్ల మేర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మార్గ మధ్యంలోని గ్రామాలలో ఆయన జాతీయ ఉ ద్యమానికి భారత స్వాతంత్ర్య, పోరాటానికి, దేశశక్తి ప ఎంపుదల, పటిష్టతలకు సంబంధించిన అంశాలను, జ్ఞాపకాలను, సాధికారత ప్రభావితమయ్యే అంశాలను విపులంగా వివరించారు. గ్రామాల్లో దేశభక్తికి సంబంధించిన నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది ఆయా గ్రామాల్లో స్థానిక ప్రజలు విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 19న ఆన్‌లైన్‌లో నవంబర్ నెల ఆర్జిత సేవా టిక్కెట్లు

**తిరుమల,ఆగస్ట్ 13పభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా,వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. రానున్న నవంబర్‌నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన ఆన్‌లైన్‌విధానంలో భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పిస్తున్నారు. 19వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు విడుదల చేస్తే 21వతేదీ ఉదయం 10గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 23వతేదీ మధ్యాహ్నం 12గంటలలోపు సొమ్ముచెల్లించి టిక్కెట్లు మంజూరవుతాయి. నవంబర్ 9న జరిగే పుష్పయాగం టిక్కెట్లను 22వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవా టిక్కెట్లను మధ్యాహ్నం 3గంటలకు విడుదలవుతాయి. 23వతేదీ అంగప్రదక్షణ టోకెన్లు ఉదయం 10గంటలకు , శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు కోటా రోజుకు 500 లెక్కన ఉదయం 23న 11గంటలకు విడుదల చేస్తారు. వృద్ధులు దివ్యాంగులు దర్శన కోటా ఆగస్ట్ 23న మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటా 24న ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. 27న శ్రీవారి సేవ కోటా విడుదలవుతుంది.

# తిరుమల సమాచారం

## శ్రీవారి పవిత్రోత్సవాలకు నేడు అంకురార్పణ


### - రేపటి నుండి మూడురోజులు ఉత్సవాలు

**తిరుమల,ఆగస్ట్ 13ప్రభాతవార్తప్రతినిధి:** వైష్ణవ సాంప్రదాయం ప్రకారం జాతశౌచం, మృతశౌచం వంటి సమయాల్లో తెలిసీతెలియకో భక్తులు, ఆలయ సిబ్బందిచేత కలిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం వాటిల్లకుండా జరిపించే పవిత్రోత్సవాలకు నేడు(బుధవారం) రాత్రికి అంకురార్పణ జరగనుంది. కలియుగదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామికి 15వతేదీ (రేపటి)నుండి 17వరకు మూడురోజులు పవిత్రోత్సవాలు అత్యంత శాస్రోక్తంగా జరిపిస్తారు. శ్రీవారి ఆలయంలోని సంపంగిప్రాకారంలో కల్యాణోత్సవ మండపంలో మూడురోజులు జరిగే పవిత్రోత్సవాల కారణంగా ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు రద్దుయ్యాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాలలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రో



త్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాల్లో శ్రీదేవిభూదేవిసమేల మలయప్పస్వామికి 15న పవిత్ర ప్రతిష్ట, 16న పవిత్ర సమర్పణ, 17న పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయి. ఆలయంలో 15నుండి 17వరకు తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దయ్యాయి.

## ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.51లక్షలు విరాళం



**తిరుమల,ఆగస్ట్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా అక్షయ పాత్రలా అన్నప్రసాదాలు అందిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాతలు విరాళాలి స్తున్నారు. తాజాగా తెలంగాణారాష్ట్రం హైదరాబాద్‌లోని పునర్జన్ ఆయుర్వేద ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన బొమ్ము వెంకటేశ్వరరెడ్డి టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 51,09,116రూపాయలు చెక్కును విరాళంగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

## తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి

### తెలంగాణ ఎమ్మెల్యే మేఘారెడ్డి

**తిరుమల,ఆగస్ట్ 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మంగళవారం ఉదయం తెలంగాణా ఎమ్మెల్యే మేఘారెడ్డి కుటుంబం దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## పుష్కరిణి మరమ్మతులు వేగవంతం

### - సెప్టెంబర్ 1నుండి పుష్కరిణి హారతి పునరుద్ధరణ

**తిరుమల,ఆగస్ట్ 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో దేవదేవుని ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న పవిత్రపుష్కరిణి బ్రహ్మోత్సవాలకు ముందు జోరుగా సాగుతున్నాయి. పుష్కరిణిని నెలరోజులు మూసివేసి మరమ్మతులు, శుద్ధి పనులు చేపడుతున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది ఏడుకొండల స్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులు పాటు పుష్కరిణి మూసివేసి నీటిని పూర్తిగా తొలగిస్తారు. పుష్కరిణిలోపల ఉన్న పైపులైన్ల మరమ్మతులు, పుష్కరిణి సివిల్ పనులు చేపడతారు. ఈ ఏడాది అక్టోబర్‌లో వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలు కానున్నాయి. అంతకంటే ముందే పుష్కరిణి మరమ్మతులు, శుద్ధి చేసే పనులు చేపట్టేలా టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్ విభాగం అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో ఆగస్టు 1వతేదీ నుండి 31వతేదీ వరకునెలరోజుల పాటుపూర్తిగా స్వామివారి పుష్కరిణి మూసివేశారు. నెల రోజులు పుష్కరిణి హారతి ఉండదు. భక్తులను కూడా అనుమతించరు. భక్తులకు స్నానాల కోసం వరాహస్వామి ఆలయం సమీపంలోనే స్నానఘట్టాలు,నీటికొళాయిలు ఏర్పాటు చేయడంతో సాఫీగా భక్తులు స్నానాలా చరిస్తున్నారు. కొన్నివేల పుణ్యతీర్థాలు కలిసే గోవిందుని పుష్కరిణిలో సాదారణంగా నీరు నిల్వవుండే అవకాశం లేదు. పుష్కరిణిలో నీటిని ప్రతిరోజూ నిరంతరాయంగా శుద్ధిచేసి తిరిగి వినియోగించేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులో ఉంది. నిరంతరాయంగా కొంత శాతం నీటిని శుద్ధిచేసి తిరిగి వినియోగిస్తారు. నెలరోజులు పుష్కరిణిలో నీటిని తొలగించి చిన్నచిన్న మరమ్మతులను పూర్తిచేస్తారు. పుష్కరిణి మరమ్మతుల్లో భాగంగా మొదటి పదిరోజులు నీటిని తొలగించారు. పదిరోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే చేపట్టేందుకు సిద్ధ మయ్యారు. చివరి పదిరోజులు పుష్కరిణిలో నీటిని నింపిపూర్తిగా సిద్దం చేస్తారు. పుష్కరిణిలో నీటి పిహెచ్ విలువ 7 ఉండేలా చూస్తారు.

## బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సాఫీగా వాహనాల పార్కింగ్

**తిరుమల,ఆగస్ట్ 13 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకు శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం కోసం లక్షమందివరకు భక్తులు వస్తున్నారు.వీరిలో 30శాతంమంది భక్తులు తమతమ వాహనాల్లో, అద్దె ట్యాక్సీ ల్లో తిరుమలకు చేరుకుంటున్నారు. ఇలా చేరుకున్న వాహనాలకు సాధారణ రోజుల్లోనే పార్కింగ్ సౌకర్యం లేక అవస్థలు పడుతుంటారు.మరీ వారాంతం, శెలవురోజుల్లో ఈరద్దీ మరింతగా పెరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
వేలం ప్రకటన
సంఖ్య: 1684/2010/ఎ3, తేది: 08.08.2024
శ్రీకాకుళం అటవీ డివిజన్‌లో జప్తుచేసి, ప్రభుత్వపరం చేసిన వాహనములు బహిరంగంగా వేలం వేయబడును. వేలంనకు ఉంచబడిన వాహనములు: 1) AP31 TV 5714 మారుతి సుజికి 2) KA21B 1144 లారీ అశోక్ లైలాండ్, వేలం వేయు స్థలం: జిల్లా అటవీ శాఖాధికారి, శ్రీకాకుళం వారి కార్యాలయము, డే అండ్ నైట్ జంక్షన్, శ్రీకాకుళం, వేలం తేది/సమయం (ఉ.11.00 గం.) మొదటి అమ్మకం: 22.08.2024, రెండవ అమ్మకం: 30.08.2024, 3వ అమ్మకం: 06.09.2024.
సం/- జిల్లా అటవీ శాఖాధికారి, శ్రీకాకుళం
DIPR.No.13870/CL/Advt/1/1/2022-23, తేది: 13.08.2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
టెండర్ నిట్ నెం.3/DB/EE/R&B/SKL/2024-25, తేది: 08.08.2024
ర.భ. శాఖ, శ్రీకాకుళం డివిజన్ కార్యాలయం పరిధిలో గల ఆముదాలవలస ఉప కార్యాలయము పరిధిలో పొందూరు కోర్టు బిల్డింగ్ సంబంధించిన డిపిఆర్ పనులు చేయుటకు సుమారు రూ.4.11 లక్షల విలువ గల పనికి అర్హత గల సివిల్ కాంట్రాక్టర్స్ నుండి టెండర్లు tender.apeprocurement.gov.in ద్వారా కోరడమైనది. ఫోన్: 9440818048.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, డివిజన్ కార్యాలయము, శ్రీకాకుళం
DIPR.No.13873/CL/Advt/1/1/2022-23, తేది: 13.08.2024

VIZIANAGARAM MUNICIPAL CORPORATION
e-Proc.NIT No.756/05/E/TO/2024-25, Dt.09-08-2024
Various maintenance works, Works, Consultancy, O&M etc., Aprox. Est. Rs. 512 Lakhs,
For details : www.apeprocurement.gov.in

| | |
|---|---|
| Download start date & time | 14-08-2024 from 10.30 A.M. |
| Bid Submission Closing date & time | 28-08-2024 upto 11.00 A.M. |

COMMISSIONER

14-8Pg6exHMNWJQE.qxd:14-8Pg6exHMNWJQE.qxd 1/1/02 6:31 AM Page 1



# పవిత్ర సంగమం వద్ద కృష్ణమ్మకు హారతులు పునరుద్ధరిస్తాం

## రాష్ట్ర మంత్రుల బృందం వెల్లడి



అధికారులకు సూచనలిస్తున్న రాష్ట్ర మంత్రులు


**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 13, ప్రభాత'వార్త' :** పవిత్ర కృష్ణ, గోదావరి నదీమతల్లుల పవిత్ర సంగమ ప్రదేశంలో తిరిగి నవహారతులు కార్యక్రమాన్ని పునరుద్దరిస్తున్నట్లు రాష్ట్ర మంత్రులు ఆనంరామనారాయణ, పార్ధసారధి, పొంగూరు నారాయణలు వెల్లడించారు. మంగళవారం సంగమ ప్రాంతంతో పాటు శ్రీ దుర్గమ్మ వారి ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులనడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 ఎకరాల భూమిని పవిత్ర సంగమం వద్ద సేకరించి ఆలయ నిర్మానం చేస్తామన్నారు. 35 నుండి 45 రోజుల్లోపల ప్రతిష్టాత్మకంగా నవహారతుల కార్యక్రమాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రులు వెల్లడించారు. ఈ మేరకు సంగమ ప్రదేశానికి వచ్చే రోడ్డును అభివృద్ది చేయాలని వారు అధికారులను ఆదేశించారు. ఈ హారతుల కార్యక్రమానికి రు.11లక్షల వరకు ఖర్చవుతుందని దాతల సహాకరం కూడా తీసుకుంటామన్నారు. మరోమారు కమిటీ సభ్యులు సమావేశమై పక్కా ప్రణాళికలు సిద్దం చేస్తామన్నారు. పవిత్ర సంగమ ప్రాంతం ఆధ్యాత్మికంగా, పర్యా టకంగా అభివృద్ది చేయడానికి సిఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు పలు శాఖల సహాకరం తీసుకుంటున్నామన్నారు. ప్రధానంగా సిఆర్‌డిఏ నుండి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటునట్లు మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఇతర శాఖలు వారి బడ్జెట్లలో నిధులు కేటాయించి ఈ ప్రాంతాన్ని సరా ్వంగ సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు భక్తులకు, పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కృష్ణమ్మవారికి ఇచ్చే హారతులతో రాష్ట్ర సస్యశ్యామలంగా వుంటుందన్నారు. హారతులు జరిగే ప్రాంతానికి కృష్ణానదికి అవతల లంకభూములను సేకరించి పర్యాటక ప్రదేశంగా రూపొందిస్తామన్నారు. పవిత్ర సంగమం నుండి ప్రకాశం బ్యారేజ్ వరకు బోట్‌షికారు, స్పీడ్‌బోట్‌ఏర్పాట్లు చేస్తామన్నారు. అనంతరం మంత్రులు దురాఘాట్ వద్ద కేశఖండనశాల విస్తరణకు పక్కనే వున్న మునిసిపల్ వాటర్‌ట్యాంక్ వద్ద వున్న ప్రదేశంపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఇ కెఎస్ రామారావు, ఇంజనీరింగ్ ఇఇలు మంత్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ కమీషనర్ సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ నిదిమీనా, తిరువూరు ఆర్‌డిఓ మాధవి, దేవదాయ శాఖ రీజనల్ జాయింట్ కమీషనర్ చంద్రశేఖర్ అజాద్, ఇరిగేషన్ ఇఇ కృష్ణారావు, కొండపల్లి మున్సిపల్ కమీషనర్ బి రమ్యకీర్తన, డిసిపి వెస్ట్ హరికృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



స్వర్ణతాపడం పనులకు విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

**- స్వర్ణతాపడం పనులకు విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు హైదరాబాద్‌కు చెందిన గీత రు.1,01,116ల విరాళాన్ని మంగళవారం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.

# అన్న క్యాంటీన్ల నిర్వహాణకు రూ.కోటి భూరి విరాళం



అన్న క్యాంటీన్లు నిర్వాహణకు రూ.కోటి భూరి విరాళం అందిస్తున్న శ్రీలక్ష్మీ వెంకటేశ్వర డెవలపర్స్ సంస్థ అధినేత పెనుమత్స శ్రీనివాసరాజు

**విజయవాడ.ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈ నెల 15 నుంచి రాష్ట్ర ప్రభుత్వం పునఃప్రారంభిస్తున్న అన్న క్యాంటీన్లు నిర్వహణకు శ్రీలక్ష్మీ వెంకటేశ్వర డెవలపర్స్ సంస్థ రూ.1కోటిని విరాళం అందించింది. విజయవాడకు చెందిన ఈ సంస్ద అధినేత పెనుమత్స శ్రీనివాసరాజు సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిగారిని కలిసి రూ.1కోటి చెక్కును అందించారు.

రాబోయే ఐదేళ్ళపాటు అన్న క్యాంటీన్‌కు రూ.కోటి విరాళం అందిస్తానని శ్రీనివాసరాజు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాసరాజను సీఎం చంద్రబాబు అభినందించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఔత్సాహికులు, ఎన్‌ఆర్‌ఐలు సహకరించాలని కోరారు. పురపాలక శాఖా మంత్రి పి.నారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబును కలుసుకున్న ప్రజ్వల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ సునీతా కృష్ణన్



**విజయవాడ.ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ సామాజిక కార్యకర్త,ప్రజ్వల ఫౌండేషన్ వ్యవస్దాపకురాలు డాక్టర్ సునీతా కృష్ణన్ మంగళవారం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసారు.సైబర్ ఆధారిత మానవ అక్రమ రవాణపై డాక్టర్ సునీత కృష్ణన్ సామాజిక ఉద్యమం నిర్వహిస్తున్నారు.ఇటీవల ఆమె చంద్రబాబు నాయుడును కలవాలని ఆసక్తిని ఎక్స్ వేదికగా వ్యక్తం చేసారు.అందుకు ఆయన స్పందించి ఆమెకు నేడుగా అపాయింట్‌మెంట్ ఖరారు చేసారు.నేడు చంద్రబాబును ఆమె కలుసుకున్నారు,ఆయనకు సునీతా కృష్ణన్" ఐ యామ్ వాట్ ఐ యామ్"ను మీకు అందించడం నాకు లభించిన గౌరవంగా భావిస్తాను. మీ విలువైన సమయాన్ని నా కోసం కేటాయించిందనందుకు ధన్యవాదాలని ఆమె ఆయనతో వ్యాఖ్యానించారు.ఈ విషయాన్ని డాక్టర్ సునీతా కృష్ణన్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.లైంగిక నేరాగాళ్ళ వివరాలు,ఆ తరహా నేరాలు అరికట్టడానికి అవసరమైన సమాచారాన్ని సీఎం చంద్రబాబుకు తాము అందించామన్నారు. ఇందుకు సీఎం చంద్రబాబు పూర్తి స్దాయిలో స్పందించారన్నారు.ఆమె ట్వీట్ పట్ల చంద్రబాబు సోషల్‌మీడియా వేదికగా స్పందించారు,.సునీతా కృష్ణన్‌గారు.మీ ఆలోచనలను పంచుకున్నందెకు కృతజ్ఞతలు, ఏ విధమైన సహాయ సహాకారాలతో ముందుకు పోవాలన్న దానిపై ఆలోచిస్తున్నామన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల నిర్వహణ

## - రాష్ట్రరవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి - పారదర్శకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తాం: కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నెలకొన్న భూమి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిచేందుకప రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుందని రాష్ట్ర రవాణా క్రీడల శాఖామంత్రి, జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, అధికారులు, రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా మంత్రి అధ్యక్షతన రెవెన్యూ సదస్సుల నిర్వహణపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మంత్రి మాట్లాడుతూ మన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ 5 సంవత్సరాలలో చేయాల్సిన పని ఏదైనా ఉందంటే అది రైతు కంట్లో నీరు తుడిచే బాధ్యత ఆ బాధ్యతను నెరవేర్చడానికి ఇంత త్వరగా రెవెన్యూ సదస్సులు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడంఏపై సీఎంకు, రెవెన్యూ మంత్రికి మనందరి తరుపున ధన్యవాదాలు తెలియ జేస్తు న్నామన్నారు. భూములను మనకు చేరువ చేసే బాధ్యత రెవెన్యూ అధికారులదే అని రెవెన్యూ వ్యవస్థలో జరిగిన చిన్న చిన్న పొరపాట్ల వల్ల చాలా మంది రైతులు ఇబ్బందులు పడాల్సి వచ్చిందని సరైన పాసుపుస్తకాలు, వన్‌బి అడంగల్ తదితర వాటిపై ట్యాంపరింగ్ జరిగిందని రైతులు వస్తున్నారని సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.వంశ పారంపర్యంగా వస్తున్న భూమి మన పేరున లేకపోతే ఎంత నరకయాతన అనుభవిస్తామో మనందరికి తెలుసు కాబట్టి ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ పరంగా ఏవైతే భూ సమస్యలున్నాయో వాటిని పరిష్కరించే దిశగా ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆగస్టు 15న జిల్లా మంత్రి లాంచనంగా ప్రారంభించాలని ప్రభుత్వ ఆదేశాలున్నాయన్నారు. ఆయా మండలాల్లోని తహసీల్దార్లు, డీటీ, ఆర్‌ఐ, వీఆర్వో మండల సర్వేయరు గ్రామసర్వేయర్ ఫారెస్టు దేవాదాయ తదితర అధికారులు ఈ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులు పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించామని జేసీతో పాటు ముగ్గురుసబ్ కలెక్టర్లు స్పెషల్ అధికారులుగా నియమించడం జరుగుతుందన్నారు గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల షెడ్యూలు ముందుగానే ప్రకటిస్తామని తెలిపారు. భూమి సమస్యల పరిష్కారానికి వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై శాసనసభ్యులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తగు సూచనలు, సలహాలు అందించారు. ఈ సమావేశంలో జేసీ ఆదర్శ రాజేంద్రన్, డీఆర్వో సత్యనారాయణరావు, రైల్వేకోడూరు, రాజంపేట ఎమ్మెల్యేలు అరవ శ్రీధర్, ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్థానికత ఉన్న ఉద్యోగులను రిలీవ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా స్దానికత ఉన్న ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్తను తెలిపింది.వారందరిని ఇక్కడి విధుల నుంచి రిలీవ్ చేస్తూ ఏపీ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.,విభజన సమయంలో కేటాయించిన 122 మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులను స్వరాష్ర్టానికి పంపాలని ఈ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.తెలంగాణా అభ్యర్దనపై సానుకూల రీతిలో స్పందించిన ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.రిలీవ్ అయ్యే తెలంగాణా ఉద్యోగులు వారు తమ క్యాడర్ ర్యాంకుల్లోనే విధుల్లో చేరతారని వెల్లడించింది.వీరంతా ఏపీ రాష్ట్ర సచివాలయంలోను,ఆ పరిధిలోని హెచ్‌వోడీల్లో పనిచేస్తున్నారు.దాదాపు 10ఏళ్ళ వారంతా తమను రిలీవ్ చేసి తెలంగాణా పంపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల తెలంగాణా ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉన్నత విద్యారంగంలో సంస్కరణలకు సహకారం అందిస్తాం

## - మంత్రి లోకేష్‌ను కలిసిన సింగపూర్ వర్శిటీ ప్రొఫెసర్ బీవీఆర్ చౌదరి



**అమరావతి, ఆగస్టు 13:** ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగంలో మెరుగైన విద్యాప్రమాణాలు ,ర్యాంకింగ్స్ ,మెరుగుదల ,సంస్కరణల అమలుకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ ప్రొఫెసర్ బీవీఆర్ చౌదరి చెప్పారు. ఉండవల్లి నివాసంలో రాష్ట్ర విద్య ,ఐటి శాఖల మంత్రి నారాలోకేష్‌ను ప్రొఫెసర్ చౌదరి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట ్రంలోని యూనివర్శిటీల పనితీరు మెరుగుదలకు ఏపిలో ర్యాంకింగ్స్ మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయనతో చర్చించారు. రీసెర్చి ,ఇన్నోవేషన్స్‌లో వెనుకబడి ఉండటమే .ఏపిలో ర్యాంకింగ్స్ తగ్గుదలకు కారణమని,వీటిని మెరుగుపరిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ప్రొఫెసర్ చౌదరి పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ ఎక్స్ జర్ తేవడానికి అవసరమైన పాఠ్యాంశాల మార్పులు,ఇతర విధానాలను ఏపి వర్శిటీలతో పంచుకోవడానికి తాము సిద్దంగా ఉన్నామని అన్నారు. దీని ద్వారా జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో ఏపి యూనివర్శిటీలకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ యూనివర్శిటీలకు చెందిన విద్యారంగ నిపుణులు ,విద్యార్థులు తమ యూనివర్శిటీని సందర్శించి సింగపూర్‌లో అవలంభిస్తున్న పద్దతులను అధ్యయనం చేయాలని చౌదరి ఆహ్వానించారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ రాష్ట్రంలో యూనివర్శిటీ ర్యాంకింగ్ మెరుగుదలకు యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ సహాయ సహకారాలు తీసుకుంటామని చెప్పారు. ప్రొఫెసర్ చౌదరి నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్‌లో స్ట్రాటజిక్ ఇండియా అండ్ ఇనిషియేటివ్స్ విభాగానికి సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.

# ఫ్రీ హోల్డ్ పేరుతో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు: మంత్రి అనగాని

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఫ్రీహోల్డ్ పేరుతో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు ఉంటాయని ఒరిజనల్ అసైనీలకు లబ్ది చేకూర్చేందుకే లక్ష్యమని మంత్రి అనగాని తెలిపారు. ప్రభుత్వానికి చెందిన కొన్ని భూములను కూడా గత ప్రభుత్వం ఫ్రీ హోల్డ్ పెట్టేశారని రెవెన్యూ యంత్రాంగం గుర్తించినట్లు వెల్లడించారు. ఫ్రీ హోల్డులో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలపై రెవెన్యూ శాఖ లెక్కలు తీస్తోంది. రెవెన్యూ సదస్సుల్లో గత ప్రభుత్వ భూ బాగోతాలన్నీ బయటకు వస్తాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ అంటున్నారు. కొన్ని ప్రభుత్వ భూములను నిషేదిత జాబితా నుంచి ఫ్రీ హోల్డ్ చేశారని ప్రజా అవసరాలకు ఉంచిన ప్రభుత్వ భూములను ఫ్రీ హోల్డ్ చేసి రిజిస్ట్రేషన్లు చేశారని మంత్రి వెల్లడించారు. నిజమైన అసైనీలకు న్యాయం చేసేందుకే మూడు నెలల పాటు ఫ్రీ హోల్డ్ వ్యవహారంలో జరిగిన తప్పులన్నింటినీ సరిచేస్తామన్నారు. ఒరిజనల్ అసైనీలకు వందకు వంద శాతం పూర్తి న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఒరిజనల్ అసైనీలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు కుట్ర పూరితంగా ఎస్సీ ఎస్టీల అసైన్డ్ భూములను చౌకగా కొట్టేశారని ఆయన ఆరోపించారు. అసైన్డ్ చట్టానికి సవరణ వస్తుందని ముందే తెలుసుకొని వైసీపీ నేతలు ఒరిజనల్ అసైనీల నుంచి అతి తక్కువ ధరలకే భూములను కొనేశారని మంత్రి అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అనర్హులకు అసైన్డ్ భూములను ఫ్రీ హోల్డ్ చేశారన్నారు. రిజిస్టర్ అయిన అసైన్డ్ భూముల్లో కొన్ని నిబంధనలకు విరుద్ధంగా గిఫ్ట డీడ్లుగా చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని మంత్రి చెప్పారు. 20 ఏళ్ల పరిమితి దాటని భూములను కూడా ఫ్రీ హోల్డ్ చేసినట్లు సమాచారముందన్నారు.

# కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసిన రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ.ఆగస్టు13:**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఢిల్లీలో కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ప్రాంతీయ కార్యాలయాలు ఏపీలో ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో మైనింగ్ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రత్యేక మైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను ఏపీలో ఏర్పాటు చేయండి. ఆంధ్రప్రదేశ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో మైనింగ్ మినరల్ ప్రాసెసింగ్ ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టాలి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక గ్రానైట్ ప్రమోషన్ బోర్డును ఏర్పాటు చేయాలి. ఆర్‌ఐఎన్‌ఎల్‌కు క్యాప్టివ్ ఇనుప ముడి ఖనిజం, బొగ్గు గనులను తక్షణమే కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలి. క్రిటికల్ మినరల్ ప్రాసెసింగ్ పెట్టుబడుల్ని ఏపీ ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలి. ఆఫ్‌షోర్ మైనింగ్ వేలంలో పాల్గొనేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

# పదేళ్లలో కెసిఆర్ అప్పులే మిగిల్చారు

## బిఆర్ఎస్‌కు కాంగ్రెస్ కౌంటర్

**హైదరబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర రుణాన్ని పదింతలు పెంచింది. తెలంగాణ ప్రజలకు అప్పులు,కల్వకుంట్ల కుటుంబానికి ఆస్తులు పెంచిందని తెలంగాణ కాంగ్రెస్ "ఎక్స్"వేదికపై ట్వీట్ చేసింది. కేవలం ఎనిమిదినెలల రేవంత్‌పాలనలో చేసిన అప్పులు అని బిఆర్ఎస్‌పార్టీ చేసిన ట్వీట్‌కు కాంగ్రెస్ పార్టీ ప్రతిగా సమాధానం ఇచ్చింది. కెసిఆర్ గత పదేళ్ళలో తెలంగాణ ప్రజలకు అప్పులు,కల్వకుంట్ల వారసులకు ఆస్తులు పంచి పెట్టిందని విమర్శలు చేసింది.తెలంగాణ ఆవిర్భావం నాటికి 75,577కోట్లు అప్పులున్నాయని,అవి 2021-22 నాటికి అవి2.83 లక్షల కోట్లకు చేరాయని కేంద్రం తెలిపినట్లు పేర్కొంది. ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేషన్‌లు లక్షా 50వేల కోట్లు అప్పులు తీసుకొన్నాయని 12 బ్యాంకులనుంచి కార్పొరేషన్‌లు ప్రభుత్వరంగ సంస్థలు తీసుకున్న రుణాలు లక్షా 30వేల కోట్లని వివరించినట్లు 'ఎక్స్' వేదిక నుంచి తెలిపింది. అలాగే అక్టోబర్ నాటికి 4,33,817.6 కోట్ల అప్ప ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2014 నుంచి బిఆర్ఎస్ భారీగారుణంపెంచింది. తెలంగాణ ఏర్పాటునాటికి 72,658 కోట్ల రుణం 2024నాటికి 7.11 లక్షల కోట్లకు పెంచిందని కాంగ్రెస్ ఎక్స్‌వేదికపై నుంచి వ్యాఖ్యానించింది. రేవంత్ సర్కార్ ఎనిమిది నెలలలో చేసింది కేవలం 50వేల కోట్లు మాత్రమే అని బిఆర్ఎస్ ఆరోపించింది. ఇలాగే కాంగ్రెస్ చేస్తూపోతే ఐదేళ్ళలో 3.75లక్షల కోట్లరూపాయలు దాటుందని బిఆర్ఎస్‌పేర్కొంది. ఒక కొత్త ప్రాజెక్టు లేదు సంక్షేమం లేదు నిమిషానికి కాంగ్రెస్ పాలకులు అప్పులు చేస్తున్నారన్నారు.

# మహిళా భద్రత కోసం త్వరలో కమిటీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళల భద్రత కోసం త్వరలో స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. మంగళ వారం మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, మహిళా భద్రత విభాగం డిజి షిఖా గోయల్, డిఐజి రెమా రాజేశ్వరితో స్పెషల్ డ్రైవ్ విధివిధానాలపై చర్చించారు. స్వల్పకాలిక ప్రణిగళితో పాటు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్దం చేయాలని మంత్రి సూచించారు.

సొంత నివాసాల్లో, దగ్గరి మనుషుల నుంచి మహిలలకు వేదింపులు పెరగడం బాధకరం అన్నారు. బాధిత మహిళలు బహిరంగంగా మాట్లాడేలా ధైర్యం కల్పిస్తామన్నారు. సమాజంలో ఆలోచన మారే విధంగా ప్రణాళిక రూపొందిస్తామని వెల్లడించారు. విద్యా సంస్థలు, ఇతర సంస్థల్లో అవేర్‌నెస్ క్యాంపేయిన్‌లు చేపడతామన్నారు. మహిళా మంత్రులు, ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి కమిటీలు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలుచేస్తున్నామన్నారు. మహిళా భద్రత కోసం స్వయం సహాయక సంఘాల సహాయాన్ని తీసుకుంటామని వెల్లడించారు. మహిళా సంఘాల్లో 63లక్షల మంది సభ్యులు ఉన్నాయన్నారు.

మహిళా సంఘం సభ్యులతో గ్రామ స్థాయి నుంచి సోషల్ యాక్షన్ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళలను వేదించకుండా పురుషులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు.

మహిళలను గౌరవించడం,

నేరాలు జరిగినప్పుడు పడే శిక్షలపై చిన్నప్పటి నుంచే అవగాహన కల్పిం చాలని, ఇందుకోసం పాఠ్యాంశాల్లోనూ వీటిని చేర్చాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇదే అంశంపై మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు.

# ఉన్నత ప్రమాణాలతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతాం : సిఎం చంద్రబాబు నాయుడు



మానవ వనరులు,విద్యాశాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబునాయుడు, పక్కన మంత్రి నారా లోకేష్

**విజయవాడ.ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఉన్నత ప్రమాణాలతో రాష్ట్రంలో విద్యా వ్యవస్దను తీర్చిదిద్దుతామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోను అత్యంత నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. ఉన్నత విద్యాసంస్దల్లోను పలు సంస్కరణలను తీసుకుని వస్తామన్నారు. మంగళవారం సచివాలయంలో సీఎం చంద్ర బాబునాయుడు మానవవనరులు, విద్యశాఖలపై సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పడిపోయిన విధానాన్ని అధికారులు వివరిస్తుంటే ఎంతో ఆవేదనగా ఉందన్నారు.ఒక్క ఉపాధ్యాయ పోస్టు గత ప్రభుత్వంలో భర్తీ కాలేదన్నారు.అధికారుల నివేదికను బట్టి విద్యావ్యవస్దను వైకాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. త నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. డ్రాప్ అవుట్ సంఖ్య జీరోకు చేరాలి. జీఈఆర్ పెరగాలన్నది లక్ష్యం. బడి బయల పిల్లలను బడిలో చేర్పించాలి. కిట్ల పంపిణీలో 2,3 నెలల ఆలస్యం అయింది. సకాలంలో పంపిణీ చేయడంలో విఫలమైన సంబంధిత ఏజెన్సీని పక్కనబెట్టాలి. ఉన్నత విద్యాశాఖలో ఏపీఏఆర్ చేస్తే మన రెగ్యులర్ అకాడమిక్ స్కిల్స్ పై ఒక ఐడియా వస్తుంది. స్థానిక జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగుపరచాలి. రాష్ట్రంలో స్కిల్ డెవలప్ మెంట్, టెక్నికల్, యూనివర్సిటీలు, హయ్యన్ ఎడ్యుకేషన్ ఇంటర్మీడియట్, ఎలిమెంటరీ తదితర విద్యా సంస్థలు ఉన్నాయి. వీటిని భావితరాల భవిష్యత్ కేంద్రాలుగా తయారు చేయాలి. కాలాని కను గుణంగా కరికులమ్ మార్పు చెందాలి ఏపీ విద్యా వ్యవస్థ బెస్ట్ అనేలా విధానాలు ఉండాలి. అధికారులు ఎప్పటికప్పుడు లక్ష్యాలు నిర్దేశించుకొని సాధనకు కృషి చేయాలి. 6 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు పాఠశాలల్లో ఉండాలి. అంతకన్నా వయస్సు ఉన్న వాళ్లు అంగన్ వాడీల్లో ఉండాలి. ప్రస్తుతం పాఠశాలల్లో విజ్ఞాన విహార యాత్రలు లేవు, క్రీడలు లేవు విద్యావ్యవస్థ ధ్వంసం అయ్యింది. మళ్లీ విజ్ఞాన విహార యాత్రలు, క్రీడలు పాఠశాలల్లో ప్రవేశపెట్టాలి, ఒత్తిడిలేని విద్యను అభ్యసించాలి. ఆనందంగా పిల్లలు చదువుకోగలగాలి. గతంలో మా హయాంలో ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ప్రవేశపెట్టాం ఇంటరాక్టివ్ విద్యా విధానం తీసుకొచ్చాం. అయినప్పటికి మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రస్తుతం ఉన్న ఉత్తమ విద్యావిధానాలు అవలంభించాలి. ఆడియో, వీడియో, ఫీల్డ ఎడ్యుకేషన్ విధానం ఎలా ప్రవేశపెట్టాలి అన్న అంశం ఆలోచించాలి. విద్యార్థుల్లో స్కిల్స్ మరింత మెరుగుపరచాలి పాఠశాలల్లో ఎక్కడా ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, అవసరమైతే విద్యా వాలంటీర్లను నియమించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యా నాణ్యత దెబ్బతినకూడదు. ఎన్ని పోస్టులు ఖాళీ ఉన్నాయో అన్నింటికీ వాలంటీర్లను తీసుకోండి. పాఠశాలల్లో విజ్ఞాన, విహార యాత్రలు, క్రీడలు నిర్వహించాలి. పిల్లలు ఒత్తిడి లేకుండా ఆనందంగా చదువుకునే పరిస్థితి రావాలి అని సూచించారు. మొదట అందరూ పాఠశాలకు రావడం నేర్చుకుంటే ఆ తర్వాత ప్రభుత్వ బడులకు తీసుకురావడం ఎలా అనేది ఆలోచించొచ్చు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి ఎక్కడో చోట బడిలో ఉండాలి.కాంట్రాక్టర్లుకు ఏకరీతి దుస్తులను సరఫరా చేయలేకపోతే ఆ పరిమాణాన్ని మిగతా కాంట్రాక్టర్లుకు సమానంగా పంచాలి. ఆలస్యం కాకుండా చూడాలి. విద్యార్థులకు శాశ్వత అకడమిక్ నంబరు ఇచ్చేలా చూడాలి అని తెలిపారు.

ఈ సమావేశంలో మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పాఠశాల విద్యను ఏ విధంగా అస్తవ్యస్దం చేసిందో సీఎం చంద్రబాబుకు వివరించారు. 2014-2019 మధ్య ఉన్న ఉత్తమ విధానాలను ఆ ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు.అప్పటి పరిస్దితులను పూర్తిగా మార్చివేసిందన్నారు.పాఠశాల విద్య,ఉన్నత విద్యలో ప్రమాణాలను పెంచడానికి తీసుకుంటున్న చర్యలను మంత్రి లోకేష్ సమావేశంలో వివరించారు.నాడు,నేడు కార్యక్రమంతో గత ప్రభుత్వం ఆర్ధిక అరాచకానికి పాల్పడిందని విమర్శించారు.

## ఫేక్‌న్యూస్ ఫ్యాక్ట్ చెక్‌పై
# కేరళలో ఐదో తరగతి నుంచే పాఠ్యాంశాలు
### దేశంలోనే మొదటిసారిగా కేరళ ఐసిటి కార్యాచరణ



**తిరువనంతపురం, ఆగస్టు 13:** ఫేక్‌న్యూస్‌ను గుర్తించే ఫ్యాక్ట్ చెకింగ్ వ్యవస్థపై కేరళ ప్రభుత్వం ఇకనుంచి పాఠ్యాంశాలుగా చేరుస్తోంది చిన్నప్పటినుంచే విద్యార్థులకు ఫేక్‌న్యూస్ పట్ల అవగాహన పెంచేందుకు వీలుగా ఐసిటి టెక్స్ట్ బుక్స్‌లో ఐదునుంచి ఏడో తరగతి వరకూ విద్యార్థులకు ఈ పాఠ్యాంశం బోధిస్తారు. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో వస్తున్న బోగస్ న్యూస్‌ను వాస్తవ నిర్ధారణచేసి గుర్తించడం వంటి అంశాలు ఈబోధనాంశంలో ఉంటాయి. అంతకుముందు బ్రిటన్‌లోమాత్రమే ఈ వ్యవస్థనుఅ మలుచేసారు. 2022లో కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఒడ్ టెక్నాలజీ ఫర్ ఎడ్యుకేషన్( కెఐటిఇ)విభాగం సిఇఒ కె అన్వర్ సాదత్ ఈ అంశంపై శిక్షణ ఇచ్చే వ్యవస్థకు నియమితులయ్యారు. మొత్తం ఐదునుంచి పది తరగతుల్లో 19.72 లక్షల మంది విద్యార్థులకు వీటిపై శిక్షణ ఇచ్చారు. భారత్‌లోనే మొట్టమొదటిసారిగా తమ ప్రభుత్వం ఇప్పటి వరకూ 9.48 లక్షలమంది ప్రాథమికోన్నత విద్యా ర్థులు, 10.24 లక్షలమంది హైస్కూలు విద్యార్థులకు 5920 మంది ట్రైనర్లతో శిక్షణ ఇప్పించినట్లు సిఇఒ సాదత్ తెలిపారు. సత్యమేవ జయతే శీర్షికన ఇస్తున్న రెండున్నర గంటలపాటు శిక్షణ నాలుగు విభాగాలపైనే ఉంటుంది. నిత్యజీవితంలో ఇంటర్నెట్ వినియోగం, సోషల్ మీడియా తప్పొప్పులు, ఫేక్‌న్యూస్ వ్యాప్తిని ఎలా అరికట్టాలి అన్న అంశాలపై శిక్షణ ఇస్తారు. తప్పుడు సమాచారం, లోపభూయిష్ట సమాచారం అన్న అంశాలపై వారికి సోదాహరణంగా వివరణ ఇస్తారు. అలాగే అధీకృత సమాచార వ్యవస్థపైనా శిక్షణలో భాగంగాఇస్తారు. ఈ విభాగంలో ఇప్పటివరకూ జరిగిన అధ్యయనాలను కూడా విద్యార్థులకు బోధిస్తారు. సోషల్ మీడియాలో వస్తున్న సమాచారం వాస్తవాలు, ఖచ్చితత్వం, భాషాప్రయోగం వంటి వాటిపైనా విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. కొత్త ఐసిటి టెక్స్ట్‌బుక్స్‌లో బోగస్ న్యూస్ గుర్తించడం, విద్వేషపూరిత, హానికరమైన సమాచారం గుర్తించడం వంటివి ప్రధాన అంశాలుగా ఉంటాయి. సత్యమేవ జయతే అన్న శీర్షిక అర్థానికి అనుగుణంగానే బోధనాంశాలుంటాయని తేలింది. 6,8,9,10 తరగతుల పాఠ్యాంశాలను ఇప్పటికే రివైజ్‌చేసినట్లు ఐసిటి ప్రకటించింది. తాజాగా సోషల్‌మీడియా ఇతర విబాగాల్లో వస్తున్న కొత్త పోకడలను కూడా వీటిలో పొం దుపరిచారు. ఐదో తరగతినుంచే విద్యార్థులకు ఇంటర్నెట్ వినియోగం, కంప్యూటర్‌స్క్రీన్ నిర్వహణ తీరు తెన్నులపైనా పాఠ్యాంశాలు ఉన్నాయి. ఏడోతరగతి టెక్స్ట్‌బుక్‌లో తనిఖీ, గుర్తింపు అంశాల ప్రాధాన్యతను వివరిస్తూ పాఠాలున్నాయి. అవాస్తవ సమాచారం వ్యాప్తిచేయడం ఎలా నేరం కిందకు వస్తుందన్న అంశాన్ని కూడా ఇందులో బోధించారు. ఏడో తరగతి టెక్స్ట్‌బుక్‌పరంగా దేశంలోనే మొట్టమొదటిసారి కృత్రిమమేథపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు సిఇఒ సాదత్ వివరించారు.

## ఆరోగ్య సంరక్షణ వృత్తుల చట్టం అమలుకాకపోవడంపై సుప్రీం సీరియస్
### అక్టోబర్ 12 వరకు గడువిచ్చిన ధర్మాసనం



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ఆరోగ్య సంరక్షణ రంగానికి సంబంధించిన అనుబంధ వృత్తుల చట్టాన్ని అమలు చేయకపోవడంపై సుప్రీంకోర్టు మండిపడింది. అక్టోబరు 12వ తేదీకల్లా ఈ చట్టాన్ని అమలుచేయాలని ఆదేశించింది. దీనిని ధిక్కరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చింది. ఈ మేరకు కేంద్రం, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సిజెఐ జస్టిస్ డివై. చంద్రచూడ్, జస్టిస్ జెబిపార్డీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్ర సభ్యులుగా ఉన్న ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ఈ చట్టం అమలుపై రెండు వారాల్లోగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలకు చెందిన అన్ని రాష్ట్రాల కార్యదర్శులతో ఆన్‌లైన్ సమా వేశం నిర్వహించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖను ఆదేశించింది. జాతీయ వైద్య కమిషన్, భారత దంత వైద్యమండలి, ఇతర నియంత్రణ మండళ్ల పరిధికి వెలుపల ఉన్న ఆరోగ్య సంరక్షణ అనుబంధ వృత్తులకు సంబంధించి రాష్ట్ర స్థాయి మండళ్లను ఏర్పాటు చేయాలని 2021లో తీసుకొచ్చిన నేషనల్ కమిషన్ ఫర్ అలైడ్ అండ్ హెల్త్‌కేర్ ప్రొఫెషన్స్ చట్టం చెబుతోంది. మూడేళ్లయినా ఈ చట్టం అమలుకాకపోవడాన్ని ప్రశ్నిస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యానికి రెండువారాల్లో సమాధానం దాఖలు చేయాలని అదనపు సొలిసిటర్ జనరల్ విక్రమ్‌జిత్ బెనర్జీని ధర్మాసనం ఆదేశించింది.

## రూ.30వేల కోట్ల 100 వందేభారత్ రైళ్ల కొనుగోలు డీల్ రద్దు



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** దేశంలో వందేభారత్‌రైళ్లను మరింతగా ప్రవేశపెడతామని చెప్పిన నరేంద్ర మోడీ ఎన్డీయే ప్రభుత్వం తాజాగా 30 వేల కోట్ల విలువైన వంద వందేభారత్‌కోచ్‌ల కొనుగోళ్లను నిలిపివేసింది. ఆల్‌స్టామ్ ఇండియా కంపెనీకి ఈ భారీ డీల్ అప్పగించిన రైల్వేశాఖ ఈ ఒప్పందాన్ని రద్దుచేస్తున్నట్లు ప్రకటించింది. ఆల్‌స్టామ్ ఇండియా ఎండి ఒలివర్ లోయ్‌సన్ డీల్ రద్దయిన అంశాన్ని ధృవీకరించారు. భారతీయ రైల్వేలు తమకు ఇచ్చిన ఆర్డర్‌ను రద్దుచేసిందని చెప్పిన సిఇఒ భవిష్యత్తులో మరింత హంగులతో రూపొందిస్తామని చెప్పారు. కంపెనీ బిడ్డింగ్ ధరలు ఒక్కొక్క రైలుకు 150.9 కోట్లుగా కోట్ చేసింది.ఈ మొత్తం చాలా ఎక్కువగా ఉందని పేర్కొన్న రైల్వే శాఖ 140 కోట్లకు కుదించాలని కోరింది. అయితే ఆల్‌స్టామ్ ఇండియా ఈ డీల్‌ను మధ్యేమార్గంగా 145 కోట్లవద్ద ముగించాలని భావించింది. 30వేలకోట్ల టెండర్‌కు ఆల్‌స్టామ్ ఇండియా తక్కువ కోట్‌చేసిన సంస్థగా నిలిచింది. ఈ మొత్తంలోనే 100 వందేబారత్ కోచ్‌లను తయారుచేసింది. స్విస్ తయారీదారు స్టాడ్లర్ రైల్, హైదరాబాద్ కేంద్రంగా ఉన్న మేధా సెర్వోడ్రైవ్స్ ఇందుకోసం 170 కోట్లతో బిడ్ దాఖలుచేసింది. అంతకుముందు కాంట్రాక్టులో 200వందే బారత్ స్లీపర్ ట్రెయిన్ కోచ్‌లను ఒక్కొక్క ర్యాక్‌కు 120 కోట్లుగా కేటాయించి ఇచ్చినట్లు తేలింది. మరోవిడత జారీచేసే టెండర్లలో మరింత ఎక్కువ మంది బిడ్డర్లు పాల్గొనే అవకాశం ఉందని ప్రస్తుత బిడ్‌లో అయితే కేవలం ఇద్దరే పాల్గొన్నట్లు రైల్వేశాఖ చెపుతోంది. ఆర్ అండ్ డి సౌకర్యాలు కూడా బిడ్డర్ కంపెనీకి ఉండాలి. ప్రోటోటైప్ ఉత్పత్తి సామర్థ్యంతో ఉండాలి. బిడ్ గెలిచిన కాంట్రాక్టు సంస్థ రైలు సెట్లు పంపిణీచేసిన వెంటనే 13వేల కోట్లు అందుకుంటారు. మిగిలినమొత్తం 35యేళ్లపాటు మెయింటెనెన్స్ కోసం చెల్లిస్తారు.



## డేరా బాబాకు పెరోల్

**చండీఘర్, ఆగస్టు 13:** అత్యాచారం కేసులో ఖైదీగా ఉన్న గుర్మీత్ రామ్‌రహీమ్ సింగ్(డేరా బాబా)కు మంగళవారం 21 రోజుల పెరోల్ మంజూరు అయిందని, ఈ తాత్కాలిక పెరోల్ సమయంలో, ఉత్తరప్రదేశ్ బాఘ్‌పట్‌లో బర్నావాలోని తన ఆశ్రమానికి దేరాబాబా వెళ్తాడని అధికారవర్గాలు తెలిపాయి. తాత్కాలిక విడుదల కోసం దేరాబాబా చేసుకున్న అభ్యర్థనను ఆగస్టు 9న హైకోర్టు పరిశీలించింది. జూన్‌లో అత్యాచారం, హత్య కేసుల్లో నిందితుడైన దేరా బాబాకు పెరోల్ ఇవ్వడానికి న్యాయస్థానం తిరస్కరించింది. అనుమతి లేకుండా దేరాబాబాకు పెరోల్‌ను ఇవ్వద్దని హైకోర్టు హర్యానా ప్రభుత్వానికి స్పష్టం చేసింది. గతంలో దేరాబాబా, తన ఆశ్రమంలో ఇద్దరిపై అత్యాచారం చేసాడనే నేరంపై అరెస్టు అయి, హర్యానా రోహతక్ జిల్లాలోని సునారియా జైల్‌లో ఉన్నాడు. 2019లో దేరాబాబాతో సహా మరో ముగ్గురిని జర్నలిస్టు హత్యకేసులో దోషులుగా న్యాయస్థానం తేల్చిచెప్పింది. 2002లో ఆశ్రమ మాజీ మేనేజర్ రంజిత్‌సింగ్ హత్యకేసులో దోషులుగా ఉన్న దేరా బాబాతో సహా మరోనలుగురిని హైకోర్టు నిర్దోషులని తీర్పుచెప్పగా, ప్రత్యేక సిబిఐకోర్టు హత్యా నేరంపై వారికి యావజ్జీవ ఖైదును విధించింది. హత్యపూరిత కుట్రలో దోషులుగా తేల్చింది.

## బంగ్లాదేశ్ మాజీ పిఎం షేక్ హసీనాపై హత్య కేసు



**ఢాకా, ఆగస్టు 13:** కల్లోలిత బంగ్లాదేశ్‌లో ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే మరో కీలక పరిణామం చోటుచేసుకొంది. ప్రధాని పదవిని వీడి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనాపై హత్య కేసు నమోదైంది. ఆమెతోపాటు మరో ఆరుగురిపైనా ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ మేరకు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్‌ను నిప్పుల కుంపటిలా మార్చింది. ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందలమంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు ఆ సంఖ్య 550కి పేగా చేరుకుంది. ఈ క్రమంలోనే మొహమ్మద్‌పుర్‌లోని ఓ కిరాణ దుకాణ యజమాని అబుసయ్యద్ కూడా మరణించాడు. అతడి మరణానికి మాజీ ప్రధాని షేక్ హసీనానే కారణమని ఆరోపిస్తూ సయ్యద్ సంబంధికుల్లో ఒకరు ఆమెపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆమెతోపాటు మరో ఆరుగురిపైనా కేసు నమోదైంది. నిందితుల్లో అవామీ లీగ్ పార్టీ జనరల్ సెక్రటరీ ఒబైదుల్ క్వాదర్, మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్, మాజీ ఐజి అబ్దుల్లా అల్ మామున్ సహా మరికొందరు ఉన్నారు. కాగా.. రిజర్వేషన్లకు వీడ్కోలు పలికి ప్రతిభకు పట్టం కట్టాలంటూ విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. నిరసనలు హింసాత్మకంగా మారడంతో బంగ్లాదేశ్ అగ్నిగుండంలా మారింది. అవామీ లీగ్ నేతృత్వంలోనే ప్రభుత్వం కూలిపోయింది. దీంతో షేక్ హసీనా రాజీనామా చేసి దేశాన్ని వీడారు. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొం దుతున్నారు. ఈ క్రమంలోనే బంగ్లాలో సైన్యం తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆమె అక్కడున్నంత మాత్రాన భారత్‌తో తమ ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతినవని తాత్కాలిక ప్రభుత్వం పేర్కొంది. అయితే.. నోబెల్ గ్రహీత, బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణం తర్వాత హసీనాను ఉద్దేశిస్తూ దేశం నుంచి మాన్‌స్టర్ వెళ్లిపోయిందంటూ వ్యాఖ్యానించారు విద్యార్థి నాయకులు ప్రతిపాదించడంతో ప్రధాన న్యాయమూర్తిగా సయ్యద్ రెఫాత్ అహ్మద్‌ను నియమించారు.

## కోర్టుకెక్కిన 'ఫేక్ బాబా' వివాదం..
# పరువు నష్టం దావా వేసిన జ్యోతిర్మఠ్ శంకరాచార్య



**డెహ్రాడూన్, ఆగస్టు 13:** ఉత్తరాఖండ్‌లోని జ్యోతిర్మఠ్ పీఠాధిపతి శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద, శివానంద యోగ విద్యాపీఠం వ్యవస్థాపకులు స్వామి గోవిందానంద సరస్వతిల మధ్య వివాదం ముదిరింది. తనను దొంగ బాబాగా అభివర్ణించడాన్ని తప్పుపడుతూ అవిముక్తేశ్వరానంద ఢిల్లీ కోర్టులో గోవిందానందపై పరువునష్టం దావా వేశారు. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. 'ఇది మంచి పద్ధతి కాదు.. ఆయన కొంచెం ఆవేశానికి లోనై ఉంటారు. దీనిలో పరువు నష్టం ఉందని అనుకోము' అని న్యాయమూర్తి నవీన్ చావ్లా వ్యాఖ్యానించారు. 'మీరు సాధువు. ఈ విషయంపై ఎందుకు ఆందోళన చెందుతున్నారు. మీలాంటి వారు వీటిని పట్టించుకోకూడదు. ఇలాంటి వాటితో మిమ్మల్ని కించపర్చలేరు. సాధువులు తమ పనులతోనే గౌరవాన్ని పొందుతారు' అని న్యాయమూర్తి పేర్కొన్నారు. స్వామి గోవిందానంద తమ క్లయింట్‌ను 'దొంగ బాబా' అన్న విషయాన్ని అంతకుముందు అవిముక్తేశ్వరానంద న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. 'ప్రజలను అపహరిస్తున్నటుల, హిస్టరీ షీటర్ అని, రూ. 7,000 కోట్ల విలువైన బంగారాన్ని దొంగిలించినట్లు, సాధ్వీలతో సంబంధాలు పెట్టుకొన్నట్లు, పలు క్రిమినల్ కేసులు ఉన్నాయంటూ' గోవిందానంద ఆరోపించారని కౌన్సిల్ పేర్కొంది. దీనిపై స్పందించిన న్యాయ స్థానం ఈ దశలో ఆదేశాలు జారీ చేయడం సాధ్యం కాదని తెలిపింది. జులై 21వ తేదీన గోవిందనంద ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి.. అవిముక్తేశ్వరానందపై పలు ఆరోపణలు చేశారు. ఒక దశలో దొంగబాబా అని కూడా అన్నారు. వారణాసి న్యాయస్థానం ఆయనపై నాన్‌బెయిల బుల్ వారెంట్‌ను జారీ చేసిందన్నారు. మరోవైపు అవిముక్తేశ్వరానంద ఇటీవల కాలంలో కేదార్‌నాథ్ ఆలయంలో 225 కిలోల బంగారం మాయమైందని, అయోధ్య రామాలయంలో జరిగిన కార్యక్రమంలో లోపాలు ఉన్నాయని పలు ఆరోపణలు చేసి వార్తల్లో నిలిచారు. అప్పట్లో ఆయనను సినీనటి కంగనా రనౌత్ సహా పలువురు విమర్శించారు. వీరిలో గోవిందానంద సరస్వతి కూడా ఉన్నారు. శంకర భగవత్పాదులు నెలకొల్పిన నాలుగు పీఠాల్లో ఉత్తరాఖండ్‌లోని జ్యోతిర్మఠ్ ఒకటి.

## ఫేస్‌బుక్ ప్రకటనలతో రూ.3 కోట్లు నష్టం!
### పోలీసులను ఆశ్రయించిన బాధితులు



**లక్నో, ఆగస్టు 13:** టెక్నాలజీ పెరుగుతున్న వేగంగా.. మోసాలు కూడా పెరుగుతున్నాయి. అడ్డదారుల్లో డబ్బు సంపాదించుకునేవారు టెక్నాలజీని ఉపయోగించుకుని ప్రజలను మోసం చేస్తున్నారు. ఇప్పటికే సైబర్ దాడుల్లో కోట్ల కొద్దీ డబ్బు పోగొట్టుకున్న సంఘటనలు గతంలో చాలానే తెలుసుకున్నాం. అలాంటి మరో సంఘటన ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఉత్తర ప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లోని ఇందిరాపురం నివాసితులైన సబనిత, మృణాల్ మిశ్రా ఫేస్‌బుక్‌లో ఏకంగా రూ. 3.1 కోట్లు నష్టపోయారు. స్టాక్ ట్రేడింగ్‌లో పెట్టుబడి అంటూ ఈ దంపతులను మోసం చేసి.. సైబర్ నేరగాళ్లు జులై, ఆగస్టు మధ్య కాలంలో వివిధ బ్యాంకు ఖాతాలను బదలీ చేయించుకున్నారు. నిజానికి సబానితా మిశ్రా ఫేస్‌బుక్‌లో ఒక ప్రకటన చూసి దానిపైన క్లిక్ చేశారు. ఆ తర్వాత వ్యాపార సేవలను అందించడంలో ప్రసిద్ధి చెందిన ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫామ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్న వాట్సాప్ గ్రూప్‌లో ఆమెను యాడ్ చేశారు. గ్రూప్ అడ్మినిస్ట్రేటర్ రజత్ చోప్రా జిటిసి అనే పోటీలో పాల్గొనమని సభ్యులను ప్రోత్సహించారు.ఇన్వెస్ట్‌మెంట్ సలహా కోసం మొదట నెలవారీ సబ్‌స్క్రిప్షన్ రూ. 2,000 చెల్లించాలని.. ఆపై షేర్లు, ఐపిఒ ఇన్వెస్ట్‌మెంట్లకు కూడా బదలీ చేయాలని చెప్పారు. అప్పటికే వాట్సాప్ గ్రూప్‌లో ఇతరులు తమ పెట్టుబడులపై లాభాలు అందుకున్నట్లు వివరించారు.ఐపిఒ లావాదేవీల్లో ఒకదాని కోసం కంపెనీ తనకు రూ. 80 లక్షల అప్పుగా ఇచ్చిందని సబానితా మిశ్రా తెలిపారు. ఆమె తన ఖాతాను యాక్సెస్ చేయడానికి ప్రయత్నించినప్పుడు, ఆ డబ్బును తిరిగి చెల్లించాలని పేర్కొన్నారు. అలా చేయడానికి ఆమె తన తండ్రి ఫిక్స్‌డ్ డిపాజిట్ మొత్తాలను తనఖా పెట్టింది. ఆ తర్వాత ఒక అకౌంట్ యాక్సెస్ చేయగలిగింది. కంపెనీ యాప్‌లో ఆమె పెట్టుబడులు, లాభాల వివరాలను చెక్ చేసుకోగలిగింది. కానీ డబ్బును మాత్రం విత్‌డ్రా చేయలేకపోయింది. ఆ తర్వాత ఆమెకు అనుమానం వచ్చిన వాట్సాప్ నెంబర్ ద్వారా కాల్ చేసినప్పుడు అవన్నీ స్విచ్ ఆఫ్ వచ్చాయి. దీంతో చేసేదేమీ లేక పోలీసులను ఆశ్రయించారు.

# సెబీ ఆదాని వ్యవహారంపై 22న కాంగ్రెస్ దేశవ్యాప్త ఆందోళన



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ఆదాని వ్యవహారంలో హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ ఇపుడు దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఆదాని గ్రూప్‌కు అనుకూలంగా వ్యవహరించారని సెబి చీఫ్ మాధబిపూరి బుచ్ రాజీనామా చేయాలని, ఈ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీపార్టీ దర్యాప్తు జరిపించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్‌చేస్తోంది. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. అంతేకాకుండా రానున్న అసెంబ్లీ ఎన్నికలపైనా విస్తృత చర్చలు జరిపారు. సంస్థాగత వ్యవహారాల్లోను పార్టీ పటిష్టతను మరింతగా పెంచుకోవాలని ఆయన సూచించారు. సెబీ, ఆదాని గ్రూపులమధ్య ఉన్న సంబంధాలనుప్రజల్లోకి తీసుకెళ్లాలని, సమగ్ర దర్యాప్తుతోనే వీటిని వెలుగులోకి తీసుకురాగలమని ఖర్గే ఈ సందర్భంగా సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. మోడీప్రభుత్వం వెంటనే సెబీ ఛైర్‌పర్సన్ రాజీనామాను కోరాలని, అంతేకా కుండా ఆదాని సెబీ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటుచేసి విచారణ జరిపించాలని డిమాండ్‌చేసారు. సమావేశం తర్వాత సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జి వేణుగోపాల్ మాట్లాడుతూ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈనెల 22వ తేదీ ఆందోళన చేపడుతుందని, సెబి చీఫ్‌రాజీనామా చేయాలని, జెపిసి దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తూ ఈఆందోళన కొన సాగుతుందన్నారు. ఈనెల 10వ తేదీ హిం డెన్‌బర్గ్ రీసెర్చి ఒక నివేదికను విడుదలచేస్తూ సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పూరి బుచ్ ఆమె భర్త ధవల్ బుచ్‌లకు ఆదాని నిధుల బదలీ కుంభకోణంలో ప్రమేయం ఉందని, వారికి కొన్ని ఆదాని షెల్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టినట్లు హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసింది.

ఈ ఆరోపణలతో ఇపుడు ఎన్డీయే, ఇండియా బ్లాక్ పార్టీల మధ్య పెద్ద రాజకీయ పోరుకు బీజం వేసి నటయింది. సెబీ ఛీఫ్‌ను తొలగించి వెంటనే జెపిసి దర్యాప్తును జరిపించాలని ఇండియా కూటమి డిమాండ్‌చేస్తోంది.

## కోల్‌కతా డాక్టర్ హత్య కేసు
# సిబిఐ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశం
### మూడు వారాల్లో నివేదిక

**కోల్‌కత్తా, ఆగస్టు 13:** దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన కోల్‌కత్తా వైద్యురాలి అత్యాచారం, హత్య ఘటనలో కోల్‌కత్తాహైకోర్టు సంచలన నిర్ణయం ప్రకటించింది. ఈకేసును కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐకి బదలీచేసి మూడు వారాల్లోపు నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. పశ్చిమబెంగాల్‌లో సంచలనంగా మారిన కోల్‌కత్తా వైద్యురాలి హత్యాచారం కేసును ఇక ఎంతమాత్రం జాప్యం జరగకూడదని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ సందర్భంగా కోర్టు ఆసుపత్రి పరంగా అనేక లోపాలను ఎత్తి చూపించింది. 31 యేళ్ల డాక్టర్ మృతికి అసలు లోపాలు కూడా ఎక్కువ ఉన్నాయని ఆసుపత్రి యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమె దుస్తులు తొలగించిన దశలో కనిపించిందని, ఆమె శరీరం అంతా రక్తంతోను గాట్లతోను ఉన్నట్లు గుర్తించినా ఆసుపత్రి యాజమాన్యం అలక్ష్యం చేసిందని ఆరోపించింది. సాక్ష్యాలు తారుమారు కాకుండా ఉండాలంటే స్వతంత్ర దర్యాప్తు అవసరమని అందుకే సిబిఐకి దర్యాప్తు బాధ్యతలుఅప్పగిస్తున్నట్లు వెల్లడించింది. కోర్టు మాజీ ప్రిన్సిపాల్ డా.సందీప్‌గోష్‌పైనా అనేక చురకలు వేసింది.

ఇలాంటి హృదయవిదారక సంఘటనపై ఆయన సానుకూల ధృక్పథంతో లేరని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆయన్ను వెంటనే రిలీవ్‌చేసి శెలవుపై పంపించాలని కూడా ఆదేశం చింది. కోల్‌కత్తా నేషనల్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా వెళ్లినా ఘోష్‌ను వెంటనే రిలీవ్‌చేసి సెలవుపై పంపించాలని కోర్టు హుకుం జారీచేసింది. ఘోష్ రాజీనామాచేసిన వెంటనే మరో కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమించడంపై రాష్ట్రప్రభుత్వాన్ని నిలదీసింది. పాలకవర్గం బాధితుడితో కానీ, బాధితురాలి కుటుంబంతోకాని లేదని కోర్టు ధనుమాడింది. ఘటన జరిగిన ఐదురోజులు గడిచినాకూడా ఇప్పటివరకూ నిర్ధారణ లేదని, సాక్ష్యాలు ధ్వంసంచేసే అన్ని అవకాశాలున్నాయని కోర్టు సమర్థించింది. తక్షణమే ఈకేసును సిబిఐకి బదలీచేయడం సముచితమని కోర్టు అభిప్రాయపడింది. బాధితు రాలి ఒంటిపై తీవ్ర గాయాలు కనిపించాయి. పోస్టుమార్టం నివేదికలోస ంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆమె కళ్లు, నోరు ప్రైవేటు భాగాల నుంచి రక్తస్రావం జరిగింది. మెడ ఎముక ఫ్రాక్చర్ అయింది. ముఖంపై గోటితో రక్కిన గుర్తులున్నాయి. ఆమెపై లైంగికదాడి జరిగిందని తేలింది. ఆమె మృతదేహం సెమినార్ హాలులో కనిపించడం, ఆమె బట్టలు చిందరవందరగా శరీరం అంతా గాయాలు కనిపించిన తర్వాత ఆసుపత్రి పరిపాలన విభాగం స్పందించిన తీరుపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధితురాలి తల్లితండ్రులు స్వతంత్ర సంస్థతో దర్యాప్తు జరిపించాలన్న డిమాండ్‌తో ఏకీభవించింది. కెవి రాజేంద్రన్ కేసును ఈసందర్భంగా ఉదహా రించారు. ఈకేసులో కొన్ని గతంలోని అరుదైన కేసుల్లో న్యాయపరమైన పూర్తి దర్యాప్తును నిర్ధారించేందుకు తప్పనిసరిగా బదిలీచేసే అధికారం ఉపయోగించాలని సుప్రీంకోర్టు పేర్కొన్న తీర్పును హైకోర్టు ఉదహరించి సిబిఐకి కేసును బదలాయించింది.



## ట్రంప్ ఇంటర్వ్యూను 20కోట్ల మందిపైగా విన్నారు: ఎలాన్ మస్క్




ట్రంప్ ఇంటర్వ్యూ సమయంలో సామాజిక మాధ్యమంపై సైబర్ దాడి జరిగింది. ఈ విషయాన్ని ఎలాన్ మస్క్ స్వయంగా వెల్లడించారు. తమ మాధ్యమం పై భారీగ ఆడీడీఓఎస్ దాడి జరిగిందని ఆయన పోస్టు చేశారు. దీంతో ఈ కార్యక్రమం శ్రోతల సంఖ్య బాగా తగ్గిందన్నారు.

**వాషింగ్టన్,ఆగస్టు 13:** సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలనం సృష్టిస్తున్నారు.ఆయన పోస్టులకు ఇంటర్వ్యూలకు లక్షల సంఖ్యలో వీక్షకులు వస్తున్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎట్టకేలకు ఎక్స్‌లో పోస్టు పెట్టడం దాని యజమాని ఎలాన్ మస్క్‌కు ఇంటర్వ్యూ ఇవ్వడం సంచలనంగా మారింది. ఈ కార్యక్రమాన్ని ఏకంగా 200 మిలియన్లమందికి పైగా విన్నారు. దీనిపై మస్క్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు.ప్రధాన మీడియాను ఆయన తప్పు పట్టారు. వారు ట్రంప్ సంభాషను పట్టించుకోలేదని కానీ దీంతో అది ఇప్పుడు 200మిలియన్ల శ్రోతలను దాటేసే దశలో ఉందని పేర్కొన్నారు. వాస్తవానికి ట్రంప్‌తో చర్చాకార్యక్రమం సాంకేతిక కారణాలవల్ల 45 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ ఇంటర్వ్యూ కొనసాగుతుం డగానే ట్రంప్ ఎక్స్ హ్యాండిల్ 200 మిలియన్లకు పైగా ఇంప్రెషన్లను అందుకున్నట్లు ట్రెండింగ్ పాలిటిక్స్ సహయజమాని కొల్లిన్ రోగ్ పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్ నిన్నటి నుంచి ఎక్స్‌లో పోస్టు చేయడం మొదులు పెట్టారు. దాదాపు 14 గంటల క్రితం ఆయన పంచుకున్న వీడియో 39 మిలియన్ల వీక్షణలను సాధించింది.లక్షా64 మంది రీపోస్టు చేశారు. దీంతోపాటు నేను అధ్యక్షుడిగా ఉన్న నాటి కంటే ఇప్పుడు బాగున్నారా అంటూ చేసిన వ్యాఖ్యలు 29 మిలియన్ల మంది చూశారు.

## మనిషి కాదు మృగం!
# భార్యను తాడుతో బైక్‌కు కట్టి ఈడ్చుకెళ్లిన వైనం

**జైపూర్, ఆగస్టు 13:** భార్యపై అనుమానంతో కట్టుకున్న భార్యనే తన మోటారుబైక్‌కు తాడుతో కట్టి ఈడ్చుకెళ్లిన కరుడుగట్టి భర్త ఉదంతం నాగౌర్‌లో వెలుగుచూసింది. భార్య తన సోదరి వద్దకు వెళతానన్న వాగ్వాదంతో భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. వెళ్లేందుకు వీలులేదని భర్త స్పష్టం చేశాడు. వెళతానని భార్యభీష్మించుకొని కూర్చుంది.దీంతో ప్రేమ్‌రామ్‌కు కోపం వచ్చింది. భార్యపై కోపంగా ఉన్న ప్రేమ్‌రావ్..ఆమె కాళ్లు, చేతులను తాడుతో కట్టాడు. దీంతో మహిళా అచేనంగా మారింది. ఆ తాడును వీలర్‌కు కట్టాడు. సోదరి ఇంటికి వెళతావాఅంటూ కొన్ని రౌండ్లు తిప్పాడు.ఆ దారి రాళ్లతో ఉండడంతో గాయపడింది. పక్కనే ఉన్న జనం ఎవరు కలుగజేసుకోలేదు. సాయం చేయండి అని అరిచినా పట్టించుకోలేదు. వీడియో తీసేందుకు మాత్రం ఇంట్రెస్ట్ చూపించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో షేర్‌చేయడంతో వైరల్ అయ్యింది. పోలీసుల దృష్టికిరావడంతో ఆరా తీస్తే ఈ ఘటన నెలరోజుల క్రితం జరిగింది. బాధి తురాలు ఫిర్యాదు చేయకపోవడంతో వెలుగులోకి రాలేదు.బాధిత మహిళ భర్తతో విడిగా ఉంటున్నారు. ప్రస్తుతం బంధువుల ఇంట్లో తలదాచుకున్నారు. ఘటన గురించి ఇప్పటివరకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. మరోలా కేసును ఫైల్ చేసుకున్నారు. అతనికి గట్టిగా బుద్ధి చెప్పాలని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.



# సింహాద్రి నాథుడు ఆశీస్సులు సంతోష దాయకం

## ప్రముఖ సినీ హీరో విక్రమ్‌ను అప్పన్న జ్ఞాపికతో సత్కరించిన గంట్ల



విశాఖపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త

ప్రపంచలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి అత్యంత మహిమాన్వితులని ఆయనంటే స్వామి జ్ఞాపికను తనకు అందజేయడం ఎంతో సంతోషం కలిగిస్తుందని ప్రముఖ సినీ హీరో విక్రమ్ అన్నారు. తంగలాన్‌సినిమా ప్రమోషన్ కోసం విశాఖ వచ్చిన హీరో విక్రమ్ హీరోయిన్ మాళవికలను సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మర్యాదపూర్వకంగా కలుసుకుని వారికి జ్ఞాపికను అందజేశారు. ఆ వరాహ నారసింహస్వామి ఆశీస్సులతో తన సినిమా పూర్తిగా విజయవంతం కావాలని ఇందుకు అన్ని భాషల అభిమానులతో పాటు తనకు అత్యధికముగా అభిమానించే తెలుగు ప్రేక్షకుల ఆశీస్సులు కోరుకుంటున్నట్లు విక్రమ్ ఆకాంక్షించారు.

# 19న శ్రీఆంజనేయస్వామి వారి దేవాలయంలో మన్యుసూక్త హోమం

విశాఖపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త



స్థానిక మెయిన్‌రోడ్డు పూర్ణమార్కెట్ దరి వేంచేసిన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో ఈనెల 19న మన్యుసూక్తహోమం ఘనంగా నిర్వహించనున్నారు. శ్రావణమాసం పౌర్ణమినాడు ఉదయం 9గంటలకు నిర్వహించనున్నారు. నదరు హోమం ప్రతినెల పౌర్ణమి తిథినాడు ఈ హోమం జరుగుననీ వివరించారు. ఈ హోమం ఫలితం నరఘోష, శత్రుఘోష, బుణబాధ, గ్రహదోషా నివారణ, కార్యసిద్ధి కలుగునని దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇండస్ట్రియల్ సేఫ్టీ పర్స్పెక్టివ్ ప్రాసెస్ సేఫ్టీ మేనేజ్మెంట్ పై సదస్సు

మధురవాడ, ఆగస్టు 13, ప్రభాతవార్త



ప్రభుత్వ కెమికల్ కళాశాల లో డిప్లొమా ఇన్ కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు గాయత్రి కళాశాల అధ్యాపకులు డా. సివి నాగేశ్వరరావు చే ఇండస్ట్రియల్ సేఫ్టీ పర్స్పెక్టివ్ ప్రాసెస్ సేఫ్టీ మేనేజ్మెంట్ పై అనే అంశంపై ఉపన్యాసం ఇవ్వడమైంది. ఈసందర్భంగా పరిశ్రమల భద్రతా చట్టాల గురించి రసాయన మరియు ఇతర విభిన్న పరిశ్రమలలో సంభవించిన ప్రమాదాల గురించి వివరించడ మైనది. ఉద్యోగార్థులు విద్యార్థులకు ఉపన్యాసం ఎంతో ఉపయోగకరంగా ఈ కార్యక్రమంను కళాశాల ప్రిన్సిపాల్ డా. కేవీరమణ డా. సముద్రాల ప్రశాంతకుమార్, ప్లాస్టిక్ పాలిమర్స్ హెడ్ దొంతా దామోదర్, సీనియర్ లెక్చరర్ ఆయిల్ టెక్నాలజీ హెడ్ నల్లబోతుల నాగవెంకటకుమారి, బొమ్ము రామారావు నేయలు బదుగు స్థిత కాంట్రాక్ట్ లెక్చరర్ విద్యార్థుల సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# విశాఖలో సందడి చేసిన విక్రమ్

## తంగలాన్ సినిమా ప్రమోషన్ టూర్ - 15న చిత్రం విడుదల



విశాఖపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త

విశాఖలో సినీ నటుడు విక్రమ్ సందడి చేశారు. తంగలాన్ ప్రమోషన్‌లో భాగంగా హీరోయిన్ మాళవిక మోహనన్, నిర్మాత జ్ఞానవేల్ రాజాతో మంగళవారం నగరంలోని రాడిసన్ బ్లూలో మీడియా సమావేశం నిర్వహించారు.హీరో విక్రమ్ తంగలాన్‌లో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమయ్యారు ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ పాన్ ఇండియా సినిమానిని పా రంజిత్ తెరకెక్కించారు. నీలం ప్రొడక్షన్స్ స్టూడియో గ్రీన్ జియో స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించారు ఈనెల 15న విడుదల కానున్న నేపథ్యంలో ప్రచార పర్యాటన పరుగులు పెట్టిస్తోంది. చిత్ర బృందం ఈనెల లోనే చాల విశాఖ వచ్చారు. ఈసినిమాకు సంగీతం జి వి ప్రకాష్‌కుమార్ ఛాయాగ్రహణం, ఎ కిశోర్‌కుమార్ సమకూర్చారు. విక్రమ్ చాలా డిఫరెంట్ రోల్‌లో కనిపించనున్నారు. ఈసినిమా తమిళ్‌భాషల్లో విడుదల కానుంది. ఈసినిమా మాటింగ్ చెన్నై, హైదరాబాద్, మధురై కర్ణాటక సమా పలు లోకేషన్స్‌లో చిత్రీకరించారు. ఇతంగలాన్ సినిమాలో పార్వతి మాళవిక మోహనన్, పశుపతి నటిస్తున్నారు. జివి ప్రకాష్ సంగీతం సమకూర్చారు కోలార్‌గోల్డ్ ఫీల్డ్స్ నేపధ్యంలో పీరియాడికల్ ఫిక్షన్ కథాంశంతో ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ సంస్థ నిర్మించింది.

# సినీ దర్శకుల్లో మేటి దర్శకుడు ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి వేడుకలు

జగదాంబ, ఆగస్టు 13, ప్రభాతవార్త



ప్రపంచ సినీ దర్శకుల్లో మేటి దర్శకుడు హిచ్‌కాక్ 125వ జయంతి వేడుకలు మంగళవారం సాయంత్రం వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో విశాఖ ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు.తొలుత హిచ్‌కాక్ ఫోటోకు సరిపల్లికుమార్, భరణికానాలరావు, ఎస్.కె.మిశ్రో పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ 18,19 శతాబ్దంలో తనచిత్రాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం తేవన్నా మంచి సినిమాలు అందించారు. అందుకే ఆయనను మాస్టర్ ఆఫ్‌సస్పెన్స్ అని పిలుస్తారు. నాటి పెట్టుబడి దారి సమాజంలో రసాయనిక పరిశ్రమల వల్ల పర్యావరణకు పక్షులకు ఆపద కలగడంతో పక్షులు ప్రతిఘటించిన అంశాలను కళాత్మకంగా చూపారు. చివరగా చిత్రాన్ని సమీక్ష నిర్వహించారు. బి.చిన్నా రావు, హసుస్సేన్, చాట్లాబాబూరావురెడ్డి, ఎంవిపి గుప్త, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ముగిసిన నామినేషన్ల గడువు

విశాఖపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లాలో స్థానిక సంస్థల కోటా ఎమె మ్మెల్సీ ఉప ఎన్నికకు నామినేషన్ల గడువు మంగళవారంతో ముగిసింది.వైకాపా నుండి మాజీ మంత్రి బొత్ససత్యనారాయణ పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలుచేసారు. స్వతంత్ర అభ్యర్థిగా షేక్ సఫీఉల్లా నామినేషన్ దాఖలుచేసారు. కూటమి ఈ ఎన్నికలకు దూరంగా ఉంటున్నట్టు ప్రకటించారు. బుధవారం ఈ నామినేషన్లు పరిశీలన జరగనుంది.ఆగస్టు 16 వరకు ఉపసంహారించుకోవడానికి గడువు ఉంది.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమి దూరం

7వ పేజీ తరువాయి..

ప్రజా స్వామ్య విలువలు కాపాడడానికి కూటమి నిర్ణయం అందరం గౌరవిస్తున్నామన్నారు. విలువలు శాశ్వతంగాని, అధికారం శాశ్వతం కాదని గత వైసిపి ప్రభుత్వం విలువలను పక్కనపెట్టి రాజకీయాలు చేస్తూ గెలుపుకోసమే ప్రాకులాడారని ఆరోపించారు. పెద్దల సభ అంటే మేధావులంతా ఉంటారని అన్నారు.తాము గెలవాలనుకుంటే గెలవగలమని, కేవలం విలువల కోసమే పోటీ నుంచి తప్పుకుంటామని ఆయన స్పష్టం చేసారు. ప్రజల నుంచి తమకు అండ పుష్కలంగా ఉందని, రాజకీయాలకు తెరలేపకూడదని చట్టసభల్లో కనీసం వైసిపికి ప్రతిపక్షం హోదా కూడా లేనిపరిస్థితి ఏర్పడిందని ఆయన చెప్పారు. హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి స్వచ్ఛందంగా పోటీ నుండి విరమించుకుంటుందని ఆమె తెలిపారు. ఇదే ఎంపిటిసి ఎన్నికల్లో నోటిఫికేషన్ వచ్చిన తర్వాత నామినేషన్ వేయడానికి కూడా వైసిపి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసిందోనని ఆమె తెలిపారు. తాము సూచించిన అభ్యర్థులు నామినేషన్‌కు వేయడానికి వెళ్ళాలంటే చావుకు ఎదురీది వెళ్ళాల్సిన పరిస్తితి ఎదురయ్యిందన్నారు.అప్పట్లోనే ఎంపిటిసి ఎన్నికలకు తమ నాయకుల సూచనల మేరకు బాయ్‌కాట్‌చేసామని గుర్తుచేసారు. గత ఏడాది ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు ఎమ్మెల్సీలు గెల్చుకోగలిగామని, ఇప్పుడు ప్రజల మద్దతు ఎంతో ఉందని ఈ ఎన్నికలు కూడా తాము గెలవగలమని ఆమె ఆశాభావాన్ని వ్యక్తంచేసారు.ఎన్నికలు అనేటప్పటికి వైసిపి ఎమ్మెల్సీలు ఎంతోమంది తమతో సంభాషించారని, కేవలం విలువలను గౌరవించి ఆగామన్నారు.ఎమ్మెల్సీ మండలి వద్దని వైసిపి అధినేత జగన్మోహనరెడ్డి గతంలో చెప్పారని, ఇప్పుడు ఏ విధంగా పోటీకి వచ్చారని ఆమె ప్రశ్నించారు.మాజీ ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డికి జెడ్‌ప్లస్ క్యాటగిరి సెక్యూరిటీ ఇచ్చామని, ఆయనకు ఎక్కడా కూడా సెక్యూరిటీ తగ్గించలేదని తెలిపారు. ఆయనతోపాటు ఆయన భార్య భారతికి టు ప్లస్ టు సెక్యూరిటీ,ఆయనతల్లికి వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ ఇచ్చామని ఆమె తెలిపారు. కనీసం రాష్ట్ర ముఖ్యమంత్రి భార్య, పిల్లలకు ఇప్పటి వరకు సెక్యూరిటీ ఇవ్వలేదని వైసిపి మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించడం సరికాదని ఆమె దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గండిబాబ్జి, శాశనమండలి సభ్యుడు దువ్వారపు రామారావు, దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి సీతంరాజుసుధాకర్, అనకాపల్లి టిడిపి అధ్యక్షులు బత్తుల తాతబ్బాయ్,గిడ్డిఈశ్వరి, జనసేన నాయకులు ఉషాకిరణ్, టిడిపి నాయకులు కిడారిశ్రావణ్‌కుమార్, దొన్నుదొర, ప్రగాడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శిపుచ్చావిజయ్‌కుమార్, జిల్లాప్రధానకార్యదర్శి పోలమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్రకార్యదర్శి కొట్నిబాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోటీ నుంచి తప్పుకున్న తెలుగుశక్తి : బి.వి.రామ్

విశాఖపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త



తాను ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయాలని భావించినప్పటికీ బొత్స మాటపై ఎమ్మెల్సీ ఎన్నికల పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ప్రకటించారు. మంగళవారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఫోన్ ద్వారా మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని ప్రకటించక పోవడంతో నామినేషన్ వేసేందుకు తను సిద్ధంగా ఉన్నానని తెలి పారు. ఈ పరిస్థితులలో టీడీపీ సంతకాలు పెట్టేందుకు పదిమంది కార్పొరేటర్లు, ఎంపీటీసీలు,జెడ్పిటీసీలు సంతకాలు అవసరం ఉందన్నారు. దీనిపై బొత్స పెద్దల సభకు పోటీ లేకుండానే ఎంపిక అయితే గౌరవంగా ఉంటుందని చెప్పడంతో తాను పోటీ నుండి విరమించుకుంటున్నానని ప్రకటించారు. తెలుగుజాతి అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పోరాటం కొనసాగిస్తామని బి.వి.రామ్ తెలిపారు.

# న్యూమిని ఫ్యామిలి కూపర్ ఎస్ ఆల్ ఎలక్ట్రిక్ మిని కంట్రీమ్యాన్ విడుదల

విశాఖపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త

న్యూమిని ఫ్యామిలి న్యూమిని కూపర్ ఎస్, న్యూ ఆల్ ఎలక్ట్రిక్ మిని కంట్రీమ్యాన్ విడుదలతో నూతన నివాసాన్ని కనుగొంది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మిని ఆథరైజ్డ్ డీలర్స్‌తో పాటు షాప్.మిని. ఇన్‌లో కూడా బుక్ చేసుకోవచ్చు సెప్టెంబర్ నుంచి డెలివరీలు ప్రారంభమవుతాయి. సీఈవో బిఎండబ్ల్యు గ్రూప్ ఇండియా విక్రం పవా మాట్లాడుతూ తన స్వంత మూలాలు మరియు సంప్రదాయాలను విస్మరి ంచకుండా ఆధునిక రోజు సమయం ఎల్లప్పుడూ మళ్లీ ఆవిష్కరించుకుంది. మోడరన్ కలర్‌ఫుల్, అభివృ ద్ధి చేసిన స్టైలిస్ ట్రిమ్‌లు క్లాసిక్ ఫేవర్డ్ విలక్షణమైన పాత్రను అందించింది. కొత్త మిని కైపర్ ఎస్ మెల్టింగ్ సన్‌సెట్ బ్లూ బ్లేజింగ్ ఓషన్‌వేవ్ గ్రీన్ వంటి వివిధ రంగులలో అందుబాటులో ఉంటుంది.

# బెంగుళూర్ నుంచి బయలు దేరిన ఏజెన్సీ జెడ్పీటిసీలు,ఎంపిటిసిలు,ఎమ్మెల్యేలు

పాడేరు,ఆగస్ట్13,ప్రభాతవార్త:



ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీలకు చెందిన కూటమి ప్రభుత్వం ఎమ్మెల్సీ అభ్యర్థిని పోటీలో దించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు దూరంగా ఉంటున్నట్టు కూటమి పార్టీ ప్రకటించడంతో వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్ధి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీగా గెలుపు రూట్ క్లీయర్ అయింది, కూటమి సభ్యులను ప్రలోభాలకు గురి చేసి ఎన్నికల్లో గెలుపు కూటమి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ నుంచి వైదొలిగింది.అయితే ఎన్నికలు అనివార్యం అయితే వైసిపి జెడ్పీటిసిలు,ఎంపిటిసిలు చేజారి పోకుండా వైసిపి ముందస్తుగా క్యాంప్ రాజకీయాలకు తెరతీసింది.పాడేరు,అరకు నియోజకవర్గాలకు చెందిన జెడ్పీటిసిలను, ఎంపిటి సిలను ప్రత్యేక బస్సుల్లో తాడేపల్లి మాజీ సిఎం జగన్ క్యాంప్ కార్యాల యానికి తీసుకువెళ్లి వారితో జగన్ సమావేశం అనంతరం అక్కడ నుంచి అటుగా రెండు నియోజకవర్గాలకు చెందిన జెడ్పీటిసిలు, ఎంపిటిసిలను బెంగుళూర్ తరలించారు. వైసిపి ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక రీసార్ట్ ఏర్పాటు చేశారు. అన్నిరకాల సకల సౌకర్యాలను పార్టీ అధిష్టానం ఏర్పాటు చేస్తూఉంది. బెంగుళూర్ ప్రత్యేక శిబిరానికి తరలించిన జెడ్పీటిసిలు,ఎంపిటిసిలతో పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం,జిల్లా చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు మాజీ ఎమ్మెల్యే,అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షురాలు కొట్టగుల్లి బాగ్యలక్ష్మి,జిసిసి మాజీ చైర్‌పర్సన్ స్వాతిరాణి బెంగుళూర్ నుంచి ప్రత్యేక బస్సుల్లో తిరుగు పయాణం అయ్యారు.

# ఆశలపల్లకిలో..ఊహాల ఊయలలో..!

## నామినేటెడ్ పదవులకై అధిష్టానంచుట్టూ మండల టిడిపి నేతలు

కొయ్యూరు, ఆగస్టు13, ప్రభాతవార్త

అధికార ఎన్‌డిఎకూటమిలో నామినేటెడ్ పదవుల సందడి ప్రారంభమైంది. అనెల16 తరువాత అర్హులైనవారిని గుర్తించి నామినేటెడ్ పదవులు కట్టబెడతామని టిడిపి అధిష్టానం సంకేతాలు ఇవ్వడంతో మండలటిడిపినేతలు ఇప్పటికే తమతమ బయోడేటాలను అధిష్టానానికి అందజేసి, తమకు ఖచ్చితంగా ఏదోఒక నామినేటెడ్ పదవి వరిస్తుందంటూ ఊహల్లో తేలుతూ, ఆశలపల్లకిలో ఊరేగుతున్నారు. మండలానికి చెందిన కొంతమంది టిడిపినేతలు ఇప్పటికే విజయవాడవెళ్లి రాగా, కొంతమందినేతలు ఇంకా విజయవాడలోపే మకాంవేసి పార్టీఅగ్రనేతల ఆశీస్సులకై ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాము పార్టీలో ఎన్నిసంవత్సరాల నుండి ఉన్నదీ, పార్టీలో చేపట్టిన పదవులుతోపాటు ఇటీవలసార్వత్రిక ఎన్నికల్లో తాము ప్రాతినిధ్యంవహించిన ప్రాంతంలో సాధించిన ఓట్లుశాతం తదితర వివరాలను పార్టీపెద్దలకు అందిస్తూ తమను నామినేటెడ్‌పదవులు కేటాయించడంద్వారా గుర్తించాలని అభ్యర్థిస్తున్నారు. దీనితో మండలానికి చెందిన ఎంతమంది నేతలకు నామినేటెడ్‌పదవులు వరించబోతున్నాయో? అన్న విషయమై మండలప్రజలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. మరి ఏఏపార్టీలకుచెందిన ఎవరెవరిని నామినేటెడ్‌పదవులు వరిస్తాయో? వేచిచూడాల్సిందే.

# అంగన్వాడి కేంద్రాల్లో సిడిపిఓ తనిఖీలు

కొయ్యూరు, ఆగస్టుఅ13, ప్రభాతవార్త



అంగన్వాడికేంద్రాలు సక్రమంగా తెరుచుకుని, అంగన్వాడి సేవలు లబ్ధిదారులకు సక్రమంగా అందాలన్న లక్ష్యంతో అంగన్వా డికేంద్రాల పనితీరుపై నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నట్టు కొయ్యూ రు ఐసిడిఎస్ సిడిపిఓ విజయకుమారి తెలిపారు. ఇందులోభాగం గా ఈనెల12న పి.మాకవరం, భీమవరం, ములగలమెట్ట. గాంకొండ, గాదిగుమ్మి వలసంపేట అంగన్వాడికేంద్రాలను తనిఖీచేసిన సిడిపిఓ విజయకుమారి, ఈనెల13న మండలంలోని బంగారంపేట, గుమ్మళ్లపాలెం, నడింపాలెం, గుజ్జుమానుపాకలు, కొత్తపల్లి అంగన్వాడికేంద్రాలను తనిఖీచేసి ఈ కేంద్రాలద్వారా లబ్ధిదారులకు అందు తున్న అంగన్వాడిసేవల తీరును ఆరాతీసారు. సిడిపిఓ విజయకుమారి మాట్లాడుతూ -గ్రామాల్లోని గర్భిణీలు, బాలింతలు, బాలబాలికలకు సకాలంలో సక్రమంగా పౌష్టికాహారాన్ని అందిం చాలని వర్కర్లకు సూచించారు. సూపర్‌వైజర్ కనకమహాలక్ష్మి, వర్కర్లు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి చిత్రలేఖన పోటీల్లో అల్లూరి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ



రాజవొమ్మంగి, అగష్టు 13, ప్రభాతవార్త

జాతీయస్థాయి చిత్రలేఖన పోటీల్లో రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. విజయవాడలోజరిగిన పోటీల్లో రెండు జ్యూరీ, రెండు మెరిట్ అవార్డులను సాదించడంతో మంగళవారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ అధ్యక్షతన అభినందన సభను నిర్వహించారు. నగదు, ప్రశంసాపత్రం, మెమొంటోలను ప్రతిభను చాటిన తొమ్మిదో తరగతి విద్యార్థినులు టి.హారిక, ఇ.హాసీప్రియ, మెరిట్ అవార్డులను సాదించిన తొమ్మిదో తరగతి విద్యార్థినులు టి.కామేశ్వరి, టి.సిరివల్లికు పురస్కారాలను వేణుగోపాల్ అందించారు. మండల విద్యాధికారులు, ఉపాద్యాయులు అందరూ విద్యార్థినులు, శిక్షణ ఇచ్చిన డ్రాయింగ్ టీచర్ మిరియాల కొండబాబులను అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు వేణుగోపాల్, యంఇఓలు కె.వి.వి. సత్యనారాయణదొర, సూరయ్యరెడ్డి, టి.బొజ్జయ్య, టి.కృష్ణ, సిహెచ్.వి.వి.ఎస్.ఎన్. మూర్తి, యం.ఉదయ్, విఘ్నేశ్వరరావు, వెంకటరమణ, పాలుబాబు, నానాజీ, ప్రసాద్‌రెడ్డి, అప్పారావు, ఏసుకుమారి, రేష్మ, శాంతిప్రియ, గంగాభవాని, జ్యోతి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గిరి పుత్రులకు డోలీ కష్టాలు తీర్చండి

విశాఖపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త

అధికారం పోయినా వైసీపీ నేతల ఆగడాలు ఆగడం లేదు చాలా మంది అదికారులు వారికి సహకారిస్తున్నారని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నాడు జరిగిన కార్యక్రమంలో పారిశుద్ధ్యం కార్మికురాలు అక్రందన స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా విశాఖ ఏజెన్సీలో కనీస మౌలిక వసతులు లేక త్రీవ ఇబ్బందులు పడుతున్నామని గిరిపుత్రులు ఆవేధన వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న హెల్త్ అసిస్టెంట్ మేలు పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి తమ జివితాల్లో వెలుగులు నింపాలని కోరారు. మంగళవారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తోన్న ప్రజలు నుంచి వినతులు స్వీకరణ కార్యక్రమానికి వచ్చిన ఆర్జీలు ఇవి అని అన్నారు.టెడ, బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చేలా కృషి చేయాలని టేడ, బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న హెల్త్ అసిస్టెంట్ మేలు పోస్టులను తక్షణమే భర్తీ చేసేలా చూడాలని నిరుద్యోగ పారా మెడికల్ హెల్త్ అసిస్టెంట్ అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.వ్యాదులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించడంలో నూ హెల్త్ అసిస్టెంట్ మేలు చాలా కాలకమని చెప్పారు. అటవీ శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా 18ఏళ్ళుగా విధులు నిర్వహిస్తున్నామని ఏటూరు డివిజన్ కొల్లేరు సేవలందిస్తున్నామని అన్నారు మమ్మల్ని క్రమబద్ధికరించాలని కోరారు. రావులపాలెం మండలం ఊబలంక గ్రామానికి చెందిన వైసీపీ సర్పంచ్ కొక్కిరిగడ్డ లక్ష్మి ఆమె భర్త నర్సింహమూర్తి తన వద్ద 30వేలు తీసుకున్నారని మీసాల దుర్గాదేవి ఫిర్యాదును స్వీకరించి పరిశీలిస్తాను అని హామీ ఇచ్చారు. పాడేరు నియోజకవర్గం చింతపల్లి ఏజెన్సీ గ్రామాల్లో కనీసం మౌలిక సదుపాయాలు కలగానే మిగిలి పోయాయని గిరిపుత్రులు ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం పలువురు మహిళలు దివ్యాంగులు తమ సమస్యలను చెప్పుకునేందుకు పార్టీ కార్లాయానికి తరలివచ్చారు రేషన్‌కార్డులు, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు కోసం ఆర్జీలు పెట్టుకున్నారు. వారందరి నుంచి వంశీకృష్ణ స్వీకరించారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.జనసేన నాయకులు బండి రామకృష్ణ పగడాల శివపార్వతి బి పార్వతి నాయుడు, బొలిశెట్టి అన్నపూర్ణ, వసంత లక్ష్మి, లీగల్ సెల్ నాయకులు, పిఆర్‌కె కిరణ్, జేవీఎన్ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# చిన్నపాటి కోతతోనే కాలేయమార్పిడి

## విశాఖ కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో విజయవంతంగా చికిత్స






విశాఖపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త

అవయవ మార్పిడి అంటే సాధారణంగా పెద్ద శస్త్రచికిత్సలు సుదీర్ఘకాలం పాటు ఆసుపత్రిలో ఉండాల్సి రావడం లాంటి సమస్యలు ఉంటాయి రావడం లాంటి కోతతోనే ఏకంగా కాలేయమార్పిడి శస్త్రచికిత్స చేయడం అంటే చిన్ని విషయం కాదు. లివర్ సిరోసిస్‌తో తీవ్రంగా బాధపడుతున్న 70ఏళ్ల వృద్ధుడికి కాలేయాన్ని మార్చారు. విశాఖలో కిమ్స్ ఐకాన్‌లో వైద్యులు ఈరకంగా కాలేయమార్పిడి శస్త్రచికిత్చలో కొత్త అధ్యాయం సృష్టించారు. కేవలం కాలేయాన్ని మార్చడం ఒక్కటే చికిత్స అవుతుంది. ఒకవేళ అలా మార్చాల్సి వచ్చినా పెద్దకొతలుపెట్టాల్సి వస్తుంది. దాంతో పాటు ఎక్కువ రోజులు ఆసుపత్రిలో ఉండాల్సి వస్తుంది. దానివల్ల కోలుకోవడానికి ఎక్కువ సమయం పట్టడం ఇతర సమస్యలు వచ్చే ముప్పులాంటివి కూడా తెలెత్తుతాయి. లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా.సచిన్ దాగా హెపటాలజిస్టు డా.చలపతిరావు డా.శరత్‌పి, డా.రవి, ఎస్ డా రవిచాంద్ సిద్దాచారి డా.పర మేష్ డా.రఘు డా. ప్రవీణ్ ఇతర సిబ్బంది కలిసి చికిత్సలలో అత్యాధునిక పద్దతులను అవలంభిస్తున్నారు. మావద్దకు వచ్చే రోగులకు అత్యున్నత నాణ్యత కలిగిన జివితాన్ని అందించడమే మా లక్ష్యమని వాళ్ల శరీరాల మీద శస్త్రచికిత్స ప్రభావాన్ని కూడా వీలైనంత వరకుతగ్గించేందుకే ప్రయత్నిస్తాం. విశాఖలోనికిమ్స్ ఐకాన్ ఆసుపత్రి అత్యున్నత నిబద్ధత కనబరుస్తుంది అత్యాధునికవైద్య పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో ఎప్పుడూ ముందుంటుంది.

# కొండలపై నివసిస్తున్న 'వెలుగుల గొంది'

## గ్రామానికి సోలార్ వెలుగులు - పిఎం జన్‌మన్ పథకం క్రింద సోలార్ యూనిట్ల పంపిణీ

కూనవరం, ఆగష్టు 13, (ప్రభాతవార్త) :



పిఎం జన్‌మన్ యోజన పథకం క్రింద అల్లూరి జిల్లా కూన వరం మండలంలో కొండలపై నివసిస్తున్న వెలుగుగొంది గ్రామం లోని కొండరెడ్ల కుటుంబాలకు ఉచితంగా సోలార్ యూనిట్ల విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం పంపిణీ చేశారు. కొండ కోనల్లో నివసిస్తున్న ఆదివాసి ఇండ్లలో వెలుగులు నింపేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టింది. మండలంలోని రహదారి సౌకర్యం లేని వెలుగుల గొంది గ్రామంలోని 7 కుటుంబాలకు ఈ సోలార్ యూనిట్లను పంపిణీ చేశారు. ఒక్కొక్క సోలార్ యూనిట్ 50వేల రూపాయలు ఉంటుంది. ఒక్కొక్క సోలార్ యూనిట్లులో సోలార్ పీనల్, ఒక బాటరీ, ఒక చార్జర్, ఒక స్టాండ్ ఫ్యాన్, 7 బిల్లులు ఉంటాయి. దీంతో ఆ గ్రామం వెలుగులు ప్రసరిస్తాయి. ఇదిలా ఉండగా మండలానికి మొత్తం 14 సోలార్ యూనిట్లు రావడం జరిగిందని, 7 సోలార్ యూనిట్లను వెలుగు మామిడి గొంది గ్రామంలోని లబ్దిదారులకు పంపిణీ చేశామని, పుసులు మామిడి గొంది గ్రామానికి మంజూరు అయిన 7 యూనిట్లు లబ్ధిదారులు మైదాన ప్రాంతాలకు రావడం వలన వారికి ఇవ్వడం జరగలేదని విద్యుత్ శాఖ ఎఈ పరశురాం తెలిపారు. లైన్‌మెన్ వెంకట్, బిజెపి రాష్ట్ర నాయకులు నోముల రామారావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, నోముల సత్యనారాయణ, తెలుగుదేశం నాయకులు సోడి దుర్గారావు, స్థానిక సర్పంచ్ కారం రాణి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

## ద్వారకా ట్రాఫిక్ సీఐ కెఎన్ఎస్‌వి ప్రసాద్



ఆరిలోవ, ఆగస్టు 13, ప్రభాతవార్త

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ద్వారకా ట్రాఫిక్ సీఐ కెఎన్ఎస్‌వి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉదయం హనుమంతవాక సిగ్నెల్స్ వద్ద ఎన్‌సిసి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తోటగరువు ప్రభుత్వ పాఠశాల ఎన్‌సిసి విద్యార్థులు సిగ్నల్స్ వద్ద హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహ నదారులకు పుష్పాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ సెప్టెం బర్ 1వ తేది నుండి ద్విచక్ర వాహనలు నడుపుతున్న వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నగరంలో ప్రతి ఏడాది హెల్మెట్ ధరించక 350 మందికి పైగా ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని, వేయి మందికి పైగా క్షతగ్రాతులు అవుతున్నారు. హెల్మెట్ ధరించి ప్రమాదాలు నివారించాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఆరిలోవ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీకాంత్, ట్రాఫిక్ సిబ్బంది, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

# 'కలర్డ్ జెమ్ స్టోన్ రింగ్ ఆఫ్ ది ఇయర్' అవార్డును గెలుచుకున్న కీర్తిలాల్స్

ఆరిలోవ, ఆగస్టు 13, ప్రభాతవార్త





కీర్తిలాల్స్, వజ్రాలు, బంగారు ఆభరణాల బ్రాండ్, ఇటీవల ముంబైలో జరిగిన రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డ్స్ 2024 యొక్క 19వ ఎడిషన్లో ప్రతిష్టాత్మకమైన 'కలర్డ్ జెమ్స్టోన్ రింగ్ ఆఫ్ ది ఇయర్' అవార్డుతో సత్కరించబడిందని మీడియా ప్రతినిధి తెలిపారు. నగల ఉత్పత్తిలో వినూత్న డిజైన్చ అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిం చడంలో కీర్తిలాల్స్ నిబద్ధత ,గెలుచుకున్న జెమ్ స్టోన్ ఉంగరం వినూత్న రూపకల్పనకు సమకాలీన వినియోగదారుల యొక్క మారుతున్న అభిరుచులకు డిజైన్ ఆవిష్కరణలో కీర్తిలాల్స్ అంకితభావానికి సరైన ఉదాహరణ అన్నారు. ఈ అవార్ని అందుకున్నందుకు మేము చాలా ఉత్సాహంగా ఉన్నామని మా ఆర్ అండ్ డి టీమ్ ఇన్నోవేషన్ టెక్నాలజీని సజావుగా కలుపుతూ, కొత్త పరిశ్రమ ట్రెండులను సెట్ చేస్తుందని సూరజ్ శాంతకుమార్, డైరెక్టర్ బిజినెస్ స్ట్రాటజీ, కీర్తిలాల్స్ అన్నారు.

# రాజస్థాన్ టూరిజం మంత్రిని కలిసిన గంటా

విశాఖపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త

సువిశీలమైన తీర ప్రాంతమున్న విశాఖ భీమిలిలలో టూరిజం అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉంటాయని రాజస్థాన డిప్యూటీ సీఎం, టూరిజం శాఖ మంత్రి దియాకుమారి అన్నారు. ఇటీవల జైపూర్‌లో ఒక శుభ కార్యానికి హాజరైన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. దియా కుమారి ఆర్థిక స్త్రీ శిశు సంక్షేమం సాంస్కృతిక పురావస్తు తదితర ఆరు మంత్రిత్వ శాఖలకు అక్కడ ప్రాతినిద్యం వహిస్తున్నారు. గుజరాత్‌లో టూరిజం ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న విషయం విదితమే, భీమిలి నియోజకవర్గంలో టూరిజం అవకాశాల గురించి గంటాను మంత్రి దియాకుమారి అడిగి తెలుసుకున్నారు. దేశంలోనే రెండో మున్సిపాలిటీగా భీమిలికి గుర్తింపు ఉందని, సుందరమైన బీచ్, చారిత్రక కట్టడాలు బౌద్ధరామాలు టూరిజానికి పట్టుగొమ్మలని గంటా చెప్పారు. చంద్రబాబు శ్రీకారం చుట్టిన విశాఖ ఉత్సవ్ భీమిలి ఉత్సవ్‌లకు టూరిస్టుల నుంచి విశేష స్పందన వచ్చిందని వివరించారు. రాజస్థాన్ టూరిజం అభివృద్ధి అంశాలను దియాకుమారి ప్రస్తావించారు బీచ్ టూరిజం హెరిటేజ్ టూరిజం టెంపుల్ టూరిజంలపై దృష్టి పెడితే ఆ రంగంలో అద్భుత ఫలితాలు వస్తాయన్నారు. అవకాశం మేరకు విశాఖపట్నం భీమిలి సందర్శిస్తానని ఆమె హామీ ఇచ్చారు.

# జగనన్నతో విస్తృతస్థాయి సమావేశం...

అనకాపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం విస్తృతతస్థాయి సమావేశం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ విస్తృతస్థాయి సమావేశానికి మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అధ్యక్షతన మాడుగల నియోజకవర్గంలోని జడ్పీటీసీలు ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచ్‌లు ముఖ్యనాయకులు పాల్గొనడం జరిగింది. మాడుగుల నియోజకవర్గంలోని జడ్పీటీసీ లను ఎంపీపీలను ఎంపీటీసీ లను సర్పంచ్‌లను ముఖ్యనాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రసంగాన్ని కొనసాగిస్తూ అందరిని అబినందిస్తు ప్రతిఒక్కరిని కలిసి ఆప్యాయంగా పలకరించడం జరిగింది. జగన్మోహన్‌రెడ్డి ప్రసంగం విని అతనుతో అప్యాయంగా అనుభవాలను పంచుకోవడం జరిగింది అని మాడుగుల నియోజకవర్గం క్యాడర్ మొత్తం ఆనందాన్ని వ్యక్తం చెయ్యటం జరిగింది.

# అపోహాలు విడనాడి ..

7వ పేజీ తరువాయి..

మహోత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర జీవన్ దాన్ ఆధ్వర్యంలోఅవయదాన అవగాహనా కార్యక్రమానికి స్థానిక ఉడా చిల్డ్రన్స్ ఏరీనాలో మంగళవారం ఉదయం జరిగింది. ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా సుమారు 5లక్షల మంది అవయవాల కోసం నిరీక్షిస్తు న్నారు. ఇంతమందికి అవయవాలు లభించకపోవడానికి చేయగలిగి ఉన్నప్పటికీ అపోహలతో ముందుకు రావడం లేదని తెలిపారు. కావున దీనిపై వైద్య సిబ్బంది, ఎన్‌జీఓలు ప్రజలకు ఆవగాహనా కల్పించి అవయదానంకు ముందుకు వచ్చేలా ప్రజలను చైతన్య పరచాలని కోరారు. అవయవదానంతో ఎటువంటి నష్టం ఉండబోదనే అభిప్రాయానికి ప్రజలు రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు బ్రెయన్ డెడ్ అయి, కుటుంబ సభ్యుల పూర్తి అంగీకారంతో మాత్రమే అవయవాలను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఇతరులకు అవయవాలు లభిస్తాయానే దళారుల మోసపూరితా ప్రలోభాలకు గురికావద్దని కలెక్టర్ హితవు పలికారు. భవిష్యత్తులో అధునాతన వైద్యం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తద్వారా మరింత మెరుగైన వైద్యం అందించి మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఎక్కువ మంది దాతల నుంచి ఆవయవాలను సేకరించిన కిమ్స్ ఐకాన్ కేర్ ఆసుపత్రి యాజమాన్యాలను బ్రెయన్ డెడ్ అయి అవయవాలను దానం చేసిన విపిన్‌మోహతా సిహెచ్ భవాని, ఆర్ రామలక్ష్మి, కె పవన్‌కుమార్ వి శ్రీనివాసరావు ఎస్ లలిత కుటుంబ సభ్యులను జివిఎంసీ కమిషనర్ పి సంపత్‌కుమార్, రాష్ట్ర జీవన్ దాన్ సమన్వయ కర్త డా.కె రాంబాబులతో కలిసి కలెక్టర్ ఘనంగా సత్కరించారు. జీవీఎంసీ కమిషనర్ పి సంపత్‌కుమార్ మాట్లాడుతూ అవయవదానం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఇందుకోసం వివిద రకాల ర్యాలీలు క్యాంపులు అవగాహనా సదస్సులు నిర్వహించాలని సూచించారు. తద్వారా ఎక్కువ మంద అవయవదానంకు ముందుకు వస్తారని దానితో మరి కొందరి జీవితాల్లోకి వెలుగులు తీసుకురావచ్చని ఆయన అభిప్రాయపడ్డారు కొన్ని ప్రాంతాల్లో అవయవాల పేరిట ప్రజలను మోసాలు చేస్తున్నారని అటువంటివి నమ్మవద్దని హితవు పలికారు. ప్రభుత్వ నియమనిభంధనలు మార్గదర్శకాల మేర అవయవాలను ఇతరులకు అమర్చడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర జీవన్ దాన సమన్వయ కర్త విమ్స్ డైరెక్టర్ డా. కె రాంబాబు మాట్లాడుతూ ఇది ఒక అవగాహన సదస్సు అనిఅన్నారు. బ్రెయన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి సేకరించిన అవయవాలతో 8మంది జీవితాల్లోత వెలుగులు వస్తాయాన్నారు. రాష్ట్రంలో 3వేలకు పైచిలుకు అవయవదానం కోసం నిరీక్షిస్తున్నారని తెలిపారు. విశాఖలో గత 15రోజుల నుంచి అవయవదానంపై అవగాహన కార్యక్రమాలను చేపడుతున్న ట్లు చెప్పారు. దాతల సహకారంతో ఈ ఏడాదిలో 136మందికి అవయవాలను అమర్చామని ఇది మంచి శుభపరిణామమని పేర్కొన్నారు. అవయవదానంకు కుటుంబ సభ్యులందరి అనుమతి తప్పనిసరి అని తెలిపారు. ధనిక బీద వంటి తారతమ్యం లేకుండా తొలి ప్రాధాన్యత ను బట్టి అవయవాలను ఇవ్వడం జరుగుతుందని అన్నారు ప్రజలు దీన్ని గుర్తించి అవయవదానం కొరకు ముందుకురావాలని పిలుపు నిచ్చారు. ఈ అవగాహనా కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ శివనాగేశ్వరరావు ప్రముఖ ఆసుపత్రుల వైద్యులు ఎన్జిఓలు, పారా మెడికల్ సిబ్బంది నర్సింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పాపం....ప్రజా ప్రతినిధులు

7వ పేజీ తరువాయి..

ఏమిటంటే వైసీపీ నుంచి కొంతమంది కోవర్టులు క్యాంపులలో ఉంటూకూటమి నేతలతో రాయభారం సాగించారు. కానీ వీరి ఆశలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నీళ్ళు చల్లారు. గెలుపు అవకాశాలు ఉన్నప్పటికీ కూటమి నుంచి ఎవరూ బరిలోకి దిగరాదంటూ ఆదేశాలు జారీ చేశారు. వైసీపీకి సంపూర్ణ బలం కనిపిస్తుండగా బరిలోకి దిగడం సరికాదని, ఎమ్మెల్సీ పదవి కంటే నైతిక విలువలు ముఖ్యమని స్పష్టం చేయడంతో ఎంతో ఉత్కంఠతో జరిగుతాయని భావించిన ఎన్నిక తుస్సుమంది ఇప్పుడు కూటమి నుంచి ఎటువంటి ప్రలోభాలులేవు. వైసీపీ అభ్యర్థి బొత్స డబ్బు ఖర్చు చేయాల్సిన అవసరం కూడా లేదు. చంద్రబాబు తీసుకున్న ఒక్క నిర్ణయంతో పాపం...ప్రజాప్రతినిధులు మింగలేక కక్కలేక ఉన్నారు.

# ప్రత్యేక డీల్స్‌తో ఇండిపెండెన్స్ సేల్‌ను ఆవిష్కరించిన క్రోమా

ఆరిలోవ, ఆగస్టు 13, ప్రభాతవార్త

భారత దేశవ్యాప్తంగా 525 పైచిలుకు స్టోర్స్‌తో క్రోమా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక రాయితీలలో సేల్ ప్రకటించినట్లు మీడియా ప్రతినిధి తెలపారు. 2024 ఆగస్టు 9 నుంచి 18 వరకు నిర్వహించే ఈ సేల్‌లో కస్టమర్లు అద్భుతమైన డీల్స్, ఎక్స్ఛేంజ్ డిస్కౌంట్లు, సరళతరమైన చెల్లింపు ఆప్షన్లను ఇటు ఇన్-స్టోర్‌లో అటు ఆన్‌లైన్‌లో క్రోమా డాట్ కామ్‌లో టాటా ఎన్ ఈయూ యాప్‌లో పొందవచ్చునన్నారు. ఎంటర్‌టైన్‌మెంట్ సిస్ట ంలను మెరుగుపర్చు కోదల్చుకున్న వారి కోసం క్రోమా కేవలం రూ. 24,999 నుంచేయు హెచ్డీ స్మార్ట్ టీవీలను అందిస్తోందన్నారు. అ లాగే నిర్దిష్ట స్మార్ట్ ఎల్ ఈడీ టీవీలపై 70శాతం వరకు డిస్కౌంట్లు, పాత టీవీల పై రూ. 5వేల వరకు ఎక్స్ఛేంజ్ ప్రయో జనా లను అందిస్తోందని, అదనపు ప్రమోషన్ల కింద 55 ఎల్జి ఓఎల్ ఈడీ టీవీని నెలకు రూ. 2,990 ఈఎంఐ నుంచి అందిస్తోంద్నారు. అలాగే రూ. 9,000 వరకు క్యాష్‌బ్యాక్ ఇస్తోంది. ప్రీ మియం ఆడియో అను భూతి కోసం సబ్‌వూఫర్‌తో సామ్సఒంగ్ సౌండ్ బార్‌ను నెలకు రూ.99 9 ఈఎంఐ నుంచి పొంద వచ్చునని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Karimijji Sankar S/O Karimajji Mahalakshmi Naidu R/O 7-105/4, Sanjay Gandhi Colony, Mudasarlova, Vizag changing my name from Karimijji Sankar to Karimajji Sankar S/O Karimajji Mahalakshmi Naidu henceforth being called as Karimajji Sankar for all purposes.

(Ro.No.19552)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం, 14 ఆగస్టు, 2024


## రాజస్థాన్ టూరిజం మంత్రిని కలిసిన గంటా



6లో

## జగనన్నతో విస్తృతస్థాయి సమావేశం..



6లో

# పాపం....ప్రజా ప్రతినిధులు




- వరాలతో కాసుల వర్షం కురుస్తుందని ఆశ
- గాలి తీసేసిన చంద్రబాబు
- ఏకపక్షంగా జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నిక

**అనకాపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త**

ఉమ్మడి విశాఖ జిల్లా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పుణ్యమా అని జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు ఒక గుర్తింపు వచ్చింది. ఎన్నికలలో వీరు గెలిచిన నాటినుంచి పెద్దగా గుర్తింపు లేకుండాపోయింది ఎమ్మెల్సీ ఎన్నిక రావడంతో ప్రజాప్రతినిధులను ప్రేమగా పలువురు ఆధికార ప్రతిపక్ష నాయకులు పలకరించడం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు ఢీలా పడ్డారు తమ ప్రభుత్వం అధికారంలోఉన్నప్పుడు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ఇప్పుడు కూటమి ప్రభుత్వంలోకి వెళ్దామంటే అటువైపు గ్రీన్ సిగ్నల్ రావడంలేదని ఢీలా పడ్డారు ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నిక రావడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. జీవీఎంసీ స్థాయూ సంఘం ఎన్నికలలో కూటమి క్లీన్ స్వీప్‌చేయగలిగింది ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఇదే తంతు జరుగుతుందని ప్రజా ప్రతినిధులు సంబరపడ్డారు. సొంత పార్టీ నుంచే కాకుండా అటువైపు నుంచి కూడా లబ్ధి ఉంటుందని బోలెడు సంబరపడిపోయారు. స్థాయూ సంఘం ఎన్నికలు నేపథ్యంలో తగిలిన ఎదురుదెబ్బకు వైసీపీ ముందస్తు చర్యలు చేపట్టింది. అభ్యర్ధి బొత్స సత్యనారాయణను ముందుగానే ప్రకటించి బరిలోకి దించింది. బొత్స కూడా ఖర్చుకు వెనుకాడేది లేదని క్యాంపు రాజకీయాలు మొదలెట్టేసారు. మరోవైపు కూటమి నుంచి బరిలోకి దిగేవారు సైతం ఎంతైనా ఖర్చు చేసి విజయం సాదించడానికి సమాయత్తం అవడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది కొంతమంది వైసీపీ సభ్యులు కూటమి నాయకులతో బేరాలు కూడా సాగించారు. మేం ఇంత మంది ఉన్నాం... ప్యాకేజీ ఏమిటంటూ రాయబారాలు నడిపారు రెండు వైపుల నుంచి లబ్ధి ఉటుందని సంబరపడ్డారు సభ్యులు జారీ పోకుండా ఉండేందుకు వైసీపీ అధినేత కొన్ని మెట్లు దిగారు. ఐదేళ్ళ తన పాలనలో ఎమ్మెల్యేలకు సైతం కరచాలనం చేసి పోటోలకు ఫోజులు ఇచ్చారు. వైసీపీ సభ్యులు తమ కుటుంబ సభ్యులతో కలిసి సెల్ఫీలు దిగి సంబరపడ్డారు కొంతమందిని విహార యాత్రలకు బెంగలూరు మరికొంతమందిని తీర్ధయాత్రలు పేరిట దూర ప్రాంతాలకు పంపించేశారు. మొత్తం ఖర్చు జగన్ భరించారట కాని ఇక్కడ ట్విస్ట్ మిగతా 6లో

# బీచ్ రోడ్డు డైనోపార్కులో అగ్నిప్రమాదం




కాలి బూడిదైన డైనో పార్క్
-షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి కారణం..!

8లో

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయం..




**టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్**

**విశాఖపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త**

పెద్దల సభను గౌరవించే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేయకూడదని తమ పార్టీ అధినేత సూచనల మేరకు ఈ నిర్ణయం తీసకున్నట్టు రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లాశ్రీనివాస్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిగతా 6లో

## ఎమ్మెల్సీ బరిలోకి
# కూటమి నో..




**అనకాపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త**

ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రసవత్తరంగా ఉంటుందని అంతా భావించారు. చివరి రోజు వరకూ కూటమి నుంచి ఎవరో ఒకరు బరిలోకి దిగుతారని అంచనాలు వేసారు. ఎట్టకేలకు ముఖ్యమంత్రి చంద్రబాబు చివరిరోజు అయిన మంగళవారం బరిలోకి దిగబోమంటూ స్పష్టత నిచ్చారు. దీనిపై ముందుగానే ఈనెల 11వ తేదీన కూటమి నుంచి ఎవరూ బరిలోకి దిగరంటూ వార్త దినపత్రికలో బాబు ఇలా...వాళ్ళు అలా...! అంటూ ఇచ్చిన కథనం నిజమైంది. కూటమి కంటే రెండు రెట్లు మెజా రిటీ ఉన్న వైసీపీని ఎలా ఢీ కొంటారని ప్రజలు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన కూటమి నాయకులతో జరిగిన సమావేశంలో వారి అభిప్రాయాలను చంద్రబాబు ఆశక్తిగా విన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికను పురస్కరించుకుని గతంలో కూటమి పార్టీలను ఇబ్బంది పెట్టిన వైసీపీ నాయకులతో భుజాలు రాసుకుంటూ తిరగాల్సిన అవసరం లేదని బలం తక్కువగా ఉండి గెలుపు సాదించడం అనైతికమని, వైసీపీ రాష్ట్ర వ్యాప్తంగా దీనిని ప్రచారం చేసుకుంటుందని అంతగా ప్రాధాన్యత లేని ఎమ్మెలీస బరిలోకి దిగి ప్రజల దృష్టిలో చులకన అవడం అవసరమని కొంతమంది కూటమి ఎమ్మెల్యేలు చెప్పిన సూచనలను చంద్రబాబు పాటించారు. వాస్తవానికి బరిలోకి దిగరాదనే నిర్ణయం చంద్రబాబు అప్పుడే తీసుకున్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు నాయకుల వత్తిడి వలన ఇన్ని రోజులు నాన్చారు.

# గిరిపుత్రులకు డోలీ కష్టాలు తీర్చండి

- విశాఖ ఏజెన్సీలో మౌళిక వసతులు కల్పించండి
- హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చేలా చూడండి
- జనసేన కేంద్ర కార్యాలయానికి రాష్ట్ర వ్యాప్త వినతులు
- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్





6లో

## వరుస చోరీలు.. జనం బెంబేలు

మాధవస్వామి ఆలయంలో చోరీ

8లో

## ఎమ్మార్వో హత్య కేసులో నిందితుడికి బెయిల్ రద్దు

9లో

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ముగిసిన నామినేషన్ల గడువు



6లో

## అపోహలు విడనాడి
# అవయవదానంకు ముందుకురావాలి

**ప్రపంచ అవయవదాన దినోత్సవంలో ప్రజలకు పిలుపు : జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్**




**విశాఖపట్నం ఆగస్టు 13, ప్రభాతవార్త**

అవగయదానంతో కొందరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని కావున అపోహాలు విడనాడి అవయువదానం చేసేందుకు ముందుకురావాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర్‌ప్రసాద్ జిల్లా ప్రజలకు పిలుపు నిచ్చారు. అవయవదానం తప్పుకాదని మహత్తర కార్యక్రమమని ఆయన అభిప్రాయపడ్డారు ఇటువంటి మిగతా 6లో

## 50 మీటర్ల జాతీయ జెండాతో భారీ ర్యాలీ

పాడేరు,ఆగస్టు 13,(ప్రభాతవార్త:




78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని "ఆజాది కా అమృత్ మహోత్సవ్" కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక శ్రీ గౌతమీ ఉన్నత పాఠశాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. 50 మీటర్ల జాతీయ జెండాను చేతబట్టి పాఠశాల నుండి ఆర్టీసీ కాంప్లెక్స్, సినిమాహాల్ సెంటర్, అంబేద్కర్ కూడలి మీదుగా కొనసాగిన ఈ ర్యాలీని కళాశాలల రాష్ట్ర కన్వీనర్ రవికుమార్, శ్రీ గౌతమీ పాఠశాల చైర్మన్ తామర మాణిక్యం సంయుక్తంగా జెండాను ఊపి ప్రారంభించారు. విద్యార్థులంతా భారత్ మాతా కీ జై, వందేమాతరం అంటూ పెద్దపెట్టున నినాదాలు చేస్తూ పాడేరు పట్టణాన్ని హోరెత్తించారు. శ్రీ గౌతమీ పాఠశాల ప్రిన్సిపాల్ దాడి వెంకట శివ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు పాంగి రాజారావు, సల్లా రామకృష్ణ, శాంతకుమారి, రాఘవేంద్రరావు, పాఠశాల పిఈటీ ఊలం ఈశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీతంలో "క్యాంపస్ టు కార్పొరేట్" కార్యశాల



మాధవధార, ఆగస్టు 13, ప్రభాతవార్త: స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో భాగంగా మంగళవారం మెంటార్ లైఫ్ కోచ్, హెచ్ ఆర్‌డి ట్రైనర్‌ఉదయ్ కుమార్ అలజంగి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఉదయ్ కుమార్ విద్యార్థులు అందర్నీ ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల డిఫరెంట్ మైండ్ సెట్ ఎలా ఉంటుందో వివరించి వారిని మోటివేట్ చేశారు.

## వరుస చోరీలు..జనం బెంబేలు

- పోలీసులకు సవాల్‌గా మారుతున్న దొంగతనాల కేసులు
- తాజాగా మాధవ స్వామి ఆలయంలో భారీ దొంగతనం
- రూ.10 లక్షల విలువగల బంగారం, వెండి మాయం



(విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త) :
విశాఖ నగరంలో జరుగుతున్న వరుస చోరీలతో జనం బెంబేలెత్తుతున్నారు.. పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధి పనోరమ హిల్స్‌లో జరిగిన భారీ దొంగతనం కేసు దర్యాప్తు జరుగుతుండగానే మాధవధారలోని భారీ చోరీ వెలుగు చూసింది..వివరాల్లోకి వెళ్తే కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ మాధవ స్వామి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారీ దొంగతనం జరిగింది. ఆలయ అర్చకులు వరాహ నరసింహస్వామి మంగళవారం ఉదయం ఆలయం తలుపులు తీయడానికి ప్రయత్నించే లోపే ఆలయం తలుపులు తెరిచి ఉండడాన్ని గుర్తించారు. స్వామివారి విగ్రహాలకు ఉండవలసిన ఉండవలసిన బంగారం, వెండి ఆభరణాలు లేకపోవడం గుర్తించిన ఆలయ అర్చకులు దొంగతనం జరిగిందని నిర్ధారించి స్థానిక క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో క్రైమ్ ఏసిపి వెంకట్రావు, పశ్చిమ క్రైమ్ సీఐ నిమ్మకాయల శ్రీనివాసరావు, క్రైమ్ ఎస్ఐ సుదర్శనరావు, క్రైమ్ పోలీసులు, క్లూస్ టీం ఆలయానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆలయ అర్చకులు లెక్క ప్రకారం బంగారం వెండి ఆభరణాలు, ఇతర వస్తువులతో కలిపి సుమారు 10 లక్షలు వరకు అపహరణకు గురైనట్లు ఆయన క్రైమ్ పోలీసులకు తెలిపారు. దేవుడు ఆలయానికే రక్షణ లేకపోతే, భక్తుల పరిస్థితి ఏంటని స్థానికులు వాపోతున్నారు. కంచరపాలెం క్రైమ్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.ఇదిలా ఉండగా విశాఖలో వరుస దొంగతనాల జరుగుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు..

## మాదక ద్రవ్యాల నిర్మూలనలో యువత భాగస్వాములు కావాలి : ఎస్ఐ

వి.ఆర్.పురం, ఆగస్టు 13,ప్రభాతవార్త:
గంజాయి, మత్తు, మాదక ద్రవ్యాల నిర్మూలనలో యువత భాగస్వాములు కావాలని, వి.ఆర్.పురం ఎస్ఐ తన్నీరు సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రం రేఖపల్లిలో ఎస్.ఐ సత్యనారాయణ ఆటో వాలలతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎస్ఐ మాట్లాడారు. గ్రామాల్లో యువత మత్తు మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారి తమ జీవితాలని నిలువునా నాశనం చేసుకుంటున్నారని, ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమ పోలీసులు మన్యంలో ముందస్తు, సమాచారం మేరకు ఎక్కడి కక్కడ దాడులు నిర్వహిస్తు, గంజాయి రవాణా కట్టడి చేయటం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఆటోలు, టాటా మ్యాజిక్ లలో ఎవరైనా కొత్త వ్యక్తులు లాగేజీలతో ప్రయాణిస్తున్నట్లు అనుమానం వస్తే, వాహన దారులు, పౌరులుగా అది తమ బాధ్యతగా భావించి, తక్షణమే అట్టి సమాచారాన్ని గోప్యంగా పోలీస్ శాఖకు అందించాలని ఎస్ఐ ఆటో వర్కర్లకు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో వాలలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

దుంబ్రిగుడ, ఆగస్టు13 ప్రభాతవార్త :



అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో కళాశాలలో హెల్త్ అసిస్టెంట్ లను నియమించాలి. ఎస్ఎఫ్ఐ జిల్లాఅధ్యక్షుడు కొర్రా. కార్తీక్, జిల్లా కమిటీ సభ్యులు పాంగి. సరేంద్ర డిమాండ్. ఈ సందర్భంగా వారు దుంబ్రిగుడ మండల కేంద్రంలో గల బాలికల ఆశ్రమ,కస్తూర్బ పాఠశాలలో విధ్యార్దులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.కస్తూర్బ పాఠశాలలో గణితం శాస్త్రం ఉపాధ్యాయులు లేరని,వెంటనే నియమాలను చేపట్టాలని చెప్పారు.అలాగే పాఠశాలలో మోను సక్రమంగా అమలు చేయాలని కోరారు.గతంలో హెల్త్ అసిస్టెంట్ లు పాఠశాలలో ఉండటం వల్ల పిల్లల ఆరోగ్య పరిస్థితులు ప్రత్యేకంగా చూసుకునేవారనీ చెప్పారు.కార్యక్రమంలో దుంబ్రిగుడ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు దేవులు ,ఇమ్మానుయెల్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యానికి సిల్వర్ మొక్కలు నరికివేత

దుంబ్రిగుడ రూరల్, ఆగస్టు13, ప్రభాతవార్త :
ఇంట్లో శుభకార్యానికి సిల్వర్ దుండలు నరికి వేస్తామని రైతు లచ్చు అన్నారు.అక్రమ కలప తరలింపు అని ఈనెల 12న వార్త పత్రికలో వెలువడిన శీర్షికతో వెలువడిన వార్తకు ఆ రైతు స్పందిస్తూ నా శుభకార్యానికే చెట్లు నరుకుతున్నానని ఇది విక్రయానికి కాదని ఆయన మంగళవారం ప్రకటనలు తెలిపారు. మా ఇంట్లో శుభకార్యానికి ఈ దుండలు ఉపయోగించినట్లు ఆయన తెలిపారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనండి

టిడిపి మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్



గూడెంకొత్తవీధి, ఆగస్టు 13, ప్రభాతవార్త :
మండలంలో ఈనెల 15వ తారీఖున నిర్వహించే 78వ స్వాతంత్ర్య వేడుకలలో ప్రతి పంచాయితీ పరిధిలో కూటమి నాయకులు పాల్గొనాలని జీకేవీది మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్ పిలుపునిచ్చారు. ఎందరో మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యమని స్వేచ్ఛగా మన హక్కులను పొందగలిగే దినమన్నారు. వివిధ పాఠశాలలలో ప్రభుత్వ కార్యాలయాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరై వాటి ప్రాముఖ్యతను భావితరాల విద్యార్థిని విద్యార్థులకు తెలియజేస్తూ అధికారులతో భాగస్వామ్యం కావాలన్నారు.

## విలువలకు కట్టుబడి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు

మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు శ్రావణ్



పాడేరు,ఆగస్టు 13,ప్రభాతవార్త:
అల్లూరి సీతారామరాజు జిల్లా ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ పోటీ గురించి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను వైసీపీ ప్రభుత్వం ఇబ్బంది పెట్టి ఎన్నికలకు వెళ్లకుండా అడ్డుకుందాని సంప్రదాయం విలువలకు కట్టుబడి బద్దంగా తెలుగుదేశం అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోటీ చేయకుండా తప్పుకున్నారని వైసీపీ ప్రభుత్వం వీడి కూటమి ప్రభుత్వంలో చేరడానికి ఎంపీటీసీలు, జడ్పీటీసీలు అనేక మంది సిద్ధంగా ఉన్నారని స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు గెలవాలనుకుంటే సులభంగా గెలుస్తామని కానీ సంప్రదాయ బద్దంగా విలువలకు కట్టుబడి ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పోటీ చేయడం లేదని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు,హోం మంత్రి వంగలపూడి అనిత, ఏంఎమ్మెల్సీ దువ్వరపు రామారావు, వైజాగ్ పార్లమెంట్ అధ్యక్షులు గండి బాబ్జీ, అనకాపల్లి పార్లమెంటు అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, సౌత్ ఇంచార్జ్ సీతం రాజు సుధాకర్ జనసేనా నార్త్ ఇంచార్జ్ పసుపులేటి ఉషాకిరణ్ అరకు ఇంచార్జ్ దొన్ను దొర రాష్ట్ర కార్యదర్శి కొట్నీ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## వితంతు పింఛన్లకు సచివాలయంలో దరఖాస్తు చేయండి

ఐటిడిఏ పిఓ వి. అభిషిక్



పాడేరు, ఆగస్టు13,ప్రభాతవార్త:
వితంతు పింఛన్లకు గ్రామసచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఐటిడిఏ పిఓ వి. అభిషిక్ స్పష్టం చేసారు. మంగళవారం స్థానిక జిల్లా సమాఖ్య కార్యాలయంలో సెర్ప్ – డి. ఆర్.డి. ఏ వితంతు పింఛన్లపై నిర్వహించిన అవగాహనా సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీ ఓ మాట్లాడుతూ గ్రామ సచివాలయం కార్యాలయంలో సామాజిక పింఛన్ల కోసం డిజిటల్ అసిస్టెంటును సంప్రదించాలని సూచించారు. సచివాలయంలో సిబ్బందిని సంప్రదిస్తే ఎలా దరఖాస్తు చేయాలో పరిష్కారం మార్గం చూపిస్తారని చెప్పారు. సచివాలయంలో పరిష్కారం కాకపోతే ఐటిడిఏకు లేదా ఎంపీడీవో కార్యాలయాలకు రావాలని అన్నారు. రైసు కార్డులో మృతి చెందిన భర్తపేరు ఉంటే పింఛను మంజూరు చేయడం జరగడన్నారు. భర్త మృతి చెంది ఉంటే రేషన్ కార్డులో పేరు తొలగించాలని చెప్పారు. మండల కేంద్రంలో వారపు సంత రోజున పింఛన్లకోసం ఒక రోజు ఎన్టీ ఆర్ పింఛను భరోసా కోసం మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. 10 ఎకరాలు మెట్టభూమి, 3 ఎకరాల పల్లపు భూమి ఉంటే పింఛను మంజూరుకు అర్హులు కారని చెప్పారు. అనంతరం వెలుగు ఆధ్వర్యం నిర్వహిస్తున్న విస్తర్ల తయారీ కేంద్రాన్ని సందర్శించారు. అడ్డాకులతో తయారు చేసిన ప్లేట్లు, కప్పులను స్థానిక హోటల్స్ కు సరఫరా చేయాలని పీ ఓ సూచించారు. హోటల్స్ లో ప్లాస్టిక్ వినియోగం నిషేధం పై ఎంపిడి ఓను ఆదేశించారు. డిఆర్డిఏ పిడి వి.మురళి, ఎంపిడిఓ సాయి నవీన్, ఇ ఓ పి ఆర్ డి రమేష్, ఎంపి ఎం వి. ఎస్. ప్రసాద్ , న్యాయవాదులు తమర్భ ప్రసాద్ నాయుడు,అశోక్ సీదరి, పలువురు స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా జెండా ఎగరవేయండి



బీజేవైఎం కాలేజీ సెల్ రాష్ట్ర కన్వీనర్ రవికుమార్

పాడేరు,ఆగస్టు13,ప్రభాతవార్త:
ఇంటింటి పై మువ్వన్నెల జెండా ఎగురియ్యాలని, భారత జాతి సమైక్యతను చాటాలని బీజేవైఎం రాష్ట్ర కాలేజీ సెల్ కన్వీనర్ రవి కుమార్ పిలుపునిచ్చారు. బీజేపీ కేంద్ర కార్యవర్గం పిలుపు మేరకు పాడేరు పట్టణం లో బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తీరంగా ర్యాలీలో అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండ బాబు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు,అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణా రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మఠం శాంత కుమారి,బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాస పాపిటి రాజు, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి సల్లారామకృష్ణ, డా,రాఘవేంద్రరావు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సత్యవతి,లకే అబ్బాయి దొర, కుడుముల వెంకట రమణ,బీజేపీ పాడేరు మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర, నందోలి శివ కృష్ణ , ఉమామహేష్, మొదమాంబ, గౌతమి, బివికె, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులతో హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ నిర్వహించారు.

## ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడాలి

అనకాపల్లి, ఆగస్టు 13, ప్రభాత వార్త :



స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడాలని కూటమి నాయకులు పేర్కొన్నారు. అర్గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం అనకాపల్లి జీవీఎంసీ 80వ డివిజన్‌లో కూటమి పార్టీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటిపై భారతదేశం జెండా ఎగిరివేయాలని నిశ్చయిస్తూ ప్రజలందరి సమక్షంలో జండా ఎగరవేసారు. ఈ కార్యక్రమం భారతదేశం మొత్తం ఈ మూడు రోజులు ప్రతి ఇంటిపై దేశ ఔన్నత్యాన్ని చూపించే విధంగా ప్రజలు దేశంపై ఉన్న అభిమానాన్ని చూపించే విధంగా ప్రతి ఇంటిపై జెండాలు కట్టే విధంగా భారతీయ జనతా పార్టీ ప్రజలతో మమేకమై ఈ కార్యక్రమం జరిపిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మారిశెట్టి భాస్కరరావు, బొడ్డేడ జోగినాయుడు, బోడ్డేడ మురళి రమణ, శ్రీనివాసు మల్లేశ్వరరావు, ఇతర సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మమ్మల్ని సర్వీస్‌లోకి తీసుకోండి

ఎమ్మెల్యే కొణతాలకు మొర పెట్టుకున్న ఆర్ఇసిఎస్ రిటైర్డ్ ఎంప్లాయిస్



కసింకోట, ఆగస్టు 13, ప్రభాతవార్త:
కసింకోట ఆర్ఇసి ఎస్‌లో మరలా సర్వీసులోకి తీసుకోవాలని రిటైర్డ్ ఉద్యోగులు సింగపల్లి అప్పారావు, పోకల సాంబశివ రాజేశ్వరరావు, జి ఆర్ డి ఎస్ ప్రసాద్, కే వి వి సత్యనారాయణ అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ జీవో ప్రకారం 60 సంవత్సరాలకు పదవి విరమణ చేసే అవకాశం ఉన్నప్పటికీ, గతంలో ఆర్ఎస్ఎస్ ఎండి 58 సంవత్సరాలకే రిటైర్మెంట్ ఇచ్చేసారని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనిని అనుసరించి రాష్ట్ర హైకోర్టుకు వెళ్ళగా మమ్ములను తిరిగి సర్వీసులోకి తీసుకోవాలని కోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆర్ఎస్ఎస్ ఎండి పట్టించుకోలేదని తెలిపారు. మరలా మమ్ములను సర్వీసులోకి తీసుకొని బకాయి జీతాలు చెల్లించాలని ఎమ్మెల్యే కొంతాలకు వినతిపత్రం అందజేశారు.

## విశాఖ బీచ్‌రోడ్‌లో అగ్నిప్రమాదం

– కాలి బూడిదైన డైనో పార్క్ రెస్టారెంట్ – షార్ట్ సర్క్యూటే ప్రమాదానికి కారణం..!

(విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త):



విశాఖ నగరంలో ఈ మధ్య వరుస అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల మెడికవర్ ఆస్పత్రిలో ముందుగా ప్రమాదం జరిగింది. ఆ తరువాత రైల్వే స్టేషన్‌లో మంటలు చెలరేగాయి. ఆదివారం సెవెన్ హిల్స్ ఆస్పత్రిలో అగ్నిప్రమాదం సంభవించగా తాజాగా విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పాండురంగాపురం మత్స్య దర్శని పక్కనే ఉన్న డైనో పార్క్ రెస్టో కేఫ్‌లో అగ్ని ప్రమాదం సంభవించింది.మంగళవారం ఉదయం 12 గంటల తర్వాత జరిగిన ఈ ప్రమాదంలో ఇక్కడ ఏర్పాటు చేసిన రెస్టారెంట్ పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. భారీ ఎత్తున ఎగసిపడిన మంటలు.. సమీపంలోని రోడ్డు మీదకు కూడా వ్యాపించాయి. దీంతో ప్రయాణికుల రాకపోకలు నిలిచిపోయాయి. భారీ మంటలు, దట్టమైన పొగ కారణంగా చుట్టుపక్కల వారు భయాందోళనకు గురయ్యారు. రెస్టారెంట్ పక్కన ఇళ్లలోని వారు ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు.సమాచారమందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. ఘటనాస్థలికి చేరుకుని రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని వాదనలు వినిపిస్తుండగా మరోవైపు ఉద్దేశ పూర్వకంగా కొందరు అలజడి సృష్టించేందుకు, నగరం బ్రాండ్‌ను దెబ్బతీసేందుకు చేసిన చర్యగా పేర్కొంటున్నారు. వాస్తవానికి షార్ట్ సర్క్యూట్ అయితే.. సిబ్బంది ఏం చేస్తున్నారన్నది ప్రశ్న. అలా కాకుండా.. సంఘ విద్రోహ శక్తుల పనే అయితే.. నిత్యం అత్యంత బిజీగా ఉండే ఈ రోడ్డులోనే ఇలా చేశారంటే దీని వెనుక ఎవరున్నా రనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఆస్తి నష్టం అంచనా వేస్తున్నారు. వెదురు బొంగులు, కలపతో రెస్టారెంట్‌ను నిర్మించడంతో మంటలు భారీ స్థాయిలో ఎగిసిపడ్డాయని అధికారులు తెలిపారు.ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. డైనో పార్కు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రామకృష్ణ బీచ్‌లో చిన్నారుల కోసం దీనిని ఏర్పాటు చేశారు. బీచ్‌కు వచ్చే సందర్శకులకు ఇది ఆనందాన్ని, ఆహారాన్ని కూడా అందిస్తోంది. ప్రకృతి రమణీయతకు అద్దంపట్టేలా దీనిలో ఏర్పాట్లు ఉన్నాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు కూడా ఇక్కడ కూర్చుని ,సముద్ర కెరటాల సవ్వడులను ఆస్వాదిస్తూ ఉంటారు. అలాంటి పార్క్ మంటల్లో చిక్కుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది.శాఖలో వరుస అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

## సాలిక మల్లవరంలో రంగురాళ్ళ తవ్వకాలపై పోలీస్, అటవీ శాఖ అధికారుల పరిశీలన



గొలుగొండ, ఆగస్టు 13, ప్రభాతవార్త :
సాలికమల్లవరం సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంను ఆనుకొని ఉన్న రెవెన్యూ భూముల్లో గత నాలుగు రోజులుగా తవ్వకాలు అంటూ సామాజిక మాధ్యమంలో వచ్చిన కథనంపై పోలీస్.. అటవీ అధికారులు స్పందించారు. గొలుగొండ ఎస్సై బి. కృష్ణారావు, నర్సీపట్నం రేంజ్ అధికారి లక్ష్మీనర్సు తన సిబ్బందితో మల్లవరం సమీపంలో ఉన్న అటవీ ప్రాంతాన్ని మొత్తం పరిశీలించారు. పాత క్వారీలోనే గత నాలుగు రోజులుగా గుట్టు చప్పుడు కాకుండా తవ్వకాలు జరుగుతున్నాయని కథనం పై పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. అయితే తాము పరిశీలించిన ప్రదేశం కానీ, తవ్వకాలు జరిగినట్లుగా చెబుతున్న ప్రాంతంలో గాని ఎక్కడ ఆనవాళ్లు లేవని అధికారులు తెలిపారు. సమాచారం తెలుసుకొని సామాజికమధ్యంలో చెప్పిన ప్రదేశాలన్నీ నిశితంగా కలియతిరిగామని ఎస్సై కృష్ణారావు తెలియజేశారు. తవ్వకాల విషయం ప్రజా ప్రతినిధులకు అధికారులకు తెలిసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు లాలూచీ కారణంగానే రంగురాళ్ల వ్యాపారులు బహిరంగంగా తవ్వకాలు నిర్వహిస్తున్నట్లుగా స్థానికులు చెప్తున్నారు . సోమవారం వరకు జరిగిన తవ్వకాల్లో సుమారు పది లక్షల రూపాయల మేర వ్యాపారం జరిగినట్లుగా పలువురు చర్చించుకుంటున్నారు. అంటూ సామాజిక మాధ్యమంలో కథనం నిలబడింది. బీట్ ఆఫీసర్, ఇందిరా పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి వచ్చేనెల 30 నుంచి ఓటర్ల నమోదు

– రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్

పాడేరు,ఆగస్టు13,ప్రభాతవార్త:



శ్రీకాకుళం – విజయనగరం , విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానానికి వచ్చే ఏడాది మార్చి 29న పదవీ కాలం ముగుస్తుం డటంతో కొత్తగా ఉపాధ్యాయ ఓటర్ల జాబితాలో పేర్ల నమోదుకు ఈ సెప్టెంబరు 30న నోటీసు జారీ చేయనున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి మంగళవారం ఆయన ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. 2024 డిసెంబరు 30 నాటికి తుది ఓటర్ల జాబితా రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే 2025 సాధారణ ఓటర్ల జాబితా రూపకల్పనకు షెడ్యూలు విడుదల చేశారు. ప్రతి ఏడాది మాదిరిగానే వచ్చే ఏడాది జనవరి 6వ తేదిన తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి హాజరైన సంయుక్త కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల నమోదు తాజా పరిస్థితిని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ బి. పద్మావతి పాల్గొన్నారు.

## అమ్మవారి ధారకొండ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

గూడెంకొత్తవీధి, ఆగస్టు 13, ప్రభాతవార్త :
మారుమూల ప్రాంతమైన అమ్మవారి దారకొండ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి మంగళవారం సందర్శించారు. వివిధ పత్రికలలో ప్రచురితమైన కథనాలకు స్పందిస్తూ ఉపాధ్యాయుని నియామకంపై వివరణ ఇచ్చారు.ప్రభుత్వం ప్రస్తుతం ఉపాధ్యాయుల నియామకం చేపట్టకపోవడంతో మండలంలో ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. అమ్మవారి దారకొండ పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని తన సొంత నిధులు ఇస్తూ వాలంటరీని నియమించడం జరిగిందన్నారు. ఇటీవల విడుదలైన విద్య వాలంటీర్ల నియామకల్లో ఆ పాఠశాల పేరుందని ఎన్నికల కోడ్ ముగిశాక వాలంటరీని నియమించడం జరుగుతుందన్నారు. తాత్కాలికంగా ఆ పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి ఉపాధ్యాయుని నియమిస్తామని పేర్కొన్నారు. మధ్యాహ్నం భోజనం సక్రమంగానే అమలు జరుగుతుందని పాఠశాలల సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని భవనాల నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడుతామన్నారు. సిఆర్పి కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బంగారమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

(నక్కపల్లి, ప్రభాత వార్త):



రాష్ట్ర హెూం మంత్రి వర్యులు వంగలపూడి అనిత యస్. రాయవరం మండలం రేవుపోల వరంలో గ్రామంలో ఉన్న బంగారమ్మతల్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చినా మీకు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాలకు ముందు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.గ్రామస్తులు బంగారమ్మతల్లి అమ్మవారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు.ఆలయానికి వచ్చిన మహిలను మంత్రి ఆప్యాయంగా పలకరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను నాయకులు మంత్రి అనిత దృష్టికి తీసుకువచ్చారు.

## రక్తహీనతలు వృద్ధి చెందకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలి

### ఐటిడిఏ పివో అభిషేక్



డుంబ్రిగుడ రూరల్, ఆగస్టు13, ప్రభాతవార్త : ఆసుపత్రిని ఆశ్రహించి చికిత్సలు పొందగోరే వివిద రకాల వ్యాధి గ్రస్తుల్లో రక్త హీనత అనే ప్రస్తావన వ్యాధి గ్రస్తుల నుంచి నోటిమాటల ప్రస్తావనలు రాకుండ చూడాలని అందుకు ముందస్తు చర్యల్లో భాగంగా రక్తహీనత ప్రబలకుండా గ్రామాల్లో శిబిరాలను ఏర్పాటు చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని పాడేరు ఐ టి డి ఎ పి వో అభిషేక్ వైద్య సిబ్బందికి ఆదేశించారు. అనంతరం గొలంబో గ్రామాన్ని సందర్శించి రోడ్డు పరిశీలించారు. జాముగుడ గిరిజన ఆశ్రమలో పాఠశాల సందర్శించడంతో హెచ్ఎం వార్డెన్లు ఉపాధ్యాయులు అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహించిన ఆయన సోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిప్యూటీ డైరెక్టర్ కొండలరావు ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు, టిడబ్ల్యూ జేఈ అభిషేక్ పాల్గొన్నారు.

## గోడ పత్రికను ఆవిష్కరించిన కలెక్టర్

అనకాపల్లి, ఆగస్టు 13, ప్రభాత వార్త :



రాష్ట్ర వ్యాప్తంగా తేదీ ఈనెల 8న జరగబోవు "జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం" కు సంబంధించిన పోస్టర్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆవిష్కరించారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం అన్నీ ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. 20 తేదీన మాత్రను తీసుకొనని వారు తదుపరి 28 న మాప్అప్ రౌండ్ కార్యక్రమంలో తప్పక వేసుకోవలసినదిగా తెలిపారు. అర్హులైన వారు అందరూ విధిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## గొడిచెర్ల పీహెచ్సీ ని తనిఖీ చేసిన జిల్లా వైద్య శాఖ అధికారి

(నక్కపల్లి, ప్రభాతవార్త) :



మండలంలోని గుడిచర్ల పీహెచ్సీని జిల్లా వైద్య శాఖ అధికారి బాలాజీ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించిన అక్కడున్న వైద్యులు పనితీరుపై రోగులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు పలు రికార్డులు తనిఖీ చేశారు. డాక్టర్ శ్రావణి జిల్లా వైద్య శాఖ అధికారి దృష్టికి పలు విషయాలను తీసుకువెళ్లారు. సీజనల్ వ్యాధులు నివారణకు కృషి చేయాలని గ్రామాల్లో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కాకుండా నిత్యం పర్యవేక్షణతో ఉండాలని ఆదేశించారు.

## గాజువాకలో జాతీయ జెండాలతో భారీ ర్యాలీ

-భాజపా జిల్లా అధ్యక్షుడు రవీంద్ర మేడపాటి

గాజువాక,ఆగష్టు 13,ప్రభాతవార్త :



గాజువాక భాజపా గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా యాత్ర ర్యాలీకి పెద్ద ఎత్తున స్పందన లభించింది. మంగళవారం కొత్త గాజువాక మార్కెట్ కూడలి వద్ద జిల్లా అధ్యక్షుడు రవీంద్ర మేడపాటి కార్పొరేటర్ పల్లా చిరంజీవిశ్రీను, గడసాల అప్పారావు జెండా ఊపి ప్రారంభించారు. కొత్తగాజువాకలో ప్రాపంభమైన ర్యాలీ సినిమాహాలు ,పాతగాజువాక కూడలి వరకు జరిగింది. అనంతరం గాంధీజీ విగ్రహాన్ని శుభ్రపరచి పూలమాల వేసి ఘణంగా నివాళులర్పించారు. కూటమి నేతలు కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్,గంధం వెంకటరావు,గడసాల అప్పారావు,కృష్ణంరాజు,బాటా శ్రీనివాస్,ఎల్లాజీ, రోహిణి, భువనేశ్వరి, పిళ్ళై, సోంబాబు,ఎన్.ఎఫ్.డిబి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన పెద్ద ఉప్పలం ఎంపిటిసి

(నక్కపల్లి, ప్రభాతవార్త):



హెూం మంత్రి వంగలపూడి అనిత గ సమక్షంలో ఎస్. రాయవరం మండలం పెదఉప్పలం వైసీపి ఎంపిటిసి పోలవరపు పార్వతి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.పార్టీ మండల టిడీపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం,మాజీ ఎంపిపి వినోద్ రాజు,మాజీ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వెంకటరాజు,పెదఉప్పలం గ్రామశాఖ అధ్యక్షులు దత్తుడు పార్వతిని పరిచయం చేయగా రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పార్టీ కండువేసి ఆహ్వానించారు.

## మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలి

ఎలమంచిలి, ప్రభాతవార్త , ఆగస్టు 13 :



మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని మునిసుల్ వ్యర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాస్ అన్నారు. మంగళవారం ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్ రావుకి మున్సిపల్ కార్మికులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏసుదాస్ మాట్లాడుతూ బకాయి పడ్డ సబ్బులు, నునెలు, వర్షాకాలం కోటాలు, ఏప్రాన్న, బట్టలు ఇప్పించాలని పస్ టో రిపెర్స్ చయ్యక పోవుటచేత, చెత్తతో పనిముట్ల పూర్తి స్థాయిలో ఇవ్వాలని, ఈపీఎఫ్, ఈఎస్ఐ, సమస్యలు పరిష్కరించాలని, జనగణను బట్టి కార్మికులని పెంచాలని, అవుట్సోర్సింగ్ కార్మికాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్, అమలు చేయ్యాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకాలు వై నూకరాజు, సిహెచ్ వెంకట రమణ, డి మహేష్, జి రవి, తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన పిఎన్ఆర్ పేట వైసిపి మాజీ సర్పంచ్

ఎలమంచిలి, ప్రభాతవార్త ఆగస్టు 13 :



ఎలమంచిలి అచ్చుతాపురం జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమక్షంలో పిఎన్ఆర్ పేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఊటకూటి చిన్న రామస్వామి నాయుడు వైఎస్ఆర్సిపి పార్టీ వీడి జనసేన పార్టీలో చేరారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చిన్న రామస్వామి నాయుడుకు పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బోద్ధపు శ్రీను, జనసేన నాయకులు పిట్టా శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రాజాన శేషు, పెట్ట శ్రీనివాసరావు,వైస్ ఎంపీపీ నాగిరెడ్డి అచ్చం నాయుడు, ఎంపీటీసీ గోపిశెట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రతపై స్పష్టమైన వైఖరి తెలపాలి - ఏఐటీయూసీ

పాడేరు,ఆగస్టు 13,ప్రభాతవార్త:



ఏ.పి.యస్.బి.సి. ఎల్. కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఏ.ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో ప్రభుత్వ మద్యం దుకాణాలలో పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ని కలిసి వినతిపత్రం అందజేశారు. కావున తక్షణమే రాష్ట ప్రభుత్వం మా పట్ల దయుంచి మాకు న్యాయం చేయాలని కోరారు. రమణ, బాలకృష్ణ, సి.హెచ్.రామారావు, నారాయణ,నర్సింగ్,సంజీవ్,రవి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

(నక్కపల్లి ప్రభాతవార్త) :



గుడిచర్ల పీహెచ్సీ పరిధిలో ఉన్న జానకయ్యపేట గ్రామంలో సచివాలయ తనిఖీల్లో భాగంగా జిల్లా టాస్క్ ఫోర్స్ విభాగానికి చెందిన సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు కిషోర్ బాలికలు రక్తహీనత కలిగిన వారి వివరాలు తెలుసుకొని పలు సూచనలు చేశారు .మాత శిశు సంరక్షణకు సంబంధించిన కార్డులను పరిశీలించడంతోపాటు ప్రతిరోజు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం డాక్టర్ సుకన్య, శ్రావణి ,రవికిరణ్తోపాటు వైద్య సిబ్బందితో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పట్ల పర్యవేక్షణ నిరంతరం ఉండాలని సూచించారు.

## ఉత్తమ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారిగా విజయలక్ష్మి

అరకులోయ, ఆగస్టు 13, ప్రభాత వార్త:



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ 2 ప్రోగ్రాం అధికారి వై.విజయలక్ష్మి ఆంధ్ర విశ్వవిద్యాలయ స్థాయిలో ఉత్తమ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం అధికారిగా ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. భరత్ కుమార్ నాయక్ తెలియజేశారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15 వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా విజయలక్ష్మికి ఉత్తమ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి అవార్డును అందచేస్తారని తెలిపారు. ఈ మేరకు ఏయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.హరినాథ్ నుండి సమాచారం కళాశాలకు అందినట్లు చెప్పారు. కాగా ఉత్తమ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి అవార్డుకు ఎంపికైనందుకు ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా విజయలక్ష్మి సంతోషం వ్యక్తం చేస్తూ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్ కు, కళాశాల అధ్యాపకులకు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు తన ధన్యవాదాలు తెలియజేశారు.

## సమీకృత మౌలిక సదుపాయాల ప్రణాళిక

### పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన జిల్లా కలెక్టర్

పాడేరు,ఆగష్టు13,ప్రభాతవార్త:



ప్రాజెక్ట్ సౌత్ జోన్ (కేరళ, కర్ణాటక, ఆంధ్రప్ర దేశ్, తెలంగాణ, తమిళనాడు మొదలగు ఐదు దక్షిణాది రాష్ట్రాలు) మూడవ జిల్లా స్థాయి కెపాసిటీ బిల్డింగ్ వర్క్ షాప్ కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురం మంగళవారం జరిగింది. ఐదు రాష్ట్రాల నుండి పాల్గొన్న 14 జిల్లాలలో అల్లూరి సీతారామ రాజు జిల్లా నుండి కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ పాల్గొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం విశేషం. జ్ఞానం, సాంకేతికత, ఆవిష్కరణల ఆధారంగా సమకాలీకరించబడిన, సంపూర్ణమైన, సమగ్రమైన ప్రణాళిక ద్వారా మౌలిక సదుపాయాలను వేగవంతం చేయడానికి ప్రవేశ పెట్టిన పథకమే పిఎం గతి శక్తి. సమగ్రత, ప్రాధాన్యత, ఆప్టిమైజేషన్, సమకాలీకరణ, విశ్లేషణాత్మకత, డైనమిక్ అనేవిధంగా గతి శక్తి మాస్టర్ ప్లాన్కు ఆరు స్తంభాలు. జాతీయ కార్యక్రమం కింద ప్రాజెక్టుల సమగ్ర ప్రణాళికలో 'ఏరియా డెవలప్మెంట్ అప్రోచ్' పై దృష్టిసారించిన ప్రాంతీయ-నిర్దిష్ట వర్క్షాప్లలో ఇది మూడవదని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కేరళ ప్రభుత్వ పరిశ్రమలు, కోయిర్ , న్యాయ శాఖ మంత్రి పి. రాజీవ్, రాష్ట్ర శాఖలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాల అధికారులతో పాటు 14 జిల్లాల జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారని కలెక్టర్ వివరించారు.

## విశాఖలో ఓ తల్లి దాష్టీకం

- ఇంట్లో పనులు చేయడం లేదని చపాతీ కర్రతో కూతురిని గాయపరిచిన వైనం
- బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు .. కేసు నమోదు

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):

విశాఖ నగరంలోని పెందుర్తిలో కుమార్తె పట్ల తల్లి దాష్టీకంగా వ్యవహరించింది.కూతురు ఇంట్లో పనులు చేయకపోవడంతో తల్లి విచక్షణ కోల్పోయి కన్నా కూతురిని తీవ్రంగా గాయపరిచింది.. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ దారుణం వెలుగు చూసింది .. పోలీసుల సమాచారం మేరకు స్వాతి అనే మహిళ తన 13 ఏళ్ళ దీపక్ పరమేష్తో కలిసి పందుర్తి ,రాయల్ ప్లాజాలో నివాసం ఉంటుంది .. మూడు నెల క్రితం భర్త దీపేందర్ రెడ్డితో స్వాతి విడాకులు తీసుకొని ఈ మధ్యనే శ్రీకాంత్ అనే వ్యక్తిని వివాహం చేసుకొంది .. ఇదిలా ఉండగా మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో ఇంట్లో పనులు చేయడం లేదని కూతురు దీపక్ పరమేష్ పై తల్లి స్వాతి కోపంతో విచక్షణ కోల్పోయి చపాతీ కర్రతో కొట్టింది .. దీంతో కూతురు తీవ్రంగా గాయపడి దెబ్బలతో పోలీసులకు ఫిర్యాదు చేసింది .. వెంటనే పోలీసులు గాయాలతో ఉన్న దీపక్ పరమేష్ ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ సమాచారాన్ని తండ్రి దీపేందర్ రెడ్డికి తెలియయజేసారు. తల్లిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## తహసీల్దార్ హత్య కేసులో నిందితుడికి బెయిల్ రద్దు

(విశాఖ క్రైమ్ -ప్రభాత వార్త):

విశాఖ నగరంలో గతంలో సంచలం సృష్టించిన తహసీల్దార్ రమణయ్య హత్య కేసులో న్యాయస్థానం నిందితుడికి బెయిల్ రద్దు చేసింది. గత ఫిబ్రవరిలో హత్యకు గురైన అప్పటి రూరల్ తహసీల్దార్ సనపల రమణయ్య కేసుకు సంబంధించి నిందితుడు ఎం. సుబ్రహ్మణ్య గంగారావు బెయిల్ పిటిషన్ ను విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ మరో మారు రద్దు చేశారు. ఈ మేరకు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాండ్రేగుల జగదీశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విశాఖలో సంచలనం సృష్టించిన ఈ కేసులో నిందితుడికి ఇప్పటికే 16వ అడిషనల్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ భీమిలి కోర్టు 342/2024నంబర్ ఆధారంగా గత మే 14న బెయిల్ మంజూరు చేసింది.నిందితుడి కాల్ డేటా ఆధారంగా ఆయన బెయిల్ను తక్షణమే రద్దు చేయాలంటూ జిల్లా ప్రధాన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో 1749/ 2024 నంబర్ ఆధారంగా ప్రాసిక్యూషన్ వాదనలతో కోర్టు ఏకీభవించింది.ఎం. సుబ్రహ్మణ్య గంగారావు బెయిల్ ను ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ రద్దు చేశారు.అయితే బెయిల్ పై బయటకు వచ్చిన ఎం. సుబ్రహ్మణ్య గంగారావు ఆ కేసులో సాక్ష్యుల్ని ప్రభావితం చేసే అవకాశముందని పీఎంపాలెం పోలీసులు అనుమానించారు.

## నర్సీపట్నంలో హర్ఘర్ తిరంగా కార్యక్రమం

నర్సీపట్నం, ఆగస్టు 13:ప్రభాతవార్త:



నర్సీపట్నం శాఖా గ్రంధాలయాధికారి పీ.దమయంతి ఆధ్వర్యంలో మంగళవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, యువతీ, యువకులు పాల్గని భారత్ మాతాకి జై, భోలో స్వతంత్ర భారత్ కి జై అనే నినాదాలతో ర్యాలీ చేశారు. గ్రంథాలయాధికారి దమయంతి మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.

## ఉత్తమ సేవా అవార్డుకు ఎన్ఎస్ఎస్-2ప్రోగ్రాం ఆఫీసర్ ఎంపిక

పాడేరు,ఆగస్టు 13,ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ జి.గౌరీ శంకర్రావుకి ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్గా ఎంపిక అయినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి, కళాశాల సిబ్బంది అభినందించారు. ఈ అవార్డును 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆంధ్రా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జి శశిభూషణ రావు చేతులమీదుగా తీసుకుంటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టిఅబ్బాయి తెలిపారు.

## ప్లానింగ్ కార్యదర్శులు బాధ్యతతో విధులు నిర్వహించండి

- జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్

(విశాఖపట్నం - ప్రభాత వార్త):



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని పట్టణ ప్రణాళికా విభాగం వార్డు ప్లానింగ్ కార్యదర్శులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన వి.ఎం.ఆర్.డి.ఎ. చిల్డ్రన్ ఎరీనా థియేటర్ లో పట్టణ ప్లానింగ్ విభాగపు అధికారులు, వార్డు ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ నగరంలో గల భవన నిర్మాణాల అనుమతుల మంజూరు, అనధికార కట్టడాలు, ప్రభుత్వ స్తలాల ఆక్రమణలు, ప్రజా ఫిర్యాదుల విషయమై ప్రజల నుండి అధిక శాతం పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించినవే వస్తున్నాయన్నారు. సమీక్షలో ముందుగా పట్టణ ప్రణాళిక విభాగము విధివిధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జివిఎంసి ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి బి.సురేష్ కుమార్ కమీషనర్ కు వివరించారు. అనంతరం కమీషనర్ సూచనలను తూచా తప్పకుండా పాటించే విధంగా పట్టణ ప్రణాలికా విభాగాన్ని బలోపేతం చేస్తామని కమీషనర్ కు ఆయన తెలిపారు.ఈ సమీక్షలో సిటి ప్లానర్ మహాలక్ష్మి దొర, డిసిపిలు కె.పద్మజ, రామలింగేశ్వర రెడ్డి, దవళ శ్రీనివాసరావు, ఎసిపిలు, టిపిఓలు, టిపిఎస్లు, టిపిబిఓలు, ఆర్ఎఫ్ఓ హనుమంతరావు, టౌన్ సర్వేయర్లు, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- మెట్రోపాలిటన్ కమిషనర్ కే.ఎస్ విశ్వనాథన్

(విశాఖపట్నం - ప్రభాత వార్త):



విఎంఆర్డిఏ చేపడుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని..నిర్లక్ష్యం వహించొద్దని మెట్రోపాలిటన్ కమీషనర్ కే.ఎస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు..క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం చినముషిడివాడలో విఎంఆర్డిఏ చే నిర్మించబడ్డ రెండు అంతస్తుల కళ్యాణ మండపం భవనాన్ని పరిశీలించారు.. సంస్థకు ఆదాయం పెంచే విధముగా తగు నిర్వహణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి సబ్బవరం నుండి గుల్లెపల్లి వరకు రూ 5.71 కోట్ల నిధుల వ్యయంతో 3.50 కి.మీ మేర 10 మీ (60 అడుగుల) వెడల్పున విఎంఆర్డిఏ చేపట్టిన బృహత్తర ప్రణాళిక రహదారి విస్తరణ పనులను పరిశీలించి, రహదారి మధ్యలో కరెంట్ స్తంభాలను వెంటనే మార్పించుటకు తగు చర్యలు తీసుకొని పనులను వేగవంతం చేయాలన్నారు. పర్యటనలో ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, ముఖ్య ప్రణాళికా అధికారి సంజయ్ రత్న కుమార్, ముఖ్య ఇంజనీర్ భవానీ శంకర్, పర్యవేక్షక ఇంజినీర్ బలరామరాజు, కార్యనిర్వహక ఇంజినీర్ సింగ్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ రవిశంకర్ సాంకేతిక, ప్లానింగ్ విభాగపు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయస్థానాలలో పేదలకు ఉచిత సేవలు

ఆనందపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త :



పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిలినప్పుడు సమాజంలో ఉన్న ఎవరైనా న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయం పొందవచ్చని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికారి సంస్థ జిల్లా కార్యదర్శి ఎం వెంకటశేషమ్మ చెప్పారు. మండలంలోని మామిడిలోవ పంచాయితీ దబ్బందలో మంగళవారం న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వెంకట శేషమ్మ మాట్లాడుతూ రాజ్యాంగంలో పౌరులకు కల్పించబడిన హక్కులకు భంగం వాటిల్లినా.. వ్యక్తిగతంగా ఎవరైనా నష్టపరిచినా న్యాయస్థానాలను ఆశ్రయించి ఉచితంగా న్యాయం పొందవచ్చని చెప్పారు. పేదల కోసం ప్రభుత్వాలు ప్రత్యేకంగా లాయర్లను ఏర్పాటు చేశారని వారి ద్వారా ఉచిత న్యాయ సలహాలు పొందవచ్చని వివరించారు. ఈ సందర్భంగా వివిధ చట్టాలపై పౌరులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి సుబ్రహ్మణ్యం, తహసీల్దారు శ్యాం ప్రసాద్, ఎస్ఐ సంతోష్, సర్పంచ్ బలిరెడ్డి మల్లికార్జునరావు, ప్రజలు పాల్గొన్నారు.

## హెూంమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రగడ

ఎలమంచిలి, ప్రభాతవార్త , ఆగస్టు 13 :



నక్కపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితని యలమంచిలి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ యలమంచిలి నియోజవర్గం లో శాంతి భద్రతల పై , గంజాయి, డ్రగ్స్, నియోజవర్గంలో ఇతర సమస్యలపై చర్చించడం జరిగిందని అన్నారు.

## బస్సు ఎక్కుతుండగా జారి పడ్డ వ్యక్తి

- తీవ్రంగా గాయాలు .. ఆసుపత్రికి తరలింపు

(విశాఖ క్రైమ్ -ప్రభాత వార్త):

బస్సు ఎక్కుతుండగా ఓ వ్యక్తి కిందకి జారి పడిపోయాడు..దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి .. పోలీసుల సమాచారం మేరకు సింహాచల ప్రాంతానికి చెందిన సతీష్ బాబు అనే వ్యక్తి మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో తాటిచెట్లపాలెం నుండి ఎన్ ఏ డి వైపు సరిగ్గా ఊర్వశి బస్టాప్ వద్ద బస్సు ఎక్కేందుకు ప్రయత్నించాడు.. ఆ సమయంలో ఒక్కసారిగా అతను జారి కిందకి పడిపోయాడు ..ఈ క్రమంలో అతని కాళ్ళ చర్మం ఊడిపోవడంతో తీవ్రంగా రక్తస్రావం అయ్యింది..దీంతో అతడిని ఆస్పత్రికి తరలించారు.. అయితే అతడికి ఎటువంటి ఫ్రాక్చర్లు లేవని, డాక్టర్లు చెప్పినట్టు పోలీసులు తెలిపారు..ఘటనపై బాదితుడు ఎటువంటి పిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు.

## రక్ష ప్లాజా షాపింగ్ కాంప్లెక్స్లో దుకాణాల లీజుకు బహిరంగ వేలంకు ఆహ్వానం

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):

విశాఖ నగర పరిధి కేజీహెచ్ డౌన్లో గల రక్ష ప్లాజా షాపింగ్ కాంప్లెక్స్లోని షాప్ నెం.25(12 చ.అ, 23 చ.ఆ ) అలాగే షాప్ నెం.29 (12చ.అ, 23 చ.అ) విస్తీర్ణంలో కలిగిన దుకాణాల అద్దె ప్రతిపాదనకు బహిరంగ వేలం పద్దతిలో లీజుకు ఇచ్చేందుకు ఆహ్వానిస్తునట్టు విశాఖ నగర పరిపాలన విభాగ అదనపు సహాయ పోలీస్ కమీషనర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తకి కలిగిన ఔత్సాహిక వ్యాపారవేత్తలు ఈ నెల 19న ఉదయం 11గంటలకు పోలీస్ బార్రక్స్( సిటీ ఆర్మడ్ రిజర్వ్ ) , కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించనున్న వేలంకు హాజరుకావాలని కోరారు .వివరాలకు 0891 2730203 నెంబర్కు సంప్రదించాలని ఆయన సూచించారు.

## జ్యూట్ పరిశ్రమ సమస్యలను పరిష్కరించండి

### - కేంద్ర మంత్రికి కిమిడి నాగార్జున వినతి



చీపురుపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త : విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున జ్యూట్ పరిశ్రమ ప్రతినిధులతో కలిసి డిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జూట్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను ఆయన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో జూట్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న అతి తీవ్రమైన సమస్యలను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకి కిమిడి వివరించారు. కేంద్రం చేయగలిగిన సహయ సహకారాలు అందించే విధంగా ప్రయత్నం చేసి పరిష్కారానికి సహకరించాలని కిమిడి కేంద్ర మంత్రిని కోరారు. అందుకు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు సానుకూలంగా స్పందించి ఉత్తరాంధ్రలో పరిశ్రమలు బాగు కోసం బాధ్యత తీసుకుంటానని, సంబంధిత శాఖ మంత్రులతో మాట్లాడతానని చెప్పినట్లు కిమిడి తెలిపారు.

## ఎంపిడిఓ చంద్రకుమారికి ఘనంగా సన్మానం



దత్తిరాజేరు, ఆగస్టు 13 ప్రభాతవార్త : మండల పరిషత్ అధికారులు కార్యదర్శులు ఎంపిడివో చంద్రకుమారికి ఘనంగా శాలువతో సన్మానం చేశారు. మంగళవారం మానాపురం సంత తోటలో సర్పంచ్‌ల శిక్షణ కార్యక్రమంలో ఆమెకు సన్మానం చేశారు. ఈ మండలం నుంచి సంతకవిటి మండలానికి బదిలీ అయ్యారు.ఎన్నికలు సందర్భంగా ఈ మండలంలో విధులు నిర్వహించి అతి తక్కువ సమయంలో అధికారులు ప్రజాప్రతినిధులు దగ్గర మన్ననలు పొంది ఉత్తమ అధికారిగా సేవలు అందించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి వాణిశ్రీ, ఏవో శివాజీ, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, సత్యనారాయణ, సాయి, కార్యదర్శులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనలో అందరం భాగస్వామ్యం కావాలి



మక్కువ, ఆగస్టు 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన పంచాయతీ సిబ్బంది, గ్రామ సర్పంచ్‌లకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో మాదకద్రవ్య నిర్మూలనలో అందరూ బాగస్వామ్యం కావాలని జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, ఎంపిడిఒ దేవకుమార్ సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎంపిడివో దేవకుమార్ సర్పంచ్‌లతో మాట్లాడుతూ వార్త పత్రికలో ప్రచురితమైన కుక్కలు బాబోయ్ కుక్కలు అన్న కథనానికి స్పందించి కుక్కల నిర్మూలనకు చర్యలు చేపడతామని సర్పంచ్‌లందరూ సహకరించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు నిధులు వినియోగం వాటి వివరాలు పంచాయతీకి సంబందించిన పలు వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవడమే ఈ శిక్షణ ముఖ్యఉద్దేశ్యమన్నారు.

## తాగిన మత్తులో భార్యను చంపిన భర్త



శృంగవరపుకోట, ఆగస్టు 13 ప్రభాతవార్త : మద్యం తాగొద్దు అనే ఒక్క విషయానికి భార్యపై భర్త దాడి చేసి చంపిన ఘటన మండలంలోని మూలబొడ్డవర పంచాయతీ అమ్మపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అమ్మపాలెం గ్రామానికి చెందిన దేవాపురపు దేముడు తన భార్య అయిన చిలకమ్మతో ప్రతి రోజు మద్యం సేవిస్తూ గొడవ పడి వేదిస్తూ ఉండేవాడు. దేముడు మద్యం ఇంకా ఎక్కువ సేవించి తన ఇంటికి వెళ్ళి భార్యతో గొడవకు దిగాడు. రోజు మద్యం సేవించి నన్ను మన పిల్లల్ని ఎందుకు వేదిస్తున్నారని బార్య అడిగినందుకు దేముడు ముందుగా పిల్లల్ని కొట్టి అనంతరం ఒక పెద్ద బండరాయితో బార్య అయిన చిలకమ్మ తలపై నాలుగైదు సార్లు గట్టిగా కొట్టడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. ఈ మేరకు స్థానికులు స్పందించి గాయపడ్డ చిలకమ్మను ఎస్.కోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె పరిస్థితి విషమించడంతో విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతి చెందిన చిలకమ్మకు కొడుకు, కూతురు ఉన్నారు. భార్య మృతికి కారణమైన దేముడును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఎస్.కోటపోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన : సిడిపిఓ



పాచిపెంట, ఆగస్టు 13 ప్రభాతవార్త : ఆడపిల్లల తల్లిదండ్రులు బాల్య వివాహాలకు స్వస్తి పలకాలని పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు అదికారిణి బి.అనంతలక్ష్మి కోరారు. చిన్న వయస్సులో వివాహాలు చేయడం చట్టరీత్య నేరమన్నారు. బాల్య వివాహాలు చేసిన ప్రోత్సహించిన వారిపై చట్టరీత్యా చర్యలు చేపడతామని అన్నారు. బేటీ బచావో, బేటి పడవో అనే కార్యక్రమంలో భాగంగా సరాయివలస ఏకలవ్య బాలికల పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం సిడిపిఒ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు హక్కులను నిరసనగా విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది సూపర్‌వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు అన్న క్యాంటీన్ భవనానికి శంకుస్థాపన



సాలూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త : స్వర్గీయ నందమూరి తారకరామారావు పేరు మీద పేదల ఆకలి తీర్చడానికి గతంలో అన్నా క్యాంటీన్ పథకం పెడితే వైసిపి ప్రభుత్వం కుట్ర పూరితంగా పేదవారి కడుపు మీద కొడుతూ నిర్లక్షిణ్యాంగా ఆపివేయడంతో ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో సంధ్యారాణి చేతుల మీదగా తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో శంకుస్థాపన చేస్తున్నారు. పేదవారి ఆకలి తీర్చి అన్న క్యాంటీన్ సుమారు 60 లక్షలతో నిధులతో భవనాన్ని నిర్మిస్తారు. బుధవారం ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ, డీఈ శ్రీరామ్మూర్తి, ఏఈ సూరినాయుడు, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది చిట్టి ఇంకా టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా ఇసుకతో ఇతర జిల్లాలకు సంబంధమేమిటి : ఎమ్మార్వో



బొబ్బిలి, ఆగస్టు 13 ప్రభాతవార్త : స్థానికేతర్లకు ఇసుక అందజేయలేమని బొబ్బిలి తహశీల్దార్ ఎం శ్రీను ఇతర జిల్లాల నుంచి వచ్చిన లారీడ్రైవర్లకు హెచ్చరించారు. గ్రోత్‌సెంటర్‌లో ఉన్న ఇసుక పాయింట్‌వద్ద అధిక సంఖ్యలో ఇతర జిల్లాలకు చెందిన లారీలు వచ్చి ఉండటంతో స్థానికులకు ఇసుక అందే అవకాశం లేదని సోమవారం స్థానిక బీజేపి మండలపార్టీ అధ్యక్షుడు తాడ్డీఈశ్వరరావు , శంకరరావు గ్రీవెన్స్‌కు పిర్యాదు చేసారు. జిల్లా కలెక్టర్ ఆర్‌డిఓకు తెయజేయడరంతో అమె స్టాక్‌పాయింట్‌వద్ద లారీ డ్రైవర్లుకు మీకు ఒక్కడ ఇసుక తీసుకు వెళ్ళటానికి అనుమతి లేదన్నా వారు ముండికేసి కూర్చోన్నారు.మద్యహన్న తాహశీల్దార్ స్టాక్‌పాయింట్ వద్దకు వెళ్ళి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. మీరు మీవాహానాలు తీసుకొని వెళ్ళిపొండి లేకపోతే బళ్ళను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ ఇసుకపైఆనేక ఆరోపనులు వస్తున్నాయని తాహశీల్దారు అడుగగా వేమి జరగలేదని అన్నారు.ఎక్కవలోడ్ చేసి 20టన్నులు వేస్తున్నామని చెప్పడపై పలుఅనుమానాకు తావిస్తుంది.సిబ్బంది జిమ్మిక్కిలు చేస్తున్నారని పలువురు ట్రాక్టరు, లారీ డ్రైవర్లు భాహటంగా చెబుతున్నారు. దీనిపై ఆర్‌డిఓ పరిశీలనచేసి తగున్యాయం చేయాలని కొరుచున్నారు.

**తాహశీల్దార్ ఎం.శ్రీను వివరణ :** బొబ్బిలి ఇసుక పాయింట్‌నుంచి ఇక రవాణా చేయాలంటే అక్కడ ఇంటినిర్మాణమా, రెండోఅంతస్తా, మొదటి అంతస్తా, ఇంటి ఓనరు నిర్మాణ పత్రాలు, ప్రభుత్వ పనులకా వాడున్నారంటే పని ప్రదేశం ఎక్కడ నిర్మాణం జరుగుతుందన్న పత్రాలు పోటోలు తెచ్చి ఒసుక తీసుకు వెల్లాలని దళార్లుకుతావు లేకుండి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇసుక ఓవర్‌లోడ్ చేసి చిలకొట్టుడుకు పాల్పడం లేదని ఆయన తెయజేసారు. నియోజకవర్గంకు మొదటి అందజేసి జిల్లాస్థాయిలో చేయాలని అన్నారు. ఇతరు జిల్లాకు ఇక్కడ ఇవ్వలేదని అన్నారు.

## అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

### - ఎమ్మెల్యే నాగమాధవి, ఎమ్మెల్సీ సురేష్‌బాబు



నెల్లిమర్ల, ఆగస్టు 13 ప్రభాతవార్త : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధిని సాధించాలని ఎంఎల్‌ఏ లోకం నాగమాధవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అంబల్ల సుధారాణి అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంఎల్‌ఏ నాగమాధవి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు శాఖలపై సమీక్ష జరిగింది.ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ నాగమాధవి మాట్లాడుతూ అధికారులు శక్తి వంచన లేకుండా, బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అన్నారు. గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అభివృద్ధి ప్రణాళికల తయారీ ప్రజా ప్రయోజన ప్రాతిపదికన తయారుచేయాలన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్య నారాయణరాజు (సురేష్‌బాబు), ఎంపీడీఓ జి.రామారావు, తహసీల్దార్ బి.సుదర్శనరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా స్కూల్ వాహనాల తనిఖీలు



మెరకముడిదాం, ఆగస్టు 13 ప్రభాతవార్త : పాఠశాలలకు పిల్లలు చేరవేసే వాహనాలకు పిట్నెస్ పరీక్షలు నిర్వహించాలని సాక్షాత్తూ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించడంతో ఇటు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల్లో వాహన చోదకుల గుండెల్లో గుబులు మొదలైంది. సోమవారం అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె సమీపంలో పాఠశాల వ్యాన్ బోల్తాపడి భవిష్య అనే చిన్నారి మృతి చెందింది. దీంతో ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని రవాణాశాఖ అధికారులకు సూచించడం జరిగింది. వివరాల్లోకి వెళితే మండలంలోని బైరిపురం, గర్భాం, మెరకముడిదాం, గరివిడిలో ఉన్న ప్రైవేటు పాఠశాలలకు ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా క్యాబ్‌లు ద్వారా ఆటోల ద్వారా విద్యార్థులకు పరిమితికి మించి వాహన చోదకులు ఎక్కిస్తున్నారు పాఠశాల యాజమాన్యాలు కూడా తమకుపట్ట నట్లుగా వ్యవహరించడం ఫీజులు వసూళ్ళకే పరిమితం అయి వారికి వత్తాసు పలుకుతున్నారు. ఇకనైనా రవాణాశాఖాధికారులు పాఠశాల వాహనాలుగా అవతారమెత్తిన ప్రైవేటు వాహనాలకు కళ్లెం వేస్తారో సాక్షాత్తూ ముఖ్యమంత్రి ఆదేశాలు పెడచెవిన పెడతారో వేచి చూడాల్సిందే.

## రెండవ రోజు కొనసాగిన పారిశుద్ధ్యం, జిపిడిపి సమావేశం



గరుగుబిల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు తారీ విజయవంతంగా పూరి కావాలంటే అందరి బాగ స్వామ్యం అవసరమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణ అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పారిశుద్ధ్యం, జిపిడిపి, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, పంచాయతీల్లో ఎల్ఈడి లైట్లు నిర్వహణ తదితర అంశాలపై సోమవారం నుంచి మూడు రోజుల పాటు న్విహించనున్న గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, కార్య దర్శులు శిక్షణా కార్యక్రమాన్ని ఎంపిడిఒ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఖచ్చితమైన ప్రణాళికలు అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి గోపాలరావు, ఏవో నాలి అర్జునరావు, సర్పంచ్‌లు కలిశెట్టి ఇందు మతి, బొంతాడ మహేశ్వరరావు, చంద్రినాయుడు, గొట్టాపు శ్రీవేణి, మండల విద్యాశాఖాధికారి నగిరెడ్డి నాగభూషణరావు, తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీకొన్న బైకు-యువకుడు మృతి




గరివిడి, ఆగస్టు 13 ప్రభాతవార్త : స్థానిక శ్రీరామ మందిర సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గరివిడి నుంచి డిఫ్ఎస్ బైకుపై వెళుతున్న ముగ్గురు యువకులు ఎదురుగా వస్తున్న లారీని బలంగా ఢీ కొట్టడంతో డిఫ్ఎస్ ప్రాంతానికి చెందిన కొంద్రు కరుణాకర్ (26) అనే ఉవకుడు అక్కడికక్కడే మృతి చెందారు. కింతాడ రేవంత్ అనే యువకుడుకి తీవ్ర గాయాలయ్యాయి. రేవంత్‌ని తొలుత చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధమ చికిత్స అనంతరం విజయనగరం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మరో యువకుడు నూకరాజుకి స్వల్ప గాయాలయ్యాయి. గరివిడి ఎస్.ఐ ఎల.దామోదరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీ డ్రైవర్‌ని పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.

## కెంబూరి కుటుంబాన్ని పరామర్శించిన పడాల



చీపురుపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెలుగు దేశం సీనియర్ నాయకులు కెంబూరి రామ్మోహనరావు కుటుంబాన్ని మాజీ మంత్రి పడాల అరుణ మంగళ వారం పరామర్శించారు. కెంబూరి రామ్మోహనరావు వంటి సీనియర్ నాయకులు మృతి పార్టీకి తీరని లోటు అని ఈ సందర్భంగా ఆమె అన్నారు. కెంబూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కిమిడి మృణాళిని జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ కోట్ల కృష్ణ పాల్గొన్నారు.

## ఎంపిడిఓ ఈశ్వరమ్మ బదిలీ



రామభద్రపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త : ఎన్నికలు నిమిత్తం రామభద్రపురం ఎంపిడిఒగా వచ్చిన సి.హెచ్.ఈశ్వరమ్మ మళ్ళీ తన సొంత జిల్లా అయిన శ్రీకాకుళం జిల్లాకు బదిలీ అయ్యారు. ఇప్పుడు ప్రస్తుతం ఇన్‌చార్జి ఎంపిడిఒగా అక్కారావు కొనసాగుతారు.

## ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలి

### - కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ డిమాండ్



నెల్లిమర్ల, ఆగస్టు 13 ప్రభాతవార్త : నెల్లిమర్ల నగర పంచాయితీలో పలుచోట్లప్రభుత్వ భూమిలో ఆక్రమణలు, అక్రమ కట్టడాలు పెచ్చుమీరుతున్నాయని వీటిని అధికారులు నియంత్రించాలని 7వ వార్డు కౌన్సిలర్,వైసిపినాయకుడు మైపాడ ప్రసాద్ అన్నారు.ఈ మేరకు నగర పంచాయితీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్‌ను కలిసి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మైపాడ ప్రసాద్ విలేకర్లతో మాట్లాడారు. అలబాన వీధిలో సర్వే నం.312లో రస్తాను ఆక్రమించి ఓ వ్యక్తి ఇల్లు నిర్మాణం చేపట్టడంతో పాటు రస్తాకు అడ్డంగా పూరిపాక నిర్మించాడని ఆయన వివరించారు. ఈ విషయంలో గతంలో అధికారులకు ఫిర్యాదు చేయడంజరిగిందని, ఇంత వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. సర్వే నం.90లో ఉన్న మెట్టపై నకిలీ పట్టాలు సృష్టించి అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని, ఆపై అధికారుల సహకారంతో ఇంటి పన్ను రసీదులను సైతం పొందుతున్నారని ప్రసాద్ ఆరోపించారు. తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే మార్గంలో సర్వే నం.66లో నకిలీ పట్టాలను చూపించి సుమారు 8 మంది ఇళ్లు, దుకాణాలు నిర్మించారని అయినా అధికారులు చర్యలు చేపట్టక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలని కౌన్సిలర్ ప్రసాద్ డిమాండ్ చేశారు.

## ఎంపిడిఓకు సన్మానం



వేపాడ, ఆగస్టు 13 ప్రభాతవార్త : మండలపరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ శ్రీకాకుళం బదిలీపై వెళ్ళిన కె.నిచ్చలను మంగళ వారం మండల పరిషత్ సిబ్బంది ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి ఉమా, పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## వైసీపీ ప్రభుత్వ హయాంలో అనేక అవకతవకలు..!

### - విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు



విజయనగరం, ఆగస్టు 13 ప్రభాతవార్త ప్రతినిధి : వైసీపీ ప్రభుత్వ హయాంలో భూములకు సంబంధించి అనేక అవక తవకలు జరిగాయని విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు విమర్శించారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లో అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆమె ఆరోపించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుంచి అన్న క్యాంటీన్లు ప్రారంభమవుతాయని, ఈ క్యాంటీన్ల నిర్వహణ కోసం పార్టీకి చెందిన వారితో పాటు వివిధ వర్గాల వారు విరాళాలు ఇవ్వడం ముదావహమని ఆమె అన్నారు. ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రెవెన్యూ సదస్సులను ప్రజలంతా వినియోగించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు,పార్టీ నాయకులు ఐవీపీ రాజు, ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్, ఆల్తి బంగారుబాబు, గంటా పోలినాయుడు,పిళ్ళా విజయకుమార్, అవనాపు విజయ్ తదితరులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా వైసీపీకి చెందిన గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న మంగళవారం పార్టీ కార్యాలయంలో అశోక్ గజపతి రాజు, అదితి గజపతి రాజు తదితరుల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

## రెవెన్యూ సదస్సులను విజయవంతం చెయ్యాలి

### - కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



విజయనగరం, ఆగస్టు 13 ప్రభాతవార్త ప్రతినిధి : ఈనెల 16వ తేదీ నుంచి 45 రోజుల పాటు జరిగే రెవెన్యూ సదస్సు లను విజయవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పిలుపు నిచ్చారు. ప్రజా ప్రతినిధులంతా ఈ సదస్సుల్లో పాల్గొనాలని ఆయన కోరారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సంబంధించి ఆయన మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, శాసనసభ్యులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సదస్సును మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈనెల 15వ తేదీన లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సులపై ముందుగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. 45 రోజుల పాటు సదస్సుల్లో తీసుకున్న వినతుల పరిష్కారానికి మరో 45 రోజుల గడువు ఉంటుం దని, 90 రోజుల తర్వాత గ్రామాల్లో ఎలాంటి రెవెన్యూ సమస్యలు ఉండకూడదని కలెక్టర్ అంబేద్కర్ స్పష్టం చేశారు. పలువురు శాసనసభ్యులు, అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## హెల్త్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని మంత్రికి వినతి



సాలూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త : గత 21 ఏళ్లగా హెల్త్ అసిస్టెంట్ (మేల్‌నర్సస్) పోస్టులు ప్రభుత్వం భర్తీ చేయలేదని నిరుద్యోగ హెల్త్ అసిస్టెంట్ నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి వినతిపత్రం అందించారు. ఈ సమస్యను పరిష్కరించే దిశగా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళాలని మంత్రికి విన్నవించారు. వెంటనే స్పందించిన మంత్రి సంధ్యారాణి సంబందిత అధికారులతో చరవాని ద్వారా మాట్లాడి అలాగే సీఎం దృష్టికి కూడా తీసుకెళ్తారని భరసా కల్పించారు.ఈ కార్యక్రమంలో నిరుద్యోగ హెల్త్ అసిస్టెంట్‌లు సత్యనారాయణ, సింహచలం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రుళ్లు తిరిగితే కేసులు తప్పవు

### - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వార్నింగ్






విజయనగరం, ఆగస్టు 13 ప్రభాతవార్త ప్రతినిధి : సహేతుకమైన కారణాలు లేకుండా అర్ధరాత్రుళ్ళు తిరిగితే కేసులు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పునరుద్ఘాటించారు. గత మూడు రోజుల్లో కారణం లేకుండా అర్ధరాత్రుళ్ళు తిరుగుతున్న 121 మందిపై కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నేరాల నియంత్రణలో భాగంగా రాత్రి గస్తీతో పాటు పెట్రోలింగ్‌లో మౌళిక మార్పులు చేసినట్లు వెల్లడించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాత్రి 11 గంటల తర్వాత ఎలాంటి వ్యాపారాలు నిర్వహించకూడదని స్పష్టం చేశారు.

**ఇద్దరిపై హత్యాయత్నం కేసు :** ఈనెల 8వ తేదీన అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో రైల్వేస్టేషన్ వద్ద భార్యాభర్తల పట్ల ఇద్దరు వ్యక్తులు అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు అడ్డుకున్న భర్తను దారుణంగా కొట్టారు. ఈ సంఘటనపై పోలీసు అధికారులు తీవ్రంగా స్పందించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనంతరం సదరు భార్యాభర్తల పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఇద్దరు వ్యక్తులను ముద్దాయిలుగా గుర్తించడంతో పాటు వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్ టౌన్ సీఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.


## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చీఫ్‌గెస్ట్‌గా మంత్రి కొండపల్లి



విజయనగరం, ఆగస్టు 13 ప్రభాతవార్త ప్రతినిధి : ఈనెల 15వ తేదీన జరుగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈమేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. ఆరోజు ఉదయం 9 గంటలకు పెరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఎగుర వేసిన అనంతరం మంత్రి కొండపల్లి తన సందేశం వెలువరిస్తారని, ఆ తర్వాత శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందచేస్తారని కలెక్టర్ వివరించారు.

## డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించాలి

### - అధికారులను ఆదేశించిన కలెక్టర్ అంబేద్కర్



విజయనగరం, ఆగస్టు 13 ప్రభాతవార్త ప్రతినిధి : విజయనగరం నగర పాలక సంస్థ పరిధిలోని మురుగు నీటి సమస్య, తాగునీటి సమస్య, విద్యుత్ తదితర అత్యవసర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజుతో కలిసి నగర పాలక సంస్థ అధికారులతో కలెక్టర్ అంబేద్కర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే అదితి మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని మురుగు నీరు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, విద్యుత్ తదితర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. నగరంలో ఆక్రమణలను తొలగించాలని ఆమె ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఆ సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు నగరంలోని ఆక్రమణలను గుర్తించి తక్షణం తొలగించాలని కమిషనర్‌ను ఆదేశించారు.

## ఆధునిక పోకడలతోనే వ్యవసాయ అభివృద్ధి



వీరఘట్టం, ఆగస్టు 13 ప్రభాతవార్త : ఆధునిక పోకడలతోనే వ్యవసాయాభివృద్ధి సాధ్యమని, ఆ దిశలోనే రైతులు పయనించాలని వ్యవసాయ శాఖ ఎడిఎ కె.రత్నకుమారి అన్నారు. మంగళవారం మండలంలోని చలివేంద్రి గ్రామంలో గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్ కార్యక్రమంలో భాగంగా పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడారు. ఇందులో భాగంగా నానో యూరియా మరియు నానో డీఏపీ ఉపయోగించు విధానాలను రైతులకు విపులంగా వివరించారు. అంతేకాకుండా ఇది వరకు చేసిన పొలంబడి కార్యక్రమం కన్నా జిఎపి (గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్) పొలంబడిలో రైతు పండించే ధాన్యంకు ఎపిఎస్ఓసిఎ సంస్థ ద్వారా సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయ పరిశోధనా స్థానం సీతంపేట నుంచి వచ్చిన ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఎన్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ సమయంలో పంట ఉడిచేటప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలు, మామూలు ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా నానో డీఏపీ వాడు మెలకువలు, పంట చీడపీడలు ఆశించకుండా నీమ్ ఆయిల్ స్ప్రేయింగ్ లీఫ్ క్లిప్పింగ్, నాట్లు వేసే విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి జక్కు సౌజన్య, ఎఈఓ కృష్ణకాంత్, ఆర్ఎస్కె సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించాలి



ఇచ్ఛాపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త : విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించాలని సిబిఎస్ఈ సీనియర్ సెకండరీ స్కూల్ సెక్రటరీ సీఈఓ జోహార్‌ఖాన్ అన్నారు. పాఠశాల మైదానంలో జాతీయ పతాకాలతో జాతీయ గీతం, జనగణమన ఆలపించారు. ఆజాద్‌కి అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా నినాదంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ రమణమూర్తి, హెచ్ఎం రషీదాసుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, ట్రాన్స్‌ఫోర్ట్ మేనేజర్ అలీంఖాన్, పీఈటీలు కైలాస్‌పండా, రాము తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హోంమంత్రిని కలిసిన ఎమ్మెల్యే మామిడి



పాతపట్నం/కొత్తూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త : పాతపట్నం నియోజకవర్గ సమస్యలపై శాసనసభ్యులు మామిడి గోవిందరావు మంగళవారం రాష్ట్ర హోం, విపతుల నిర్వహణ శాఖా మంత్రి వంగలపూడి అనితను విశాఖపట్నంలోని మంత్రి స్వగృహంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రధానంగా పాతపట్నం మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం, ఎల్ఎల్‌పేట మండలంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు, మెళియాపుట్టి మండలంలోని పోలీస్ స్టేషన్‌కు వాహన సదుపాయం కల్పన తదితర సమస్యలపై ఎమ్మెల్యే ఎంజీఆర్ హోం మంత్రి అనితకు వినతిపత్రాన్ని అందజేశారు. శాసనసభ్యులు మామిడి గోవిందరావు నియోజకవర్గ సమస్యలపై సమర్పించిన వినతులపై హోంమంత్రి అనిత సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే పాతపట్నం నియోజకవర్గాన్ని పర్యటిస్తానని తెలుపుతూ నియోజకవర్గ సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతానని హోంమంత్రి అనిత హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఎంజీఆర్ వర్గాలు స్థానిక విలేకర్లకు తెలిపాయి.

## సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో ఉచిత కంటి పరీక్షలు



కంచిలి, ఆగస్టు 13 ప్రభాతవార్త : తాను చనిపోతూ నలుగురికి జీవం పోసిన ప్రాణ దాత మల్లారెడ్డి కిరణ్‌చంద్ జ్ఞాపకార్థం ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో మంగళవారం స్థానిక ఆరోగ్య వరం కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది, నిపుణుల సౌజన్యంతో 30మంది ఆశ్రమ వృద్ధులకు 72 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించి సేవలందించారు. పరీక్షలు అనంతరం అవసరమైన వారికి ఉచిత మందులు, కళ్లజోళ్లు అందిస్తూ మానవతా ధృక్పదంతో వృద్ధులకు ఉచితంగా కంటి ఆపరేషన్ చేయుటకు భరోసా కల్పించారు. ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించి సేవలందించిన సోంపేట ఆరోగ్యవరం కంటి ఆసుపత్రి వారికి సీతయ్య ఫౌండేషన్ తరపున నిర్వాహకులు గుల్ల రమేష్, మోహనరావులు ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీకాకుళంలో బ్రాంచ్ ప్రారంభించిన ఐసీఐసీఐ బ్యాంక్

శ్రీకాకుళం, ఆగస్టు 13 ప్రభాతవార్త : శ్రీకాకుళం నగరంలోని అరసవిల్లి రోడ్డులో ఐసీఐసీఐ బ్యాంక్ కొత్త శాఖను ఏర్పాటు చేసింది. బ్రాంచి శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్, అదనపు జిల్లా మెజిస్ట్రేట్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఐఎఎస్ ప్రారంభించారు. సేవింగ్స్, కరెంట్ అకౌంట్స్, ఫిక్స్‌డ్, రికరింగ్ డిపాజిట్లు వంటి ఖాతాలు, డిపాజిట్లతో పాటు వ్యాపార రుణం, గృహ రుణం, వ్యక్తిగత రుణం, వాహన రుణం, విద్యా రుణం తదితర రుణాలు, మరియు కార్డ్ సర్వీసులు మొదలైన విస్తృత శ్రేణి సేవలను ఈ బ్రాంచ్ సమగ్రంగా అందిస్తుందని బ్యాంకు ప్రతినిధులు చెప్పారు. ఉద్యోగి టాబ్లెట్ డివైజ్ ద్వారా కస్టమర్ ఉన్న చోటే దాదాపు వంద సర్వీసులను అందించడానికి వీలు కల్పించే ట్యాబ్ బ్యాంకింగ్ సదుపాయాన్ని కూడా ఈ శాఖ అందిస్తుందని తెలిపారు.


## రాజాం పట్టణ రహదారులు పశువులకు దొడ్లు

### - చోద్యం చూస్తున్న అధికారులు



రాజాం, ఆగస్టు 13 ప్రభాతవార్త : రాజాం పురపాలక సంఘం పరిధిలో మాధవ్ బజార్ రహదారి నుంచి బొబ్బిలి వెళ్లే రహదారుల వెంబడి ప్రతినిత్యం ఆవులు సంచారం చేస్తున్నాయి. ఈ విషయంపై చాలా సార్లు కొన్ని దిన పత్రికల్లో అనేకసార్లు శీర్షికలతో ప్రచురించినా కనీసం వాటిపై అధికారులు చర్యలు తీసుకోక పోవడంపై చాలా విడ్డూరంగా ఉంది. రాత్రి వేళల్లో వందల సంఖ్యలో పశువుల సంచారం చేయడంతో వాహనదారులు స్థానికులు చాలా ఇబ్బందులు పడవల్సి వస్తోంది. ఎక్కడ ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందో భయాందోళనలతో వెళ్తున్నారు. వీటిపై కనీసం ఏ అధికారులు కూడా ఇంత వరకు చర్యలు చేపట్టలేదు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి రహదారుల వెంబడి పశువులు సంచారం చేయకుండా అరికట్టవల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం



సంతబొమ్మాళి, ఆగస్టు 13 ప్రభాతవార్త : మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందించడమే తమ లక్ష్యమని ఐసిడబ్ల్యుడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శ్రీనివాసరావు అన్నారు. మండలం హనుమంతు నాయుడుపేటలో సమగ్ర శిశు మహిళ అభివృద్ధి సేవా సంస్థ (ఐసిడబ్ల్యుడిఎస్) ఆధ్వర్యంలో మైక్రో లెండింగ్‌లో భాగంగా నిత్యవసర సరుకులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐసిడబ్ల్యు సంస్థ మన రాష్ట్రంలో రైతులు, మహిళలు యొక్క ఆర్థిక అభివృద్ధికి ఎన్నో సహాయ కార్యక్రమాలు చేపడుతుందని వాటిని ఉపయోగించుకుని రైతులు, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. మన జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు వలసలు నివారణకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కలుగజేస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 56వేల మహిళా బృందాలకు స్వయం ఉపాధి కల్పించామని తెలియజేశారు. మహిళలు స్వయం ఆర్థికాభివృద్ధికి ఆర్థికంగా సహకరిస్తూ వారి జీవనోపాధికి ఉపయోగపడే వివిధ రకాల వస్తు ఉత్పత్తి శిక్షణ, పరిశ్రమ స్థాపనకు పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు జి.శ్రీనివాసరావు, అల్లు పోలినాయుడు, శ్రీకాకుళం, విజయనగరం, డివిజనల్ మేనేజర్లు కృష్ణ, శ్రీనివాస్, సంతబొమ్మాళి, టెక్కలి మండల కోఆర్డినేటర్లు చిన్నారెడ్డి, చరణ్ వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో లక్ష్మీనారాయణకు పుష్పగుచ్ఛంతో సత్కారం



జలుమూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త : స్థానిక ఎమ్మార్వో జి.లక్ష్మీనారాయణకు శ్రీకాకుళం జిల్లా సోషల్ జస్టిస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు, బలగ రామారావు, జామన రామారావు, డి.త్రినాధరావు పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు సంఘం యొక్క సమస్యలను విన్నవించారు. ఎమ్మార్వో వాటికి స్పందించి సాధ్యమైనంత వరకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే..!

### - ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సూర శ్రీనివాసరావు



శ్రీకాకుళం, ఆగస్టు 13 ప్రభాతవార్త : అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సూర శ్రీనివాసరావు అన్నారు. ఎచ్చెర్ల అమ్మవారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారిని నమ్ముకున్న వారికి అంతా శుభమే జరుగుతుందన్నారు. అమ్మవారి కరుణా కటాక్షాలు రామగుండం నియోజకవర్గ ప్రజలపై ఉండి వారంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముకల్ల భాస్కరరావు, మెండ రాజారావు, జరుగుళ్ల శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.5 కోట్లు మంజూరు : ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, ఆగస్టు 13 ప్రభాతవార్త : ఆముదాలవలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రధాన మంత్రి ఉచ్ఛతార శిక్ష అభియాన్ (పిఎం ఉష) కింద ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐదు కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ మంగళవారం తెలిపారు. ఈ నిధులు నూతన భవనాలకు, డిగ్రీ కళాశాలలో కొత్త తరగతులు పెట్టుకోవడానికి, కంప్యూటర్, ల్యాబ్, డిగ్రీ కళాశాలకు ప్రహరీ నిర్మాణానికి ఉపయోగించాలని రవికుమార్ తెలిపారు. ఈ నిధులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌కు రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## ఏపీలోని 67 శాతం జనరల్ జెడ్‌లు తమ కలలను సాకారం చేసుకోవడానికి సోషల్ మీడియా ద్వారా ప్రేరణ

టెక్కలి, ఆగస్టు 13 ప్రభాతవార్త : వివో గ్రూప్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ.. కలలు, కెరీర్, ఆకాంక్షలపై జెన్ జెడ్ లక్షణాలు, ధోరణులపై సైబర్ మీడియా రీసెర్చ్ (సీఎంఆర్)తో ది ఐక్యూ క్వెస్ట్ రిపోర్ట్ 2024ను విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని 67 శాతం జెన్‌జెడ్‌లు తమ కలలను సాకారం చేసుకోవడానికి మరిన్ని నిధులు కావాలి. 51 శాతం మందికి అవకాశాలు లేకపోవడమే ప్రధాన అడ్డంకి.ఈ సందర్భంగా ఐక్యూ ఇండియా సీఈఓ నిపున్ మరియా మాట్లాడుతూ ఐక్యూ ప్రతి కమ్యూనికేషన్‌లో జెన్ జెడ్‌తో ప్రతిధ్వనించే అన్వేషణ స్ఫూర్తిని కలిగి ఉంటుందన్నారు. అనేక సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ సొంత అన్వేషణలో పాల్గొనడానికి వారి కలలను సాధించడానికి జెన్‌జెడ్ ప్రేరేపించడం దీని లక్ష్యమన్నారు.

## వరుస క్రమ నాట్లు విధానం వలన ప్రయోజనాలపై అవగాహన



కొత్తూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త : కొత్తూరులో ఏపీసిఎన్ఎఫ్ ప్రోజెక్ట్ సిబ్బంది మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు వసంత, దివాకర్‌ల ఆధ్వర్యంలో కొత్తూరుకు చెందిన రైతు కె.ఫల్గుణరావు తన సొంత ఎకరా విస్తీర్ణంలో వరుస క్రమంలో నాట్లు వేసినట్లు మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఎంటి సూర్యనారాయణ మాట్లాడుతూ ముందుగా వరి చిగుళ్ల తుంచి, బీజామృతంతో నారు శుద్ధి చేసి వరుస క్రమంలో నాట్లు వేశారన్నారు. వరినాట్లు వరుస క్రమంలో వేయడం వలన కలిగే ఉపయోగాలను రైతు కె.ఫల్గుణరావు తెలుసుకుని గత 2 సంవత్సరాల నుంచి వరుస క్రమంలో నాట్లు వేస్తున్నట్లు రైతు తన అనుభవాలను వ్యక్తం చేశారు. కషాయాలు పిచికారి చేయడానికి సులువుగా ఉంటుందన్నారు. రైతు అనుభవాలను చూసి ఐదుగురు పక్క రైతులు కూడా ఈ విధానాన్ని అనుసరించడం విశేషం. కార్యక్రమంలో ఎపిసిఎన్ఎఫ్ ప్రోజెక్ట్ సిబ్బంది మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు వసంత దివాకర్ యూనిట్ ఇన్‌చార్జ్‌లు చిన్నమ్మి, రవి ఐసిఆర్‌పిలు భూదేవి, రమణమ్మ, మాధవి, ముఖలింగం మరియు రైతులు హాజరయ్యారు.

## హరిశ్చంద్రపురం పంచాయతీ అభివృద్ధి నిధులు మంజూరు చేయాలి

### - రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కోరిన మాజీ సర్పంచ్ శైలజ




కోటబొమ్మాళి, ఆగస్టు 13 ప్రభాతవార్త : మండలంలో గల హరిశ్చంద్రపురం పంచాయతీలో నెల కొన్న సమస్యలకు, అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో మాజీ సర్పంచ్, టెక్కలి నియోజకవర్గ తెలుగు యువత మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యనారాయణ కోరారు. గత వైసీపీ పాలనతో పంచాయతీలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, ముఖ్యంగా శివారు గ్రామాలకు సరైన రహదారులు లేకపోవడంతో హరిశ్చంద్రపురం పాఠశాలకు వచ్చే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె అచ్చెన్నాయుడుకు వివరించారు. అలాగే ఇటీవల జరిగిన విద్యా కమిటీ ఎన్నికల్లో తమ పంచాయతీ పరిధిలో గల ఐదు పాఠశాలల్లో టీడీపీకి చెందిన వారు విద్యాకమిటీ చైర్మన్‌లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని అచ్చెన్నాయుడుకు వారిని పరిచయం చేశారు. వారికి అచ్చెన్నాయుడు, శైలజ, పంచాయతీ టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీకి చెందిన పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

## రియల్‌మీ ప్రపంచాన్ని తొందరగా ఛార్జ్ చేసే ఆధునికతతో 320 డబ్ల్యు సూపర్ సోనిక్ ఛార్జ్

గార, ఆగస్టు 13 ప్రభాతవార్త : రియల్‌మీ అనేది భారత యువతలో అత్యంత పేరు గాంచిన అత్యుత్తమ బ్రాండ్. ఈ రోజు రియల్‌మీ తన తర్వాత తరం 320 డబ్ల్యు చార్జింగ్ టెక్నాలజీని పరిశ్రమలో ప్రమాణాలకు అనుగుణంగా మరలా నిర్వహించింది. 320 డబ్ల్యు సూపర్ సోనిక్ చార్జ్ శక్తి, భద్రత మరియు తొందర చార్జ్ చేసే టెక్నాలజీని తీసుకుని వస్తోంది మరియు పరిశ్రమలో వినియోగదారుల అనుభవాలను కొత్త ఎత్తులకు తీసుకుని వెళ్తుంది.320 డబ్ల్యు సూపర్ సోనిక్ చార్జ్ రియల్‌మీ యొక్క ఇంకొక తిరుగులేని తొందరగా చార్జ్ చేసే సామర్థ్యాన్ని అందిస్తుంది మరియు అది బ్రాండ్ యొక్క పరిచయాన్ని ఎక్కడా లేని విధంగా 240 డబ్ల్యులతో రియల్‌మీ జీటీ3ని 2023 ఫిబ్రవరిలో లాంచ్ చేయనుంది. టెక్నాలజీ యొక్క కొత్త ఆధునీకరణలను వినియోగదారుల అవసరాలతో జోడించి రియల్‌మీ అత్యధిక పనితీరుని అందించే ఉత్పత్తులుగా తయారు చేస్తాయి మరియు ఇది అభిమానుల మరియు వినియోగదారుల అనుభవాలను ప్రాపంచకంగా మెరుగుపరుస్తాయి మరియు మీరు ఊహించని టెక్నాలజికల్ చొరవలను అందిస్తాయి.

## కస్తూర్బా బాలిక విద్యాలయాన్ని సందర్శించిన న్యాయమూర్తి ప్రసన్నలత



జలుమూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త : స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని కోటబొమ్మాళి కోర్టు న్యాయమూర్తి ప్రసన్నలత మంగళవారం సందర్శించారు. కేజీబీవీ పాఠశాలలో వంట శాలను, తరగతి గదులను, అనంతరం విద్యార్థినిల స్నానపు గదులు, మరగుదొడ్లు పరిశీలించారు. పాఠశాల రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని ప్రిన్సిపాల్ యశోదకు ఆదేశించారు. కార్యక్రమంలో కోటబొమ్మాళి న్యాయవాద సంఘం అధ్యక్షులు ఎల్.శ్రీనివాసరావు, బి.మాధవరావు, ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గురుకులంలో మిగులు సీట్లు భర్తీకి దరఖాస్తులాహ్వానం

పాతపట్నం, ఆగస్టు 13 ప్రభాతవార్త : పాతపట్నంలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల విద్యాలయంలో మిగులు సీట్లు భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వి.అర్చన తెలిపారు. ఎస్సీ కేటగిరిలో 5వ తరగతిలో 23 సీట్లు, 6వ తరగతిలో 16 సీట్లు, 7వ తరగతిలో 1 సీటు 9వ తరగతిలో 2 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో ఎస్సీ కేటగిరిలో 7వ సీట్లు బైపిసిలో 1 సీటు ఉన్నాయని ఆమె తెలిపారు. సీట్లు కావల్సిన వారు ఈ నెల 14న ఉదయం 10 గంటలకు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతో గురుకులంలో హాజరు కావాలని సూచించారు. సీట్లుకు మించి అధికంగా విద్యార్థులు హాజరైతే పరీక్షా విధానాన్ని బట్టి సీట్లు కేటాయిస్తామని ఆమె తెలిపారు.

శ్రీకాకుళం వార్త



## లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారానికి కృషి

### - జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్న లత



కోటబొమ్మాళి, ఆగస్టు 13 ప్రభాతవార్త : సెప్టెంబర్ 14వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో రాజీ పడదగ్గ క్రిమినల్, సివిల్, భార్యభర్తల కేసులు వరకట్న నిషేద కేసులు లాంటివి రాజీ పడే కేసులను ముందుగానే గుర్తించి ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ చేయాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి మండల న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు బీఆర్ఎం ప్రసన్నలత అన్నారు. మంగళవారం ఆమె న్యాయవాదులు, పోలీస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. రాజీ పడదగ్గ కేసులను ముందుగానే గుర్తించి చర్చలు జరిపి లోక్‌అదాలత్ ద్వారా రాజీ చేస్తామని చెప్పాలన్నారు. పోలీస్‌శాఖ అధికారులు కూడా ఇదే విధంగా ముందుగానే కేసులను గుర్తించి పార్టీల మధ్య చర్చలు జరిపి ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ చేసి జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ బి.నారాయణరావు కారయదర్శి తిరుమలరావు, తిరుపతి, అచ్చంనాయుడు, పల్లి వాసుదేవరావు, ఎస్.అప్పలనాయుడు, వెంకటరావు, వెలమల అప్పలనాయుడు, కె.మన్మథరావు, కానిస్టేబుల్, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## నిషా రహిత భారతదేశం లక్ష్యం



ఆముదాలవలస, ఆగస్టు 13 ప్రభాతవార్త : నిషా రహిత భారతదేశం దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ఎం.నాగేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు తెలిసీ తెలియని వయసులో చెడు వ్యసనాలకు లోనవుతున్నారని, సిగరెట్‌తో ప్రారంభించి తర్వాత ఆల్కహాల్, డ్రగ్స్‌కు కూడా అలవాటు పడుతున్నారని అన్నారు. యువత చక్కగా చదువుకుని ప్రయోజకులు కావాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం అధికారి రమేష్ సాహు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం నిరోధించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అధ్యాపకులు ఆకెళ్ల రామారావు, శ్రీనివాసరావు, విజయ, వినోద్‌రాజు, గౌతమి వీణ, సంగీత, విజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోర్టు ఉత్తర్వులు మేరకు ఆక్రమణ తొలగింపు



కాశీబుగ్గ, ఆగస్టు 13, ప్రభాతవార్త : కోర్టు ఉత్తర్వులు మేరకు పురపాల సంఘ అధికారులు ఆక్రమణలు తొలగింపును చేపట్టారు... కాశీబుగ్గ ఆంధ్రా బ్యాంకు రోడ్డ లో కోర్టు144/2005 ఉత్తర్వులు మేరకు ఆక్రమణలను తొలగించిన మున్సిపల్ అధికారులు. 2005లో ఆంధ్ర బ్యాంకు వద్ద రోడ్డుకు అడ్డంగా దుకాణాలు పెట్టడంతో అధికారులు తొలగించే సమయంలో కొంతమంది స్థలం మాదే అంటూ కోర్టుకువెళ్లారు... గత ప్రభుత్వ సమయంలో ఆ రోడ్డు మొత్తం అభివృద్ధి చేసి మంచిగా 80 అడుగుల రోడ్ వేసినప్పటికీ, ఈ స్థలం కోర్ట్ పరిధిలో ఉండటం వల్ల .. ఈ ప్రాంతాన్ని విడిచిపెట్టారు.. అయితే ఇప్పుడు కోర్టు నుంచి ఈ రోడ్ మున్సిపాలిటీ కు సంబంధించినదే అని వచ్చిన ఆదేశాల మేరకు ఆంధ్ర బ్యాంక్ రహదారి వద్ద దుకాణాలను పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కమిషనర్ నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఆక్రమణకు గురైన దుకాణాలను జెసిబిల తో తొలగించారు.. ఈ సందర్భంగా ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా స్థానిక పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమం లో పోలీసులు,రెవిన్యూ, మున్సిపాలిటీ, సచివాలయ సిబ్బంది భారీగా పాల్గొన్నారు.




## డెంగ్యూ వ్యాధితో పీజీ విద్యార్థి మృతి

కోటబొమ్మాళి, ఆగస్టు 13 ప్రభాత వార్త : మండలం నిమ్మాడ కాలనీకి చెందిన కొంచాడ నీలమ్మ (22) డెంగ్యూ వ్యాధితో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. నీలమ్మ పీజీ వరకు చదువుకొని, విజయనగరంలో పోటీ పరీక్షలు కోసం కోచింగ్ తీసుకుంటుంది. నీలమ్మ ఈనెల 1న పించనుకోసం స్వగ్రామానికి వచ్చింది. ఆమెకు ఈనెల 10న జ్వరం రావడంతో గ్రామంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి చికిత్స కోసం వెళ్లగా అక్కడ వైద్యులు రక్త పరీక్షలు నిర్వహించి ప్లేట్‌లేట్స్ తక్కువగా ఉన్నాయని వెంటనే టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలని డాక్టర్ సూచించారు. అయితే టెక్కలి అసుప్రతిలో మేము వెళ్లేసరికి వైద్యులు అందుబాటులో లేకపోడంతో మరుచటి రోజు కూడా ఆదివారం కావవటంతో ఇక్కడకి వైద్యులు అందుబాటులో ఉండరని తెలుసుకొని నరసన్నపేటలో ఓ ప్రైవేటు అసుప్రతిలో చేర్పించగా వారు పరీక్షలు నిర్వహించి డెంగ్యూ వ్యాధి సోకిందని, వెంటనే శ్రీకాకుళం రిమ్స్‌కు వెళ్ళాలని వారు సూచించారని, దీంతో మేము నీలమ్మను శ్రీకాకుళం రిమ్స్ అసుప్రతికి తరలించగా అమె చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిందని బంధువులు తెలిపారు.

## మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తూ కొవ్వాడ అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం

### - ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్




రణస్థలం, ఆగస్టు 13 ప్రభాత వార్త : మత్యకారుల సమస్యలను పరిష్కరిస్తూ కొవ్వాడ అనువిద్యుత్ ప్రాజెక్ట్‌కు సహకారం అందిస్తామని ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, మత్యశాఖ మంత్రి కింజరాపు అచ్చేనాయుడు అధ్యక్షతన శ్రీకాకుళం మున్సిపాలిటీ, ఎచ్చెర్ల నియోజకవర్గం వర్గ పరిధిలో కొవ్వాడ అణుప్రాజెక్ట్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొవ్వాడ ప్రాజెక్ట్‌కు కేటాయించిన నిధులు ఇదివరలో కొంతమేర పక్కదారి పట్టినట్లు తెలుస్తోందని.. కొవ్వాడ నిధులు ఐరవాతముల కనిపిస్తోందని.. అయితే నిధులు వృధా చేయరాదన్నారు. ఈ సందర్భంగా కొవ్వాడ భూ సేకరణ డిటి లక్ష్మణమూర్తి, ఎన్‌స్పెషల్ అధికారి ప్రాజెక్ట్ కోసం 2079 ఎకరాలు సేకరించడం జరిగిందని.. ధర్మవరంలో 190 ఎకరాలు పునరావాసం కోసం కేటాయించిగా.. వెంకటరావు పేట రెవిన్యూ పరిధిలో 240 ఎకరాలు టౌన్‌షిప్ కోసం ప్రతిపదిస్తున్నట్లు వివరించారు. సిబ్బంది కొరత, కొవ్వాడ మత్యాకారుల కొన్ని సమస్యలు పెండింగ్ పనుల వలన ప్రాజెక్ట్ పనులు ముందుకు వెళ్లడం లేదని అధికారులు వివరించారు. అయితే జిల్లా కలెక్టర్, శాసనసభ్యులతో సమావేశం నిర్వహించి ప్రాజెక్ట్ పనులు ప్రారంభించాలని మంత్రి సూచించారు. అనంతరం శాసనసభ్యులు ఈశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల ప్రాజెక్ట్ పరిధిలో ప్రహరీగోడ నిర్మించాల్సి ఉండగా యూత్ ప్యాకేజీ విషయంలో కొన్ని సమస్యలు ఉన్నాయని.. ధర్మవరంలో జెట్టి నిర్మాణం అడుగుతున్నారని వివరించారు. అయితే స్థానిక మత్యాకారుల సమస్యలను పరిష్కరించి ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయిస్తానని తెలిపారు. అలాగే నియోజకవర్గం పరిధిలో అక్రమ క్వారీలు నిరహిస్తున్నారని.. తోటపల్లి, మడ్డువలస, నారాయణపురం కాలువలు నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని ఎమ్మెల్యే కొరడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, Service No.16021667X, Rank: NK, Name: CHALLA APPARAO S/o CHALLA SRIRAMULU Residing at D.No: 14-2, Ronanki Village, Naira Post, Srikakulam Mandalam, Srikakulam - Dist, A.P. PIN – 532185. Have Changed my Wife name from BHARATHI to CHALLA BHARATHI vide Affidavit dated:13.08.2024. For all purpose.

# యాంటీ డోపింగ్‌లో.. బ్యాడ్మింటన్ ప్లేయర్ ప్రమోద్ భగత్‌పై వేటు



**ఢిల్లీ:** టోక్యో-2020 పారా ఒలింపిక్స్ క్రీడల్లో స్వర్ణ పతకం గెలిచిన భారత్ బ్యాడ్మింటన్ స్టార్ ప్లేయర్ ప్రమోద్ భగత్‌పై వేటు పడింది. యాంటీ డోపింగ్‌కు సంబంధించిన దానిపై 18 నెలల పాటు అతనిపై నిషేధం విధిస్తూ బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ నిర్ణయం తీసుకుంది. యాంటీ డోపింగ్ నియమావళిని ఉల్లంఘించిన నేపథ్యంలో వేటు వేయాల్సి వచ్చిందని వరల్డ్ ఫెడరేషన్ ప్రకటించింది. 12 నెలల వ్యవధిలోనే 35 ఏళ్ల షట్లర్ భగత్ మూడు సార్లు పరీక్షలో విఫలమైనట్లు కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఆఫ్ స్పోర్ట్ తెలిపింది. దీంతో ప్రమోద్ భగత్ పారిస్ 2024 పారా ఒలింపిక్ గేమ్స్‌కు దూరమయ్యాడు. భగత్ చేసిన అప్పీన్‌ను సీఏఎస్ అప్పీల్స్ డివిజన్ జూలై 29వ తేదీన రద్దు చేసింది. దీంతో తాజాగా అతనిపై అనర్హత వేటు వేస్తూ తక్షణం ఇది అమల్లోకి వర్తిస్తుందని వెల్లడించింది. కాగా ఇటీవల థాయ్‌ల్యాండ్‌లో జరిగిన పారా బ్యాడ్మింటన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో ఎస్‌ఎల్3 టైటిల్‌ను ప్రమోద్ భగత్ నిలబెట్టుకున్నాడు. ఫైనల్లో అతను ఇంగ్లండ్‌కు చెందిన డానియల్ బేతల్‌ను ఓడించాడు. 14-12, 21-15, 21-15 స్కోరుతో డానియల్‌పై భగత్ గెలిచాడు. సింగిల్స్‌లో నాలుగు సార్లు ప్రపంచ టైటిళ్లు అతను సొంతం చేసుకున్నాడు.

## అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ నుండి తప్పుకున్న శ్రీజ



**ఢిల్లీ:** భారత్ నెంబర్ వన్ టేబుల్ టెన్నిస్ (టీటీ) ప్లేయర్, తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యూటీటీ) సీజన్ నుండి తప్పుకుంది. ఒత్తిడి కారణంగా ఈ నెల 22వ తేదీన ప్రారంభం కానున్న అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ సీజనుకు తాను దూరం అవుతున్నట్లు ఆమె ప్రకటించింది. ఇటీవల పారిస్ ఒలింపిక్స్-2024 టేబుల్ టెన్నిస్ మహిళల సింగిల్స్‌లో ప్రీక్వార్టర్స్‌కు చేరి ఆకట్టుకున్నా 26 ఏళ్ల శ్రీజ ఆరు వారాల పాటు విశ్రాంతి తీసుకోనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ అల్టిమేట్ టేబుల్ టెన్నిస్‌లో ఆడలేకపోవడం బాధగా ఉందని తెలిపింది. అయితే వైద్యులు తనకు విశ్రాంతి అవసరమని సూచించడంతో సీజన్ నుండి తప్పుకోక తప్పడం లేదని పేర్కొంది. లీగ్‌లో శ్రీజ జైపూర్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాల్సి ఉండగా, ఆమె స్థానంలో ఫ్రాంచైజీ నిత్యశ్రీ మణిని ఎంపిక చేసుకుంది.

## రిటైర్ అయిన క్రికెటర్ల కోసం ప్రత్యేక టి 20 లీగ్

### ఐపిఎల్ తరహాలో మరో ఫ్రాంచైజీ లీగ్‌కు బిసిసిఐ




**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) తరహాలోనే మరో ఫ్రాంచైజీ లీగ్‌కు భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) శ్రీకారం చుడుతోంది. అయితే ఈ టీ 20 టీగ్ రిటైర్ అయిన క్రికెటర్ల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తోంది. ఇందుకు వేలం ప్రాతిపదికన ఆటగాళ్లను కొనుగోలు చేసి జట్లను ఎంపిక చేసుకునే అవకాశం ఫ్రాంచైజీలకు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు కూడా రిటైర్మెంట్ ప్రకటించిన ఆటగాళ్లలో కొందరు లెజెండ్స్ లీగ్ క్రికెట్ వంటి పొట్టి ఫార్మాట్ టోర్నీల ద్వారా రీ ఎంట్రీ ఇస్తున్నారు. యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్, సురేశ్ రైనా, ఇర్ఫాన్ పఠాన్, యూసఫ్ పఠాన్ తదితర మాజీలు ఇందులో భాగమవుతున్నారు. అయితే ఇలా ప్రైవేటు లీగ్‌లలో కాకుండా భారత్ క్రికెట్ బోర్డు నేతృత్వంలోని లీగ్‌లో ఆడాలని భారత్ మాజీ క్రికెటర్లు బిసిసిఐకు విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో బిసిసిఐ మాట్లాడుతూ టీ 20 లీగ్ నిర్వహణకు సంబంధించి మాజీ క్రికెటర్ల నుండి ప్రతిపాదన వచ్చిందని స్పష్టం చేశారు. ఈ ప్రపోజల్‌ను పరిగణనలోకి తీసుకుని అందుకు సాధాసాధ్యాలను పరిశీలించే ప్రక్రియ జరుగుతోందని వెల్లడించారు. అయితే భారత్ క్రికెట్ బోర్డు ఐపీఎల్‌తో పాటు, మహిళా ప్రీమియర్ లీగ్‌ను కూడా నిర్వహిస్తోంది. వీటికి తగినట్లుగా ఈ సారి ఐపీఎల్ మెగా వేలం కూడా జరగబోతోంది. ఈ నేపథ్యంలో ఈ రెండు లీగ్‌ల నిర్వహణ, వేలానికి సంబంధించిన పనుల్లో బిసిసిఐ బిజీగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో మాజీ క్రికెటర్లు ప్రతిపాదించినట్లు లెజెండ్స్ లీగ్ నిర్వహించడం ప్రశ్నార్థకమే అవుతోంది.

# పారిస్‌లో భారత్ టాప్ రికార్డులు

## మెడల్స్ లేకున్నా రివార్డులే ఘనం




**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ అథ్లెట్లు ఆశించిన స్థాయిలో మెడల్స్ తీసుకురాకపోయినా, ప్రతిష్టాత్మమైన రివార్డులు మాత్రం తెచ్చిపెట్టారు. మరి కొందరు అథ్లెట్లు తమ రికార్డులు తామే బ్రేక్ చేశారు. ఈ ఒలింపిక్స్‌లో ఇండియా 16 క్రీడాంశాల్లో 117 మంది క్రీడాకారులు జంబో టీమ్‌గా పాల్గొన్నా కేవలం 6 పతకాలకు మాత్రమే పరిమితమయ్యారు. వీటిలో ఒక రజతం, 5 కాంస్య పతకాలు ఉన్నాయి. ఇందులో ఒక్కటి కూడా స్వర్ణం సాధించ లేకపోయారు. అయితే రివార్డులు, రికార్డులు మాత్రం సాధించారు. స్వాతంత్ర్యానంతరం ఒకే ఎడిషన్‌లో మల్టీపుల్ మెడల్స్ సాధించిన తొలి ఇండియన్‌గా మను బాకర్ నిలిచారు. 1900లో నార్మన్ ప్రిచర్డ్ కూడా ఈ ఘనత సాధించాడు. ఈ ఒలింపిక్స్‌లో మహిళల 10 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో కాంస్యం, మిక్స్‌డ్ 10 మీటర్ల పిస్టల్ ఈవెంట్లో సరబ్ జోత్ సింగ్ జోడీతో కలిసి మరో కాంస్యాన్ని గెలుచుకుని రికార్డు సృష్టించింది. అలాగే ఈ ఒలింపిక్స్ వేదికగా హాకీలో భారత్‌కు కాంస్యం తెచ్చిపెట్టడంలో హర్మన్ ప్రీత్ సింగ్ కీకంగా వ్యవహరించాడు. ఇండియా సాధించిన 15 గోల్స్‌లో 10 గోల్స్ అతను చేసినవే. ఇక భారత్ షూటింగ్‌లో 2012 తర్వాత మరో 12 ఏళ్ల అనంతరం తొలిసారిగా పతకాన్ని సాధించింది. ఇక 2008లో రెజ్లర్ సుశీల్ కుమార్ భారత్‌కు రజతాన్ని సాధించాడు. అప్పటి నుండి ఒలింపిక్స్‌లో వరుసగా ఈ ఈవెంట్‌లో పతకాలు వస్తున్నాయి. అలా ఈ పారిస్ ఒలింపిక్స్‌లో రెజ్లర్ సెహ్రావాత్ పతకాన్ని సాధించి ఆ ఆనవాయితీని కొనసాగించాడు. దీంతో ఒలింపిక్స్ చరిత్రలో రెజ్లింగ్‌లో భారత్‌కు ఇది ఎనిమిదో పతకం. కాగా అర్జున్ బబుటా, మీరాబాయి చాను, లక్ష్యసేన్, అనంత్ జీత్ సింగ్ నారుకా-మహేశ్వరీ చౌహాన్‌ల మిక్స్‌డ్ షూటింగ్ టీం, ఆర్చర్లు అంకితా బకత్-బొమ్మదేవర ధీరజ్ పతకానికి ఒక్క అడుగు దూరంలో (3వ స్థానం కాంస్యం) అంటే నాలుగో స్థానంలో నిలిచారు. ఫైనల్ చేరడానికి ముందు బౌట్స్‌లో వరుసగా మూడింటిలోనూ విజయం సాధించిన వినేశ్ ఫోగాట్, ఫైనల్ బౌట్‌కు ముందు 100 గ్రాముల బరువు ఎక్కువగా ఉండటంతో అనర్హత వేటుకు గురై పోటీ నుండి నిష్క్రమించాల్సి వచ్చింది. జపాన్‌కు చెందిన యూ సుసాకీ ఇంటర్నేషనల్ పోటీల్లో ఒక్క సారి కూడా ఓడింది లేదు. పారిస్ ఒలింపిక్స్‌లో వినేశ్ ఫోగాట్‌తో తలపడ్డాక ముందు 82-1గా మారిపోయింది. ఒలింపిక్స్‌లో ఆస్ట్రేలియాపై 52 సంవత్సరాల తర్వాత ఇండియా విజయాన్ని నమోదు చేసింది. 1972 తర్వాత కంగారూలను 3-2 తేడాతో ఓడించి చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. కాగా 21 సంవత్సరాల 24 రోజుల వయస్సు ఉన్న రెజ్లర్ అమన్ సెహ్రావత్ వ్యక్తిగత ఈవెంట్‌లో ఒలింపిక్ పతకం సాధించిన అతి పిన్న వయస్కుడిగా ఘనత సాధించాడు. అంతకంటే ముందు ఈ ఘనతను 21 సంవత్సరాల ఒక నెల 14 రోజుల వయస్సున్నప్పుడు పివి సింధు సాధించింది. టోక్యో ఒలింపిక్స్‌లో వెయిట్ లిఫ్టింగ్‌లో కాంస్య పతకం సాధించిన మీరా బాయి చాను మల్టిపుల్ మెడల్‌స దక్కించుకున్న నీరజ్ చోప్రా, మను బాకర్, హాకీ టీం జాబితాలో చేరే అవకాశాన్ని 2 కెజీల దూరంలో చేజార్చుకుంది. 114 కేజీలను ఎత్తాల్సి ఉండగా, చివరిగా వేసిన 2 కేజీల బరువును ఎత్త లేకపోయింది.

# ఆస్ట్రేలియా పర్యటన ఖరారు

## 32 యేళ్ల తర్వాత 5 టెస్ట్‌ల సిరీస్

### 1991-92లో ఆసిస్‌తో భారత్ చివరి టెస్ట్ మ్యాచ్‌లు




**ఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటను టీమిండియా షెడ్యూల్ ఖరారైంది. 2024-25 సంవత్సరంలో మూడు దశాబ్దాల తర్వాత ఇప్పుడు ఆసిస్‌తో టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరగనున్నదంతో ఆస్ట్రేలియా పర్యటన టీమిండియాకు ప్రత్యేకతను కలిగిస్తోంది. ఆస్ట్రేలియా, టీమిండియా జటన మధ్య 2024-25లో మళ్లీ 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్ జరుగనున్నాయి. చివరిసారిగా 1991-92 ఆస్ట్రేలియా పర్యటనలో భారత్-ఆసిస్ మధ్య 5 టెస్టుల సిరీస్ జరిగింది. ఈ టీమ్ ఇండియా పర్యటనలో షేన్ వార్న్ అరంగేట్రం చేశాడు. ఈ టూర్‌లో ఆడిన ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా 4-0తో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ప్రస్తుత టీమ్ ఇండియాలోని ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆ సమయంలో భారత్ క్రికెట్ జట్టులో భాగం కాలేదు. అప్పుడు భారత్, ఆసిస్ మధ్య చివరి 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరిగినప్పుడు రోహిత్ శర్మ వయస్సు కేవలం 5 సంవత్సరాలు, విరాట్ కోహ్లీ వయస్సు 4 సంవత్సరాలు కావడం గమనార్హం. దీంతో రెండు జట్ల మధ్య జరగనున్న ఈ సిరీస్‌కు ఎంతో ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. 32 ఏళ్ల తర్వాత ఇప్పుడు ఇరు జట్లు 2024-25లో మొదటిసారి 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను ఆడబోతున్నాయి. దీనికి సంబంధించి 5 టెస్టుల సిరీస్ షెడ్యూల్ కూడా విడుదలైంది. రోహిత్ శర్మ కెప్టెన్సీలో జరుగనున్న ఈ పర్యటనలో 5 టెస్టుల సిరీస్ ఈ ఏడాది నవంబరులో ప్రారంభమై 2025 జనవరి వరకూ కొనసాగుతుంది.

**నవంబరు 22 నుండి జనవరి 7 వరకూ టెస్ట్ సిరీస్**

ఇకభారత్, ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్‌ను పరిశీలిస్తే మొద టి టెస్టు నవంబరు 22 నుండి 26వ తేదీ వరకూ ఆస్ట్రేలియా లోని పెర్త్‌లో జరుగుతుంది. రెండవ టెస్ట్ డిసెంబరు 6వ తేదీ నుండి 10వ తేదీ వరకూ అడిలైడ్‌లో డే అండ్ నైట్ మ్యాచ్‌లు, మూడో టెస్టు డిసెంబరు 14వ తేదీ నుండి 18వ తేదీ వరకూ బ్రిస్బేన్‌లో, నాల్గవ టెస్ట్ డిసెంబరు 26వ తేదీ నుండి 30వ తేదీ వరకూ మెల్బోర్న్‌లోను, ఐదవ టెస్ట్ జనవరి 3వ తేదీ నుండి 7వ తేదీ వరకూ సిడ్నీలోనూ జరగనున్నాయి. ఈ 5 టెస్టుల సిరీస్‌లో ఒక టెస్టు మ్యాచ్‌లు మాత్రం పగలు, రాత్రి జరుగుతాయి. భారత్ వెలుపల టీమిండియాకు ఇది రెండో డే అండ్ నైట్ టెస్టు కావడం విశేషం. దీనికి ముందు కూడా టీమిండియా ఆస్ట్రేలియాతో డే అండ్ నైట్ టెస్ట్ ఆడింది. అయితే అందులో భారత్ జట్టు ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది.

# గ్రీన్ ఎనర్జీ కోసం పన్ను రాబడి ముఖ్యం

## నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** దేశంలో పునరుత్పాదక శక్తి పెంపుదలపై దృష్టిసారించిన నేపథ్యంలో గ్రీన్ పవర్ కోసం వివిధ ఆవిష్కరణలకు సంబంధించి గ్లోబల్ ఫండ్స్ అందుబాటులో లేనప్పుడు పన్ను రాబడి ద్వారా వచ్చే నిధులు ఈ రంగానికి ఉపయోగపడుతాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆగస్టు 13న చెప్పారు. భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లో మాట్లాడిన ఆమె, పన్నులను సున్నాకు తీసుకురావాలని నేను కోరుకుంటున్నాను. కానీ దేశం ముందున్న సవాళ్ల కారణంగా భారతదేశ పన్నులను శూన్యంగా చేయలేదని ఆమె అన్నారు. భారత్ స్వంత నిధులతో శిలాజ ఇంధనం నుంచి పునరుత్పాదక శక్తికి మారడానికి ముందుకు సాగుతుంది. ఈ దిశగానే భారీగా పెట్టుబడులు పెడుతోంది. దీనికోసం ప్రపంచ నిధులకు వేచి ఉండలేము. పునరుత్పాదక శక్తి పరివర్తన స్థిరంగా ఉండాలంటే, వినూత్న పరిష్కారాలు అవసరం. పన్నుల ద్వారా వచ్చే డబ్బును పరిశోధనలకు నిధులు సమకూర్చేందుకు చాలా ముఖ్యం అని నిర్మలా సీతారామన్ అన్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం ఇంధన నిల్వలో అగ్రగామిగా ఉండాలి. సౌరశక్తిని నిల్వ చేసుకునే సామర్థ్యం మనకు లేదు. దీనికి నిల్వ చేయడానికి బ్యాటరీ సామర్థ్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. బ్యాటరీ నిల్వలో భారతదేశం ముందంజలో నిలిచే వరకు, దేశం బొగ్గు, ముడి చమురు వంటి శిలాజ ఇంధనాలపై ఆధారపడి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి మాట్లాడుతూ, 2024 మార్చిలో ఏఐ సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి రూ.10,300 కోట్ల కంటే ఎక్కువ కేటాయింపులను కేబినెట్ ఆమోదించిందని చెప్పారు. అంతేకాకుండా సెమీ కండక్టర్ చిప్‌ల అసెంబ్లీ, టెస్టింగ్, ప్యాకేజింగ్ కోసం భారతదేశం మూడు యూనిట్లను ఏర్పాటు చేసినట్లు సీతారామన్ అన్నారు.



# మోర్గాన్ స్టాన్లీ నుంచి అదానీ గ్రూప్‌నకు ఊరట!

**వాషింగ్టన్, ఆగస్టు 13:** అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ నుంచి రెండో విడత ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్‌నకు మోర్గాన్ స్టాన్లీ కేపిటల్ ఇంటర్నేషనల్ (ఎంఎస్‌సిఐ) ఊరటనిచ్చింది. ఇప్పటి వరకు ఆ గ్రూపు విషయంలో విధించిన ఆంక్షలను తొలగిస్తున్నట్లు పేర్కొంది. 'ఆగస్టు 2024 నుంచి ఇండెక్స్ రివ్యూలో మార్పులు చేస్తున్నాం. అదానీ గ్రూప్, దానికి సంబంధించి సెక్యూరిటీలను నంబర్ ఆఫ్ షేర్స్, (ఎన్‌వోఎస్), ఫారెన్ ఇన్‌క్లూసన్ ఫ్యాక్టరీ (ఎఫ్ఐఎఫ్), డొమెస్టిక్ ఇన్‌క్లూసన్ ఫ్యాక్టరీ (డిఐఎఫ్) వీటి పరిధిలోకి తీసుకొస్తున్నాం. వీటిని గతంలో వాయిదా వేసిన విషయం విదితమే. ఎంఎస్‌సిఐ అదానీ గ్రూప్, దాని అనుబంధ సెక్యూరిటీల రివ్యూను కొనసాగిస్తుంది. వీటిల్లో ఫ్రీఫ్లోట్ షేర్లు కూడా ఉంటాయి అని ఎంఎస్‌సిఐ ఒక ప్రకటనలో పేర్కొంది. తాజాగా మోర్గాన్ స్టాన్లీ నిర్ణయంతో అదానీగ్రూప్‌లోకి విదేశీ పెట్టుబడులు వచ్చేందుకుమార్గం మరింత తేలికైంది. వచ్చే కొన్ని వారాల్లో దాదాపు రూ.10వేల కోట్ల పెట్టుబడులు రావచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో పాటు వేర్వేరు పెట్టుబడిదారులు ఈ గ్రూపులో ఇన్వెస్ట్ చేయడం కూడా పెరుగుతుంది. ఈ ప్రకటనతో అదానీగ్రూప్ షేర్ల మెజార్టీ కంపెనీల వాటాలు మంగళవారం లాభాల్లో ట్రేడింగ్‌ను మొదలుపెట్టాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు మాత్రం ఒకశాతం వరకు నష్టపోయాయి. గత శనివారం సెబి ఛైర్మన్ మాధబి పురి బచ్‌పై అమె రికా షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్‌తో సంబంధాలు ఉన్నాయని పేర్కొంది. హిండెన్‌బర్గ్ ఆరోపణలు, సెబి విశ్వసనీయతపై దాడి అని, తమ వ్యక్తిత్వ హననానికి చేస్తున్న ప్రయత్నం అంటూ మాధవి, ఆమె భర్త ధావల్ పేర్కొన్న గంటల వ్యవధిలోనే హిండెన్‌బర్గ్ మరోసారిస్పందించింది. ఆమెకు వాటాలున్న కన్సల్టింగ్ సంస్థలకు సంబంధించిన వ్యవహారంలో ఎటువంటి తప్పుచేయలేదని ఆమె నిరూపించుకోవాలని సవాలు విసిరింది. బెర్ముడా/మారిషస్ ఆఫ్‌షోర్ ఫండ్లలో తనకు పెట్టుబడులు ఉన్నట్లు ఆమె ఒప్పుకొన్నారని, అదానీ సంస్థలో డైరెక్టరుగా ఉన్న తన భర్త బాల్యమిత్రుడు ఆ ఫండ్‌ను నిర్వహించినట్లు కూడా ధ్రువీకరించారని హిండెన్‌బర్గ్ పేర్కొంది.




# క్షీణించిన స్టాక్ సూచీలు

**ముంబై, ఆగస్టు 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిసాయి. బ్యాంకింగ్, మెటల్, ఆటో స్టాక్‌నసలో అమ్మకాలకు తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, ఎఫ్ఐఐల విక్రయాలు కూడా ఇందుకు తోడయ్యాయి. ముఖ్యంగా అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 3.5 శాతం మేర నష్టపోవడం సూచీల పతనాన్ని శాసించింది. ఆ బ్యాంకు వెయిటేజీని రెండు దశల్లో పెంచుతామంటూ ఎంఎస్‌సిఐ ప్రకటించడమే దీనికి కారణం. సెన్సెక్స్ ఉదయం 79,552.51 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపు లాభాల్లోకి వచ్చినా, వెంటనే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా అదే బాటలో పయనించింది. ఇంట్రాడేలో 78,889.38 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి 692.89 పాయింట్ల నష్టంతో 78,956.03 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 208 పాయింట్లు నష్టపోయి 24,139 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతోమారకంలో రూపాయి విలువ రూ.83.99గా ఉంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, టాటా స్టీల్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టైటాన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, నెస్లే ఇండియా, సన్‌ఫార్మా, రిలయన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.



# ఆ కాల్స్‌ను వెంటనే ఆపండి: ట్రాయ్ ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** స్పామ్ కాల్స్‌కు సంబంధించి టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ కీలక ఆదేశాలు ఇచ్చింది. అన్ రిజిస్టర్డ్ టెలీ మార్కెటర్ల నుంచి ప్రమోషనల్ కాల్స్, ప్రీ రికార్డెడ్ లేదా కంప్యూటర్ జనరేటెడ్ కాల్స్‌ను తక్షణమే నిలిపివేయాలని టెలికం కంపెనీలకు ఆదేశాలు జారీచేసింది. తక్షణమే ఈ ఆదేశాలు అమలు చేయాలని సూచించింది. స్పామ్ కాల్స్‌పై వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ ఆదేశాలు ఇచ్చింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అన్‌రిజిస్టర్డ్ టెలీ మార్కెటర్ల నుంచి వస్తున్న కాల్స్‌పై ఫిర్యాదులు వెల్లువెత్తిన నేపథ్యంలో ఆయా అన్ రిజిస్టర్డ్ టెలీ మార్కెటర్ల డేటాను సమర్పించాలంటూ టెల్కోలకు ట్రామ్ ఇటీవల ఆదేశాలు జారీచేసింది. ఈ క్రమంలోనే మంగళవారం ఆ తరహా కాల్స్‌ను తక్షణం నిలిపివేయాలని సూచించింది. ఒకవేళ నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా ఈ తరహా కాల్స్ చేస్తే రెండేళ్ల పాటు యాక్సెస్‌ను నిలిపివేస్తామని హెచ్చరించింది. ఆ సంస్థను రెండేళ్ల వరకు బ్లాక్ లిస్ట్‌లో పెడతామని పేర్కొంది. తక్షణ ఆదేశాలు పాటిస్తూనే స్పామ్ కాల్స్‌పై ఏమేం చర్యలు తీసుకున్నారో వెల్లడించాలని టెల్కోలను ట్రాయ్ ఆదేశించింది. ఎప్పటిలాగే ప్రతినెలా ఒకటో తేదీ, 16వ తేదీన సంబంధిత డేటాను సమర్పించాలంది. ఈ అంశంపై గత వారం జియో, ఎయిర్‌టెల్, బిఎస్‌ఎన్‌ఎల్, వొడాఫోన్ ఐడియా, టాటా టెలీ సర్వీసెస్ వంటి మొబైల్ కంపెనీల చీఫ్ రెగ్యులేటరీ ఆఫీసర్లతో ట్రాయ్ చీఫ్ సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో తాజా ఆదేశాలు వెలువడడం విశేషం.



# వాణిజ్యం

## యూనికామర్స్ 110% లాభంతో లిస్టింగ్

**ముంబై, ఆగస్టు 13:** యూనికామర్స్ ఇ-సొల్యూషన్స్ కంపెనీ లిస్టింగ్‌లో అదరగొట్టింది. మంగళవారం ఈ షేర్లు స్టాక్ ఎక్చేంజీల్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.108తో పోలిస్తే ఎన్ఎస్ఇలో షేరు ఏకంగా 117.59శాతం లాభంతో రూ.235 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టింది. అటు బిఎస్ఇలో 112.96శాతం ప్రీమియంతో రూ.230వద్ద అరంగేట్రం చేసిం ది. గతవారం ముగిసిన ఈ ఐపిఒకి 168 రెట్ల స్పందనలభించింది. యూనికామర్స్ ఇ-సొల్యూషన్స్ ఐపిఒ ధరల శ్రేణిని కంపెనీ రూ.102-108గా నిర్ణయించింది. ఐపిఒకు వచ్చిన కొన్ని గంటల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అయ్యింది. ఐపిఒ కోసం 1,40,84,681 షేర్లను అందుబాటులో ఉంచగా, 2,37,11,72,994 బిడ్లు దాఖలయ్యాయి. సబ్‌స్క్రిప్షన్ ముగిసే సమయానికి నాన్ ఇన్‌స్టిట్యూషన్ ఇన్వెస్టర్లు 252.46 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్ బయ్యర్లు విభాగంలో 138.75 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల విభాగంలో 130.99 రెట్ల సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. 2012లో యూనికామర్స్ ఇ-సొల్యూషన్స్ స్థాపించారు. ఇది భారత్‌లో లెన్స్‌కార్ట్, టిసిఎస్, మామాఎర్త్, ఇమామీ, సెల్లో వంటి ప్రముఖ కంపెనీలకు సాఫ్ట్‌వేర్ సేవలు అందిస్తోంది. ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, సిఎల్ఎస్ఎ ఇండియా ఈ సంస్థకు బుక్ రన్నింగ్ మేనేజర్లుగా ఉన్నాయి. ఫస్ట్ క్రై మాతృ సంస్థ బ్రెయిన్‌బీ సొల్యూషన్స్ కూడా మంగళవారం మార్కెట్లోకి వచ్చింది. దీని ఇష్యూ ధర రూ.465 కాగా, ఎన్ఎస్ఇలో 40శాతం లాభంతో రూ.651తో ట్రేడింగ్‌ను ప్రారంభించింది. బిఎస్ఇలో 34.41శాతం ప్రీమియంతో 625 రూపాయల వద్ద లిస్టయింది. ఈ ఐపిఒకు 12.22 రెట్ల స్పందన లభించింది. ఐపిఒ కోసం 4,96,39,004 షేర్లను అందుబాటులో ఉంచగా, 60,64,29,472 బిడ్లు దాఖలయ్యాయి. 4,194 కోట్ల రూపాయల విలువైన ఐపిఒలో రిటైల్ పోర్షన్‌లో 2.31 రెట్లు, ఎన్ఐఐ కేటగిరి 4.68 రెట్లు, క్యూఐబి కోటాలో 19.30 రెట్లు దాఖలయ్యాయి.




## వచ్చే నెల జిఎస్‌టి కౌన్సిల్ భేటీ..

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** జిఎస్‌టి మండలి తదుపరి సమావేశం తేదీ ఖరారైంది. సెప్టెంబర్ 9న కౌన్సిల్ భేటీకానుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో ఢిల్లీలో కౌన్సిల్ 54వ సమావేశం జరగనుందని జిఎస్‌టి కౌన్సిల్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. చివరి సారిగా జూన్ 22న భేటీ అయ్యింది. తదుపరి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జిఎస్‌టి విషయంలో అత్యున్నత నిర్ణయాక మండలి అయిన జిఎస్‌టి కౌన్సిల్‌లో కేంద్ర ఆర్థికమంత్రితో పాటు రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు. వచ్చేనెల జరగబోయే ఈ సమావేశంలో రేట్ల హేతుబద్ధీకరణపై చర్చించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న పన్ను శ్లాబులను కుదించే అవకాశం ఉంది. గత సమావేశంలోనే ఈ మేరకు నిర్మలా సీతారామన్ ప్రకటన చేశారు. బీహార్ డిప్యూటీ సిఎం సుమంత్ చౌదరి దీనిపై ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. బీమాపై జిఎస్‌టి తొలగించాలన్న డిమాండ్ తెరపైకి వచ్చిన వేళ ప్రస్తుతం ఉన్న జిఎస్‌టిని తగ్గించే అవకాశమూ ఉందన్న అంచనాలు వెలువడుతున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.